# పాలమూరు ప్రజాగర్జన సభను విజయవంతం చేద్దాం

**- పాలమూరు ప్రజాగర్జన సభ షాద్‌నగర్ ఇంఛార్జీ పాపారావు**



పోస్టర్‌ను విడుదల చేస్తున్న బీజేపీ నాయకులు.

**షాద్‌నగర్, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త) :** ఉమ్మడి పాలమూరు జిల్లాలోని భూత్పూర్ మండల కేంద్రంలో నిర్వహించే పాలమూరు ప్రజా గర్జన సభను విజయవంతం చేద్దామని పాలమూరు ప్రజా గర్జన సభ షాద్‌నగర్ ఇంఛార్జ్ పాపారావు అన్నారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... పాలమూరు ప్రజా గర్జన సభకు దేశ ప్రధాని నరేంద్రమోడీ హాజరవుతున్నారని, సుమారు 35 వేల కోట్ల పనులను ప్రారంభించబోతున్నాట్లు ఆయన మీడియాకు తెలిపారు. ప్రారంభోత్సవాల అనంతరం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సభకు నియోజకవర్గంలోని ప్రతి బీజేపీ కార్యకర్త తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. మధ్యాహ్నం నిర్వహించే ఈ సభలో నరేంద్రమోడీ ప్రసంగిస్తారని ఆయన వివరించారు. పేదల సంక్షేమం కోసం, అణగారిన వర్గాల అభివృద్ధికోసం, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధియే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి బీజేపీ కార్యకర్త, నాయకులపై ఉందని, అధిక సంఖ్యలో తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పాలమూరు ప్రజా గర్జన సభ వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకుడు శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య, మిథున్‌రెడ్డి, విజయ్‌కుమార్, వెంకటేశ్వర్‌గుప్త, ఋషికేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ఎస్ స్కాలర్‌షిప్ అర్హత పరీక్ష కోసం దరఖాస్తులు చేసుకోవాలి

**- జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 30, ప్రభాతవార్త :**
2023-2024విద్యా సంవత్సరంనకు సంబంధించి 8వ తరగతి చదువుతున్న ప్రభుత్వ, లోకల్‌బాడీ, జిల్లా పరిషత్, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మాత్రమే ఎన్ఎంఎంఎస్ఎస్ స్కాలర్‌షిప్ అర్హత పరీక్షకు అర్హులని, ఆన్‌లైన్‌లోనే అక్టోబరు 13వ తేదీ వరకు ధరఖాస్తులు చేసుకోవాలని మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి సూచించారు. అర్హులుగా ఉన్న వారంత ధరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు. బిఎస్ఇ.తెలంగాణ.జిఓవి.ఇన్ ను వెబ్‌సైట్‌లో మరిన్ని వివరాల కోసం సంప్రదించాలని డిఇఓ విజయకుమారి సూచించారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## 4వ తేదీ నుంచి బతుకమ్మ చీరెల పంపిణీకి శ్రీకారం

**-జిల్లాకు అందిన 3లక్షల45వేల బతుకమ్మ చీరలు : డిఆర్‌డిఓ పద్మజారాణి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి : సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్టోబరు 4వ తేదీ నుంచి బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని మేడ్చల్ జిల్లా డిఆర్‌డిఓ కె. పద్మజారాణి పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగ ప్రభుత్వం అందించే బతుకమ్మ చీరెల పంపిణీ నిమిత్తం జిల్లా స్థాయిలో మూడు గోడౌన్లలో బతుకమ్మ చీరెలను స్టాకు ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. శామీర్‌పేట మండల మహిళా సమాఖ్య భవనంలో, చింతల్‌లోని భగత్‌సింగ్ నగర్ కమ్యూనిటీ హాల్ గాజులరామారంలో, మల్లీ పర్పస్ పంక్షణ్‌హాల్ గాంధీనగర్, రామంతాపూర్ ఉప్పల్‌లో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. జిల్లాలోని తెల్ల రేషన్‌కార్డు ఉండి 18సంవత్సరాలు వయస్సు పూర్తి అయిన మహిళలు వీటికి అర్హులని అన్నారు. ఇప్పటి వరకు మేడ్చల్ జిల్లాకు 3లక్షల45వేల బతుకమ్మ చీరెలు పంపిణీ కోసం అందినట్లు ఆమె వివరించారు. అక్టోబరు 3వ తేదీ నుంచి గోడౌన్‌ల నుంచి మండ లాలకు, మున్సిపాల్టీలకు,జిహెచ్‌ఎంసిల ఆయా ప్రాంతాలకు తరలిస్తారని జిల్లా డిఆర్‌డిఓ పద్మజారాణి పేర్కొన్నారు.

# పేదోడి వైద్యానికి భరోసా



ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి భవనం

**-50పడకల ఆసుపత్రిగా స్థాయి పెంపు**
**-ఆమనగల్లు, మాడ్గుల, కడ్తాల, తలకొండపల్లి మండలాలకు మేలు**
**-17.50కోట్లతో భవన నిర్మాణం**
**-నేడు శంకుస్థాపన చేయనున్న ఆరోగ్యశాఖమంత్రి హరీష్‌రావు**

**ఆమనగల్లు, సెప్టెంబర్30, ప్రభాతవార్త:**
ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి పేద, మధ్య తరగతి రోగుల పాలిట వరంలా మారనుంది. ఆమనగల్లు సిహెచ్‌సి ఆసుపత్రిని 50పడకలుగా స్థాయి పెంచి నూతన భవనానికి పభుత్వం భారీగా నిధులు కేటాయించింది. దీంతో ఆమనగల్లు ఆసుపత్రి భవిష్యత్తులో ఉత్తమ సేవలందించేందుకు సిద్దం కానున్నది. ఏకంగా 17.50కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేయడంతో ఆదివారం ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ అధ్యక్షతన ఆరోగ్యశాఖమంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా భవన నిర్మాణానికై శంఖుస్థాపన చేయనున్నారు. పిహెచ్‌సి సేవలందించిన ఆమనగల్లు ఆసుపత్రి గత ఏడాది క్రితం జాతీయ వైద్య విధాన పరిషత్‌లో విలీనం చేసింది. కాలక్రమేణా ప్రజల డిమాండ్ మేరకు దానిని రాష్ట్ర ప్రభుత్వం 50 పడకల ఆసుపత్రిగా ప్రకటించి నిధులు కేటాయించింది. ఆమనగల్లు పూర్వ సమితీలో సరైన వైద్యం లేక పేద ప్రజలు ఏళ్ళ తరబడిగా చాలా ఇబ్బందులు పడ్డారు. చిన్న వైద్యానికి సైతం హైదరాబాద్‌పై ఆధారపడడంతో వ్యయ ప్రయాసాలు, ఆర్థిక సమస్యలతో సతమతమయ్యారు. దీంతో ఆమనగల్లు ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలని చాలా ఏళ్ళుగా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పార్టీలు సైతం ఉద్యమాలు చేసిన సంధర్భాలు ఉన్నాయి. కాగా ఎట్టకేలకు స్థానిక ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఆమనగల్లు ఆసుపత్రి స్థాయి పెంపును చేపట్టి ప్రజాకాంక్షను నెరవేర్చారు. దీంతో ఆమనగల్లుతోపాటు తలకొండపల్లి, కడ్తాల, మాడ్గుల మండలాలకు రోగులకు నాణ్యమైన వైద్య సేవలందించనున్నది. భవన నిర్మాణం కొరకు ప్రభుత్వం నిధులు కేటాయించడంతో ప్రజలు మరింత సంతోషం వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితం కట్టిన ఆమనగల్లు ఆసుపత్రి భవనం సిహెచ్‌సికి అనువుగా లేకపోవడమే కాకుండా నేడు అది శిథిలావస్తుకు చేరుకుంది. వసతుల లేమితో పేద రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తూతూ మంత్రంగా వైద్యం అందిస్తున్న ఆసుపత్రి జాతీయ వైద్య విధాన పరిషత్‌లో విలీనం చేసిన తరువాత సేవలపై భరోసా కల్గడమే కాకుండా మెరుగైన వైద్యంతో ప్రస్తుతం రోజుకు దాదాపుగా 300మంది ప్రజలు ఆసుపత్రి సేవలను పొందుతున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపారు.

## చేవెళ్ల సహకార సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి

**-చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి**

**చేవెళ్ళ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**
చేవెళ్ల సహకార సంఘం అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్నామని చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల సహకార సంఘం భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల సహకార సంఘం పాత భవనం శిధిలావస్థకు చేరుకోవడంతో స్వంత డబ్బులతో నూతనంగా భవనంను నిర్మాణంను చేపడుతున్నామన్నారు. సహకార సంఘంలోని రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన వసతులను కల్పించడదంతో పాటు రుణాలను అందించామన్నారు.2013 చేవెళ్ల సహకార సంఘం ఎన్నికల్లో 6 స్దానాలు గెలిచి చైర్మన్ పదవిని చేపట్టానని, తదనంతరం సహకార సంఘం అభివృద్ధికి పాటుపడ్డానన్నారు.2020 సహకార సంఘం ఎన్నికల్లో 9 స్దానాలు గెలుపోంది రెండవ సారి చైర్మన్ పదవిని చేపట్టమన్నారు. సహకార సంఘంను అన్ని విధాలుగా అభివృద్ధి చేపడుతున్నామన్నారు. భవనంను కూలీపోయోందుకు సిద్దంగా ఉండటంతో స్వంత డుబ్బులతో నిర్మించడం జరుగుతుందన్నారు. భవనానికి సుమారు రూ.30 లక్షల రూపాయలతో నూతనంగా భవనంను నిర్మిస్తున్నామన్నారు. తన రాజకీయం సహకార సంఘం చైర్మన్ నుండి మొదలైందని, సహకార సభ్యులు,చేవెళ్ల ప్రజల అశీస్సులతో రెండు పర్యాయాలుగా చైర్మన్‌గా కోనసాగుతూ అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చిల్కూరి వెంకటేష్,డైరెక్టర్‌లు దామోదర్‌రెడ్డి, పోతుగంటి రాములు, ఉపసర్పంచ్ గంగియాదయ్య, కాంగ్రేస్ పార్టీ మహిళ అద్యక్షురాలు దేవర సమత, మాజ ఉపసర్పంచ్ టెకులపల్లి శ్రీనివాస్‌యాదవ్, వార్డు సభ్యులు జంగన్నోళ్ల హరిక్రిష్ణా, కో ఆప్షన్ సభ్యుడు చాకలి నారాయణ, సిఇఓ వెంకటయ్య తదితరులు



చేవెళ్ల సహకార సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం : చైర్‌పర్సన్

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**
ప్రజలు ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాలకు దూరంగా ఉండవచ్చని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కమీషనర్ ఎండీ.సాబేర్‌అలీ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్‌లోని పలు వార్డుల్లో శనివారం 'స్వచ్ఛతహీసేవా' స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశుభ్రత పనులు చేపట్టారు. చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, కమీషనర్ సాబేర్‌అలీ, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డిలతో పాటు కౌన్సిలర్లు, కొండాపూర్ విజ్ఞాన్ కళాశాల విద్యార్థులు రహదారిపై రోడ్లను ఊడ్చి చెత్తను తొలగించారు. పలు వార్డు చౌరస్తాలో ప్లాస్టిక్ కవర్లు ఏరివేసి స్వచ్ఛసర్వేక్షణ్‌పై దుకాణదారులకు అవగాహన కలి ్పంచారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా ప్రజలు జూట్,బట్ట సంచులను వినియోగించాలన్నారు. ప్రజలు స్వచ్ఛభారత్‌లో భాగస్వాములై పరిశుభ్రమైన పట్టణంగా ఘట్‌కేసర్‌ను తీర్చిద్దిడానికి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులు, బర్ల శశికళ, కడుపోల్ల మల్లేశ్, షేక్‌జహంగీర్, కుతాడి రవీందర్, పర్యావరణ ఇంజనీర్ రాజేశ్, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, అబ్బగోని మీనాగౌడ్, నాయకులు అస్లాం, శశిబేగం, జహంగీర్, ఫయిమ్, వార్డుఅధికారులు, బిల్‌కలెక్టర్లు, పారిశుద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో చెత్త తొలగిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలరు

## దళితుల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి



దళితుల సమస్యలు పరిష్కరించాలని మంత్రి మల్లారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి,రాంపల్లి దళిత నాయకులు

**కీసర, సెప్టెంబరు30, ప్రభాతవార్తః**
దళితుల సమస్యలు పరిష్కరించాలని నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి గ్రామ దళితులు మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ఆద్వర్యంలో శనివారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్వరలోనే దళితుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారనన్నారు. దళితుల సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక చొరవ తీసుకుంటానని తెలిపారు. దళితుల సమస్యల సాధన కోసం తన వంతు సహకారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు తేళ్ల శ్రీధర్, మాజీ ఎంపిటిసి మీసాల మల్లేష్, నాయకులు మీసాల ఎల్లమయ్య, మంచాల శ్రీనివాస్, బందెల పరమేష్, మీసాల భాస్కర్, మీసాల మల్లేష్, మంచాల నర్సింగ్ రావు, యాదగిరి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## 3న సేవాలాల్ బంజారా భవన్ నిర్మాణానికి భూమి పూజ

**-మంత్రులు మల్లారెడ్డి, సత్యవతిరాథోడ్‌ల రాక**
**-రాష్ట్ర గిరిజన నాయకులు ఎ.ధన్‌రాజ్‌నాయక్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లాలో సేవాలాల్ బంజారా భవన్ నిర్మాణంకు అక్టోబరు 3వ తేదీన భూమి పూజ జరుగుతుందని రాష్ట్ర గిరిజన నాయకులు ఎ.ధన్‌రాజ్ నాయక్ పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని మేడ్చల్ మండలం రావల్‌కోల్ చౌరస్తా వద్ద సేవాలాల్ బంజారా భవన్ నిర్మాణంకు భూమి పూజ జరుగుతుందని ఆయన తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ సుమారు 2కోట్ల రూపాయలతో సేవాలాల్ బంజారా భవన్ నిర్మాణంకు భూమి పూజ (శంకుస్థాపన) చేయటానికి రాష్ట్ర మంత్రులు సిహెచ్ మల్లారెడ్డి, సత్యవతిరాథోడ్‌లు విచ్చేస్తున్నట్లు తెలిపారు. సిఎం కెసిఆర్ 23 జిల్లాల్లో సేవాలాల్ బంజారా భవన్‌ల నిర్మాణంకు శ్రీకారం చుట్టారని అన్నారు. దీనిలో భాగంగానే మేడ్చల్ జిల్లాలోని మేడ్చల్ మండల పరిధిలో సేవాలాల్ బంజరా భవన్ నిర్మాణంకు భూమి పూజలు చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. మేడ్చల్ జిల్లాలోనూ గిరిజనుల ఆత్మగౌరవం కోసం సేవాలాల్ బంజారా భవన్ నిర్మాణంకు 2కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు సిఎం కెసిఆర్‌కు, మంత్రులు మల్లారెడ్డికి, సత్యవత్‌రాథోడ్‌లకు ఎ.ధన్‌రాజ్‌నాయక్ దన్యవాదాలు తెలిపారు. అక్టోబరు 3వ తేదీన సేవాలాల్ బంజారా భవన్ నిర్మాణంకు భూమి పూజ చేయటానికి మంత్రులు మల్లారెడ్డి,సత్యవతిరాథోడ్‌లు, జడ్పీచైర్మన్ ఎం.శరత్ చంద్రారెడ్డి, మరి కొందరు విచ్చేస్తున్నందున జిల్లా, మండలంకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, సంబంధిత జిల్లా, మండల అధికారులు, నాయకులు, పాల్గొని విజయవంతం చేయాలని ఎ.ధన్‌రాజ్‌నాయక్ కోరారు.


## అంగన్‌వాడీ, భోజన కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**
అంగన్‌వాడీ టీచర్లు, పాఠశాల మాధ్యాహ్న భోజన కారి ్మకుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కంచాలని మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ మండల కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, భోజన కార్మికుల దిక్షా శిబిరంలో శనివారం కాంగ్రెస్ నాయకులు కూర్చొని సంఘీభావం తెలియజేశారు. మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, ఘణాపూర్ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డిలు సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతూ గత 20 రోజులుగా సమస్యలను పరిష్కరించాలని వారు సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో అంగన్‌వాడీ టీచర్లు, భోజన పథకం కార్మికులకు సమస్యలు లేకుండా తగిన న్యాయం చేశారని, కేంద్రంలోని బిజెపి, రాష్ట్ర బీఆర్ఎస్ సర్కారులు వారి సమ్మెపై స్పందించకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని వారి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చేదాకా పోరాటం కొనసాగించాలని కాంగ్రెస్ మద్దతు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో మండల సిఐటియు కార్యదర్శి ఎన్.సభిత, ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, ఘట్‌కేసర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఉల్లి అంజనేయులు, యూత్ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు నర్సింగ్‌రావు, పల్లపు రమేశ్, వరికుప్పల వెంకటేశ్, దేవేందర్, గంధం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ మండల కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



కాంగ్రెస్‌లో చేరుతున్న ప్రజాప్రతినిధులు

**పరిగి సెప్టెంబర్30, ప్రభాతవార్త :**
పేద ప్రజలకు న్యాయ జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని పలువురు బిఆర్ఎస్ నేతలు భారీ ఎత్తున కాంగ్రెస్ చేరినట్లు డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం దోమ మండల ఎంపిపి పటోల్ల అనుసూజ, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ బంగ్లా యాదయ్య గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి, దోమ ఎంపిటిసి బంగ్లా అనిత, బుద్లాపూర్ మాజీ సర్పంచ్ మాధవులు డిసిసి అధ్యక్షుడు రామోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటి పథకాలను పేద ప్రజలకు అందిస్తామని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలాగా దొంగ మాటలు చెప్పి ప్రజలను మోసం చేయమని దుయ్యాబట్టారు. పార్టీలో చేరినవారిలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు, నాయకులు, ఉన్నారు.

### 3న నిరుద్యోగ యువతీ,యువకులకు కలెక్టరేట్‌లో 'జాబ్ మేళా'

**-జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.వై.నిర్మల**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** అక్టోబరు 3వ తేదీన నిరుద్యోగ యువతీ, యువకులకు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్ మేళా జరుగుతుందని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.వై.నిర్మల పేర్కొన్నారు. 3వ తేదీన ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2వరకు జాబ్ మేళా జరుగుతుందని ఆమె తెలిపారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని నిరుద్యోగ యువతీ,యువకులకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం వారి ఆధ్వర్యంలో జాబ్ మేళా జరుగుతుందని ఆమె తెలిపారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని శామీర్‌పేట మండలం, తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని అంతాయిపల్లిలో గల మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. రిలయన్స్ జియో హైదరాబాద్ కంపెనీలో 1.జియో డిజిటల్ సెల్స్ స్పెషలిస్ట్, 2.ఇన్‌స్టాలేషన్ ఇంజనీర్. 3.జియో ఫైబర్ అసోసియేట్ పోస్టులకు ఆ కంపెనీ హెచ్‌ఆర్ ప్రతినిధులచే ఇంటర్వ్యూలు ఉంటాయని అన్నారు. విద్యా ఆర్హత ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా ఏదైనా డిగ్రీ ఉండవచ్చన్నారు. వేతనం 93కె టు 2.5లక్షలు ఏడాదికి ఉంటుందన్నారు. అయితే ఆసక్తి ఉన్న యువతీ, యువకలు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎన్ఐసి.జిఓవి.పోర్టల్‌లో రిజిష్టర్ చేసుకుని ఇంట ర్వ్యూలకు హాజరు కావాలని ఆమె సూచించారు. మరిన్ని వివరాలకు 9866465024ను ఫోన్‌లో సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.వై.నిర్మల పేర్కొన్నారు.

### అనుమానాస్పద స్థితిలో బాబు గురుస్వామి మృతి

**శంషాబాద్ సెప్టెంబర్30, ప్రభాతవార్త :** శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని సాతంరాయి గ్రామానికి చెందిన బాబు గురుస్వామి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. శుక్రవారం శంషాబాద్‌లో వినాయక నిమజ్జనం కార్యక్రమంలో ఉండడంతో ఆ కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళుతూ ఆయన మృత్యువాత పడ్డారు. శుక్రవారం సాయంత్రం సాతంరాయిలోని వినాయకుడి వద్ద జరిగిన లడ్డూ వేలం పాటలో పాల్గొన్నారు. శంషాబాద్ మున్సిపల్ కేంద్రంలో జరిగే వినాయక నిమజ్జన కార్యక్రమానికి ఆయన హాజరైయ్యారు. తిరిగి తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతూ మల్లికా గార్డెన్ సమీపంలో మరణించారు. ఆయన ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనానికి ఏదైనా గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టిందా లేక అతనిపై ఎవరైనా దాడీ చేశారా అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఉస్మానియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. ఆయన పార్థివదేహాన్ని సాతంరాయి నుండి శంషాబాద్ పట్ట ణంలో ఊరేగించి తిరిగి సాతంరాయి గ్రామానికి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వ హించారు. అంత్యక్రియల్లో పలువురు ప్రముఖులు అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

## ఆయిల్ ట్యాంక్ పేలి వస్త్ర పరిశ్రమలో మంటలు

**-తృటిలో తప్పిన ప్రమాదం**
**-జాగ్రత్తలు పాటించపోవడంతోనే ప్రమాదం**
**-కంపెనీలో సుమారు 100పైగా కార్మికులు**



మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక అధికారులు

**ధారూర్ సెప్టెంబర్30, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని ధారూర్ స్టేషన్ గ్రామ సమీపంలో చార్వి టెక్స్ ప్రైవేట్ పరిశ్రమంలో ఆయిల్ ట్యాంక్ పేలి అగ్ని ప్రమాదం సంబవించింది. దట్టమైన పొగలతో పరిశ్రమ పరిసరాల్లో మంటలు వ్యాపించాయి. భయాందోళనలతో కార్మికులు బయటకు పరుగులు తీశారు. కట్టెలు కాల్చడానికి పెట్టిన ఆయిల్ ట్యాంక్ ఒక్కసారిగి పేలి భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. మంటలు చెలరేగడంతో పరిశ్రమలో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. మంటలు, పొగలతో పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదం జరగడానికి పరిశ్రమ శాఖ వారి సూచనలు నిబంధనలు పాటించకపోవడంతోని ప్రమాదం జరిగినట్లు పలువురు పేర్కొంటున్నారు. ఇంత పెద్ద మొత్తంలో కలప నిలువపై పలువురు సందేహిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చర్వి టెక్స్ ప్రైవేట్ వస్త్ర పరిశ్రమలో భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు పేర్కొంటున్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ రికవరీ

**- సిఈఐఆర్ యాప్‌తో ఈజిఐన మొబైల్ రికవరీ**

**- ఇబ్రహీంపట్నం సిఐ రామకృష్ణ**

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**
ఇబ్రహీంపట్నంకు చెందిన నాగుల నాగభూషణం సెల్‌ఫోన్ పోగొట్టుకోగా భాదితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వార ఐఎంఈఐ నెంబర్‌తో సెల్‌ఫోన్ కెరళాలో ఉందని గుర్తించి రికవరీ చేసి శనివారం బాధితునికి అందజేశారు. ఈ సెలఫోన్ తోపాటు మరో మూడు ఫోన్లు కూడ రికవరీ చేశారు. పోగొట్టుకున్న సెల్‌ఫోన్ రికవరీకి సిఈఐఆర్ యాప్ ఎంతగానో దోహదపడుతుందని ఇబ్రహీంపట్నం సిఐ రామకృష్ణ అన్నారు. సెల్‌ఫోన్ చోరికి గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. రికవరీ చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు మారయ్య, మైబెల్లి, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, దామోదర్, రిసెప్షనిస్ట్ కవిత, కానిస్టేబుల్ కోటేశ్వరరావు, మతిన్ ఉన్నారు.



రికవరీ చేసిన సెల్‌ఫోన్‌ను బాధితునికి అందజేస్తున్న పోలీసులు


మానవ హారంగా ఏర్పడి నిరసన తెలుపుతున్న ఆశ వర్కర్లు


తలకొండపల్లి వంట వార్పు కార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడీ సిబ్బంది,సిఐటీయు నాయకులు


మానవహారం చేస్తున్న ఆశ వర్కర్లు.


చేవెళ్ల మండల కేంద్రంలో మానవహారం నిర్వహించిన ఆశావర్కర్లు


పొర్లు దండాలతో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

# ఆశావర్కర్ల,అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో...**

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 30,(ప్రభాతవార్త):** తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆశ వర్కర్లు శనివారం మానవ హారంగా ఏర్పాడి నిరసన తెలిపారు. జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలో సీఐటీయు మండల కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యంలో మానవ హారం ఏర్పాటు చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ప్రభుత్వం నెలకు రూ.19వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు పావని, రాములమ్మ, మమత, సంర్సేంబేగం, శశికళ, కవిత పాల్గొన్నారు.

**తలకొండపల్లి మండలంలో...**

**తలకొండపల్లి సెప్టెంబర్30,ప్రభాతవార్త :** 20 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని సిఐటీయు నాయకులు డిమాండ్ చేశారు.శనివారం తలకొండపల్లి మండల కేంద్రంలో అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా వంటవార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐటీయు నాయకులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు గుమ్మడి కురుమయ్య మాట్లాడుతూ....అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు యాదమ్మ,చంద్రకళ,గిరిజ స్వరూప అనసూయ సువర్ణదేవి,మల్లమ్మ,పద్మభూషణమ్మ,అనంతమ్మ,రాజ్యలక్ష్మి,శైలజ భాగ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

**కొందుర్గు మండలంలో..**

**కొందుర్గు, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త) :** సమస్యల సాధనలో భాగంగా శనివారం నాడు ఆశ వర్కర్లు బస్టాండ్ దగ్గర మానవహారం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. మానవహారానికి మద్దతుగా వచ్చిన సీఐటీయు మండల కార్యదర్శి రాయికంటి గోపాల్ మాట్లాడుతూ... గత 6 రోజులుగా ఆశ వర్కర్లు ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సమాజంకు కాదన్నారు. ప్రభుత్వం స్పందించి కనీస వేతనం 19 వేలు ప్రమాద భీమా 5 లక్షలు, ఉద్యోగ భద్రత హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు మాధవి, సుందరమ్మ, సువర్ణ, సుగుణ,అంజలి, జ్యోతిగౌడ్, జయమ్మ పాల్గొన్నారు.

**చేవెళ్ల మండలంలో...**

**చేవెళ్ల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** జిల్లాలోని ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్ డిమాండ్ చేశారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో ఆశావర్కర్లు మానవ హారం నిర్వహించారు.చేవెళ్లలో ఆశావర్కర్లు ర్యాలీ నిర్వహించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్ మాట్లాడుతూ వెట్టి చాకిరి చేస్తున్న ఆశావర్కర్లను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం కనీస వేతనంను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ల చేవెళ్ల మండలం అధ్యక్షురాలు అన్నపూర్ణ, కార్యదర్శి విజయలక్ష్మి, షాబాద్ మండల అధ్యక్షురాలు క్రిష్ణవేణి, కార్యదర్శి మాధవి, కోశాధికారి జయమ్మ, సహాధ్యక్షురాలు ధన లక్ష్మి, చందనవెల్లి పిహెచ్‌సి అధ్యక్షురాలు స్వప్న ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**యాచారం మండలంలో..**

**యాచారం,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** అంగన్‌వాడీ టీచర్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన అంగన్‌వాడీల నిరవధిక సమ్మె శనివారం 20వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పొర్లు దండాలతో వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్ వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 70 వేల మంది అంగన్‌వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. వీరంతా బడుగు బలహీనవర్గాలకు చెందిన వారేనన్నారు.అంగన్‌వాడీలను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సమ్మె చేస్తున్నటువంటి అంగన్‌వాడీలను బెదిరింపులకు గురి చేయడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి. బ్రహ్మయ్య, మండల కన్వీనర్ చందునాయక్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల నాయకులు యాదమ్మ, అండాలు, ప్రేమ లత, విజయలక్ష్మి, పద్మ, రమణ, విమల, చాంద్ సుల్తా నా తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం


తీగల నారాయణ చెరువులో చేప పిల్లలను వదులుతున్న సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి

**కీసర, సెప్టెంబరు30, ప్రభాతవార్త:**
మత్స్యకారులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వ ఎప్పుడూ అండగా ఉంటుందని సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం గోదుమకుంట గ్రామంలోని తీగలనారాయణ చెరువులో జిల్లా మత్స్యశాఖ సహకారంతో 45 వేల చేప పిల్లలను చెరువులో వదలడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మత్స్యకారులకు రావాలసిన అన్ని సంక్షేమ పథకాలు సకాలంలో అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి, ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు, ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్, వార్డు సభ్యులు పుట్ట బాలరాజుగౌడ్, చీర శేఖర్, చీర రజిత శ్రీ మహేష్, సామల ప్రేమ్‌రాథ్‌రెడ్డి, తాండూరి సంధ్య దశరథగౌడ్, నాచారం పద్మ, మంచాల స్వరూప పెంటయ్య, జంగం శివలింగం తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



స్వచ్ఛ తహి సేవ కార్యక్రమం ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, సెప్టెంబరు30, ప్రభాతవార్త:**
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం స్వచ్ఛ తహి సేవ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమం విశిష్టత గురించి తెలియజేశారు. పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను తెలియజేస్తూ అందరూ కూడా ప్లాస్టిక్ వాడకం తగ్గించి తడి, పొడి చెత్త వేరు చేస్తూ పరిసరాల పరిశుభ్రతకై కృషి చేయాలని కోరారు. అదే విదంగా ఆదివారం (నేడు) మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో జరిగే స్వచ్ఛ తహి సేవ (ఏక్ తారిఖ్ ఏక్ దిన్ ఏక్ సాత్) కార్యక్రమంలో అందరూ తమ తమ వార్డులలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేంద్రకుమార్, వైస్ చైర్మన్ బండారి మల్లేష్, కార్యాలయ మేనేజర్ చంద్రశేఖర్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి, కౌన్సిలర్లు బిజ్జ శ్రీనివాస్ గౌడ్, గూడూరు సబిత ఆంజనేయులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పోచారంలో రెండు లక్షల ధర పలికిన వినాయకుడి లడ్డూ


.పోచారం హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను రెండు లక్షలకు సురకంటి కృష్ణారెడ్డి దక్కించుకున్న దృశ్యం.

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ పరిధిలోని హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుడి విగ్రహం వద్ద నిర్వహించిన వేలం పాటలో లడ్డూ ధర 2 లక్షల రూపాయలకు సూరకంటి కృష్ణారెడ్డి దక్కించుకున్నట్లు నిర్వహకులు తెలిపారు. వినాయకుడి లడ్డూ వేలం పాట తర్వాత నిర్వహించిన శోభయాత్ర ఎస్‌వైఆర్ పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వినాయకుడి శోభయాత్రలో ఎస్‌వైఆర్ పౌండేషన్ చైర్మన్ సామల యాదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి, పోచారం మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ యువజన సంఘం సభ్యులు, ఎస్‌ఎస్‌ఆర్, ఎస్‌వైఆర్ పౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

**శామీర్‌పేట, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :**
శామీర్‌పేటలోని కెనరా బ్యాంకు వారి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం జరిగింది. శనివారం శామీర్‌పేటలో స్వచ్ఛభారత్‌లో పాల్గొనండి..పరిసరాలను పరిశుభ్రం చేయండి అంటూ నినాదంతో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శామీర్‌పేట కెనరా బ్యాంకు మేనేజర్ సాగర్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కేంద్ర ప్రభుత్వ పిలుపు మేరకు ప్రతి ఒక్కరు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని స్వచ్ఛంధంగ నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందని కెనరా బ్యాంకు మేనేజర్ సాగర్ పేఏర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పిలుపు మేరకు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. రోడ్లను వారు చీపుర్లు చేతబట్టి శుభ్రం చేశారు. చెత్తాచెదారాన్ని తొలగించటంతో పాటు పరిసరాలను కూడ శుభ్రం చేశారు. శామీర్‌పేటలోని స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న బ్యాంకర్లు, సిబ్బంది పరిసరాలను పరిశుభ్రంగ ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు మేనేజర్ సాగర్‌తో పాటు అసిస్టెంట్ మేనేజర్ నరేశ్, బ్యాంకు అధికారులు సంజయ్, సిబ్బంది, స్థానిక ఇండియన్ బ్యాంకు, ఐడిబిఐ బ్యాం కుల మేనేజర్లు, సిబ్బందితో పాటు శామీర్‌పేట గ్రామ నాయకుల, వలంటీర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది మనోహర, పంచాయతీ కార్మికులు,సిబ్బంది పాల్గొన్నారు.


శామీర్‌పేటలో కెనరా బ్యాంకు వారు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించిన దృశ్యం

## చీపునుంతలలో ఘనంగా గణేష్ నిమజ్జనం



**తలకొండపల్లి సెప్టెంబర్30, ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో శనివారం గణేశుని నిమజ్జనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లోని బిసి కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్‌ని మండపం వద్ద కమిటీ సభ్యులు 13 రోజులుగా పూజలు నిర్వహించారు. నిమజ్జనం కార్యక్రమాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎర్రోళ్ల నరోత్తం రెడ్డి ఆధ్వర్యంలో మండపం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్వామివారిని గ్రామంలో వాహనంపై ఊరేగింపు కార్యక్రమం చేపట్టి స్వామివారిని చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్ రెడ్డి, బత్తుల బాల కుమార్ గౌడ్, సుదర్శన్ గౌడ్, మండ్ల చెన్నయ్య, మహేష్, వెంకటయ్య, మల్లేష్ గౌడ్, జగన్ రెడ్డి, జంగయ్య, పెంటయ్య, శేఖర్ గౌడ్, పర్వతాలు యాదవ్, రాజు శ్రీను, గిరిబాబు, శేఖర్, మల్లేష్ గౌడ్, శ్రీనివాస్ కుమార్, అభినవ్ గౌడ్, శ్రీకాంత్, శ్రీహరి, చెన్నారెడ్డి, శివకుమార్, దినేష్, సాయి, శివ, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రికి పాదయాత్ర..టిడిపి నేతల అరెస్ట్


ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో టిడిపి నాయకులు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**
టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టుపై నాగారం నుంచి యాదగిరిగుట్ట వరకు టీడీపీ నేత హరి ఆధ్వర్యంలో పాదయాత్ర చేయాలని ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. మేడ్చల్ నియోజకవర్గం నుంచి దాదాపు వందతో హరి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దర్శనం కోసం పాదయాత్ర తలపెట్టగా ఘట్‌కేసర్ పోలీసులు టిడిపి నాయకులను శనివారం ఉదయం ముందస్తు అరెస్ట్ చేశారు. మండల టిడిపి అధ్యక్షులు వేముల సంజీవగౌడ్, ఉపాధ్యక్షులు సామల జగన్మోహన్‌రెడ్డి, మున్సిపల్ నాయకులు సురేందర్‌రెడ్డి, మహేశ్‌లను ఇళ్లకు పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి తర్వాత సొంతపూచికత్తుపై విడుదల చేశారు.

## ఎదులాబాద్‌లో ప్రశాంతంగా వినాయక నిమజ్జనం పూర్తి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** ఎదులాబాద్‌లోని లక్ష్మీనారాయణలో వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసిందని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డి తెలిపారు. మినిట్యాంక్‌బండ్‌లో సమకూర్చిన ఏర్పాట్ల మధ్య దాదాపు 2 వేల వరకు గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేయడం జరిగిందని చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో సిబ్బంది చేత పనులు చేయించి నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లను చేసి ఏలాంటి ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఎదులాబాద్ చెరువును రాచకొండ సీపీ డిఎస్.చౌహాన్ రెండుసార్లు సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారని ఆయన ఆదేశాలతో తగిన భద్రతా చర్యలు చేపట్టి నిమజ్జనం ప్రశాంతంగా పూర్తి చేసేలా కృషి చేశామన్నారు. చెరువు కట్టపై 3 ఆలోమెటిక్ క్రేన్లతో గణేశ్ ప్రతిమల నిమజ్జనం, బారికేడ్లు, సీసీ కెమెరాలు, పోలీస్ కంట్రోల్‌రూమ్, మొబైల్ టాయిలెట్స్, త్రాగునీటి సరఫరా, లైట్లు తదితర సౌకర్యాలు కల్పించినట్లు ఆయన వివరించారు. సహకరించిన తహశీల్దార్ కృష్ణ, మున్సిపాలిటీల చైర్‌పర్సన్లు పావని జంగయ్యయాదవ్, కొండల్‌రెడ్డి, కమీషనర్లు సాబేర్‌అలీ, వేమనరెడ్డి, సర్పంచ్ సురేశ్, కార్యదర్శి నాగేశ్వరరావు, వార్డుసభ్యులు, సొసైటీ డైరక్టర్లు, విద్యుత్, ఆర్అండ్‌బి, ఇరిగేషన్, పంచాయతీరాజ్ అధికారులు, పారిశుద్య సిబ్బంది, గంగపుత్ర సంఘం నాయకులు, వాలీంటర్లు, పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిసంవత్సరం కూడా నిమజ్జన కార్యక్రమం సజావుగా నిర్వహించేలా అందరూ తమకు సహకరించాలని ఆయన కోరారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని డ్రైవర్ మృతి

**శామీర్‌పేట, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** శామీర్‌పేట ఔటర్ రింగురోడ్డుపై డిసిఎం వ్యాన్ అకస్మాత్తుగ ఆగిపోవటంతో అక్కడే నిలిపివేసి దాని డ్రైవర్ నడుచుకుంటూ ఓఆర్ఆర్ ఎక్జిట్ వరకు వెళ్తుండగ గుర్తు తెలియని వాహనం ఢీకొనటంతో తలకు తీవ్రగాయాలై మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం రాత్రి 10.22గంటల సమయంలో ఈ రోడ్డు ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. డిసిఎం వ్యాన్ అకస్మాత్తుగ ఆగిపోవటంతో వాహనాన్ని అక్కడే నిలిపివేసి డ్రైవర్ దిగి నడుచుకుంటూ ఓఆర్ఆర్ ఎక్జిట్ వద్దకు వెళ్తుండగ గుర్తు తెలియని వాహనం అతివేగంగ వస్తూ నడుచుకుంటూ వెళ్తున్న డ్రైవర్‌ను ఢీకొనటంతో డ్రైవర్ మృతిచెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారంకు చెందిన అగెస్సూర్ చంద్రకాంత్ (50) డ్యూటీలో భాగంగ డిసిఎం వ్యాన్‌ను డ్రైవింగ్ చేసుకుంటూ కీసర వైపున నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్ వైపునకు ఓఆర్ఆర్‌పై వస్తుండగ శుక్రవారం రాత్రి 10.22గంటల సమయంలో ఓఆర్ఆర్ 64కి.మీ.స్టోన్ వద్ద డిసిఎం వ్యాన్ అకస్మాత్తుగ ఆగిపోవటంతో ఆగెస్సూర్ చంద్రకాంత్ డిసిఎంను ఆపివేసి చేరువలో గల శామీర్‌పేట ఓఆర్ఆర్ ఎక్జిట్ వరకు నడుచుకుంటూ బయలు దేరినట్లు తెలిపారు. అంతలోనే గుర్తు తెలియని వాహనం అతివేగంగ అజాగ్రత్తగ వచ్చి చంద్రకాంత్‌ను ఢీకొట్టగ తలకు బలమైన రక్తగాయం అయినట్లు తెలిపారు. తీవ్రగాయాలకు గురైన చంద్రకాంత్‌ను వెంటనే సికింద్రాబాద్‌లోని గాంధీ హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తరలించటం జరిగిందన్నారు. అయితే ఆ హాస్పిటల్‌లో డాక్టర్లు పరిశీలించి డ్రైవర్ చంద్రకాంత్ మృతిచెందినట్లు తెలిపారని పోలీసులు పేర్కొన్నారు. మృతుని భార్య ప్రభావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


ఇబ్రహీంపట్నం పరిధిలోని బోడకొండలో గణపతి నిమజ్జనంలో పాల్గొన్న టిపిసిసి కార్యదర్శి దండెం రాంరెడ్డి. ఆయన వెంట రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి దేవసోత్ హాతిరామ్, డిఆర్ఆర్ యువసేన అధ్యక్షులు తాండ్ర నర్సింహ తదితరులున్నారు.

## జాతీయ క్రైస్తవ బోర్డు రాష్ట్ర మహిళా కమిటీ ఎన్నిక



జాతీయ క్రైస్తవ బోర్డు తెలంగాణ మహిళా కమిటీని నియమిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు సురేశ్

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**
జాతీయ క్రైస్తవ బోర్డు తెలంగాణ రాష్ట్ర మహిళా కమిటీని ఎంపిక చేశారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని జాయ్‌ఫౌండేషన్‌లో శనివారం జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీని ఎంపిక చేశారు. నేషనల్ క్రిస్టియన్ బోర్డు జాతీయ అధ్యక్షులు జాన్ మాస్క ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సురేశ్, ఉపాధ్యక్షులు రెవరెండ్ వినోద్‌కుమార్‌ల ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక నిర్వహించారు. రాష్ట్ర మహిళా విభాగం నూతన అధ్యక్షురాలిగా కె.సునితపాల్, ఉపాధ్యక్షురాలిగా సుక్క జ్యోతి, కార్యదర్శిగా ఎం.దుర్గ, కోశాధికారిగా సిస్టర్ ప్రణితలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా క్రైస్తవ మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను అరికట్టే విధంగా నూతన కమిటీ కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ మండల ఫాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్‌పాల్, కార్యదర్శి సుక్క జాషువా, చౌదరిగూడ ఫాస్టర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

### డెంగ్యూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి : కార్పొరేటర్ దొడ్ల

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** డెంగ్యూ వ్యాధి పట్ల డివిజన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ సూచించారు. శనివారం ఎల్లమ్మబండ ప్రభుత్వ హాస్పిటల్‌లో డెంగ్యూవ్యాధి లక్షణాలు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జిహెచ్‌ఎంసి మెడికల్, ఎంటమాలజీ, ఆశావర్కర్లతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణంలో మార్పుల కారణంగా డెంగ్యూవ్యాధి మెల్లగా పెరుగుతుందని, ఈ విషయంలోనే జిహెచ్‌ఎంసి ఆరోగ్యశాఖ, ఎంటమాలజీ సిబ్బంది సమన్వయంతో పనిచేసి నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఆశా వర్కర్లు ప్రజలకు అవగాహన కల్పించాని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మమత, డాక్టర్ మను పప్పన్, ఎంటమాలజీ ఏఈ ఉషరాణి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాములుగౌడ్, వెంకటేష్‌గౌడ్, రాజేందర్, పద్మయ్య, నరసింహులు, వైద్య సిబ్బంది ప్రియాంక, భవాని, సుజీలీల, బాలామణి, పాల్గొన్నారు.

### డివిజి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంత్యక్రియలకు ఆర్థికసాయం

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** డివిజి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీలో నివసించే మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శనివారం ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పిజెఆర్ నగర్ కాలనీ బ్లాక్‌నెంబర్ 11లో నివసించే ఎస్.సావిత్రి(61) అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ బాధిత కుటుంబ సభ్యలను పరామర్శించి, డివిజి ట్రస్ట్ ద్వారా రూ. 5000 ఆర్థిక సహాయం అందించారు.

### ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : లాస్య నందిత

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత తెలిపారు. శనివారం మాజీ బోర్డు సభ్యులు పాండుయాదవ్‌తో కలిసి 6వ వార్డులోని నందమూరినగర్‌లో పాదయాత్ర జరిపి ఇంటింటికి ప్రచారం జరిపారు. ఈ సందర్భంగా లాస్య మాట్లాడుతూ సిఎం కేసిఆర్ ఆశీస్సులతో ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజలు ముందుకు వస్తున్న తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

### వినియోగదారులకు నమకాన్ని అందించడమే లక్ష్యం

శామిర్‌పేట సెప్టెంబర్30, ప్రభాతవార్త : అత్యంత నమ్మకమైన స్మార్ట్‌ఫోన్ ఎక్స్ ఎఐటి బ్రాండ్ సియోమి ఇండియా టెక్‌సే స్మార్ట్ దిల్‌సే స్మార్ట్ థీమ్‌తో ఎంతో ఆసక్తిగా ఎదురుచూసునతన్న ఎంఐతో దీపావళి పండుగ ప్రచారం యొక్క తాజా ఎడిషన్ ను ప్రకటించింది. ఈ సంవత్సరం ప్రచారం వినియోగదారులకు ఆశ్చర్యం ,సృజనాత్మకత మరియు మనసుతో తెలివైన ఎంపికలు చేయడంలో సహాయపడటానికి అచంచలమైన నిబద్ధతతో నిండిన మరపురాని వేడుకని హామీ ఇస్తుంది.

## పోలీస్ సిబ్బందికి ఉచిత కంటి శిబిరం


ఉచిత కంటి వైద్య శిబిరం

**యాచారం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**
యాచారం సీఐ సైదయ్య ఆధ్వర్యంలో మ్యాక్స్ విజన్ ఆసుపత్రి సహకార ంతో నేడు పోలీస్ సిబ్బందికి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు యాచారం పోలీసులు తెలిపారు. పోలీస్ సిబ్బంది ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కొండకల్‌లో ఘనంగా గణేష్ నిమజ్జనం


కొండకల్‌లో రూ.10 లక్షల 11 రూపాయలకు లడ్డును కైవసం చేసుకున్న మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లాగుల కాశీనాథ్ గౌడ్

**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** కొండకల్ గ్రామంలో శుక్రవారం రాత్రి గణేష్ నిమజ్జనం ఘనంగా జరిగింది. నృత్యం చేస్తూ పాటలు పాడుతూ యువకులు కేరింతలు చేశారు. పెద్దలు భజనలు చేస్తూ గణేష్‌ని ఘనంగా కీర్తించారు. వీరన్న గుడి వద్ద జరిగిన వేలం పాటలో సర్పంచ్ లాగుల లావణ్య కాశీనాథ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఉపసర్పంచ్ లాగుల కాశీనాథ్‌గౌడ్ దంపతులు రూ.10 లక్షల 11 రూపాయలు, హనుమాన్ ఆలయం వద్ద జరిగిన వేలం పాటలో రూ.3 లక్షల 50 ఎలు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద జరిగిన వేలం పాటలో రూ.4 లక్షల 11 వేలకు లడ్డులను దక్కించుకున్నారు.

## రూ.1లక్ష 20వేలకు లడ్డూ కైవసం


శామీర్‌పేటలో రులెర్జ్ యూత్ వారు ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డూను బలెకార్ సాయి కైవసం చేసుకున్న దృశ్యం

**శామీర్‌పేట, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**
శామీర్‌పేట గ్రామంలో రులెర్జ్ యూత్ వారు ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డూను బలెకార్ సాయి 1లక్షా20వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ లడ్డూకు వేలంను ఆ యూత్ నిర్వాహకులు నిర్వహించగ యూత్ సభ్యుడు బలెకార్ సాయి ఆ లడ్డూను వేలం పాటలో 1లక్షా20వేల రూపాయలకు కైవసం చేసుకున్నట్లు ఆ యూత్ సభ్యులు పేర్కొన్నారు. యూత్ వారితో పాటు భక్తులు పలువురు పాల్గొనారు. వినాయకుని నిమజ్జనానికి ముందుగ ప్రత్యేక పూజలు చేసి లడ్డూను బలెకార్ సాయిని సన్మానించి నిర్వాహకులు అందజేశారు.

## కోళ్లఫారం ద్వారా ప్రజారోగ్యం పాడవుతుంది

### -నియంత్రణ చర్యలు తీసుకోవాలి : సర్పంచ్ మల్లారెడ్డి


కోళ్ళ ఫారం నిర్వహన ద్వారా గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని అధికారులకు విన్నవిస్తున్న సర్పంచ్ గ్రామస్తులు

**కందుకూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**
కొత్తగూడ గ్రామానికి సమీపంలో ఉన్న కోళ్ళ పారం వలన గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామపంచాయతీ వారు ఈ విషయాన్ని నిర్వాహకుల దృష్టికి తీసుకు వెల్లినా ప్రయోజనం లేకుండా పోతుందని సర్పంచ్ సాదమల్లారెడ్డి అందోళన వ్యక్తం చేశారు ఈ విషయమై గ్రామ సభ నిర్వహించి సంబందిత ప్రతి ఎంపిడిఓ, వెంకట్రాములు, తహసీల్దార్ గొపాల్ లకు అందజేస్తున్న ప్రజల ఆరోగ్య పరిరక్షనకై కోల్ల పారం సమస్యను నియంత్రించాలని కోరారు.

## ఘనంగా వినాయక ఊరేగింపు..నిమజ్జనం

### -రూ.1.07 లక్షలకు స్వామి లడ్డూ వేలం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ సాయినగర్‌లో వినాయక ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. సాయినగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథున్ని ప్రతిష్టించి గత 11 రోజులుగా నిత్యం భక్తి, శ్రద్దలతో ప్రత్యేక పూజలు చేశారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణపతి భజనలు చూస్తే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేశారు. ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి విచ్చేసి విఘ్నేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయగా నిర్వహకులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా నిత్య పూజలందుకున్న స్వామి చేతిలోని లడ్డూను వేలం వేయగా కాలనీకి చెందిన సాయివంశీ రూ.1.07 లక్షలకు దక్కించుకున్నారు. అనంతరం వినాయకుని ఊరేగింపు నిర్వహించి ఎదులాబాద్‌లోని లక్ష్మీనారాయణచెరువు (మినిట్యాంక్ బండ్)లో నిమజ్జనం చేశారు. బ్యాండ్‌మేళాలు, యువతీ, యువకుల నృత్యాలు, జైబోలో గణేశ్ మహారాజ్‌కిజై, గణపతిబొప్ప మోరియా అంటూ నినాదాలు చేస్తూ గణపతి శోభాయాత్ర జరిపారు. ఈకార్యక్రమంలో కాలనీవాసులు విఘ్నేశ్వర్‌రెడ్డి, శ్రీమంత్‌రెడ్డి, నారాయణ, బిక్షపతి, నాగరాజు, కృపాకర్‌రెడ్డి, నాగేశ్వరరావు, భాస్కర్, ప్రమోద్, రత్నం, సంతోష్‌నాయుడు, సీతారాంనాయక్, సత్యనారాయణచారీ, అనుదీప్, నరేశ్, సురేశ్, నట్‌రాజ్, శ్రీకాంత్, శ్రావణ్, కుమార్, కళ్యాణ్, శారద, ఆదిలక్ష్మి, సుగుణ, వెంకటలక్ష్మి, సునీత, గోపమ్మ, నిర్మల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


చౌదరిగూడ సాయినగర్‌లో గణేశుని ఊరేగింపును ప్రారంభిస్తున్న యూత్ అసోసియేషన్ సభ్యులు

## మాజీ సిఎం చంద్రబాబు పిఎస్ పెండ్యాల సస్పెన్షన్



**విజయవాడ, సెప్టెంబరు30, ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ డెవలప్ మెంట్ స్కాంలో ఆరోపణలు ఎదుర్కొం టున్న మాజీ సిఎం చంద్రబాబుకు పిఎస్‌గా వ్యవహరించిన పెండ్యాల శ్రీనివాస్‌ను రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ప్రభుత్వం శ్రీనివాస్‌పై క్రమ శిక్షణకు సంబంధించి ఉత్తర్వులను జారీ చేసింది. పెండ్యాల శ్రీనివాస్ ప్రభుత్వ నిబంధనలు, విధి విధానాలను అతిక్రమించి నందుకు ఈచర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులో వివరించింది. శ్రీనివాస్ ప్రస్తుతం ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ సెక్రటరీగా ఉన్నాడు. ఈ క్రమంలో ఆయన స్కిల్ స్కామ్‌లో సీఐడీ పెండ్యాల శ్రీనివాస్‌ను కీలక నిందితునిగా ఉన్నట్లు గుర్తించింది. ఐటీ నోటీసుల్లో శ్రీనివాస్‌పేరు ప్రధానంగా ఉంది. శ్రీనివాస్ ద్వారానే చంద్రబాబుకు నిధులు చేరాయనే అభియోగాలను సీఐడీ చేసింది. శ్రీనివాస్ దుబాయ్‌లో ఉన్నట్లు కథనాలు ప్రచారంలో ఉన్నాయి. ఆయన వ్యక్తిగత పనులపై ముందస్తు నిర్ణయాన్ని అనుసరించి దుబాయ్‌కి వెళ్ళినట్లు కుటుంబసభ్యులు, టిడిపి నాయకులు చెబుతున్న నేపథ్యంలో ఆయన స్కిల్ కేసు నుంచి తప్పించుకునేందుకు దుబాయ్ పరారైనట్లు అధికార పార్టీ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

## భూమి నుంచి 9.2 లక్షల కిలోమీటర్ల దూరంలో ఆదిత్య ఎల్1

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి సెప్టెంబర్ 2న ప్రయోగించిన ఆదిత్య ఎల్1 కక్ష్యను పెంచుకుంటూ పోతోంది. సూర్య పరిశోధనల కోసం ప్రయోగించిన ఈ ఉపగ్రహం ప్రస్తుతం 9.2 లక్షల కిలోమీటర్ల దూరానికి చేరుకున్నట్లు శనివారం ఇస్రో ఎక్స్‌లో ప్రకటించింది. ఎల్1పాయింట్‌కోసం సుదీర్ఘ కాలం ఆదిత్య ఎల్1 ప్రయాణించాల్సి ఉంది. పలు రైజింగ్ ఆపరేషన్లను ఇప్పటికే విజయవంతంగా పూర్తి చేసుకుంది. భూమి నుంచి 9 లక్షల కిలోమీటర్లుపైగా చేరుకోవడంపట్ల ఇస్రో శాస్త్రవేత్తలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మొత్తం దీని గమనాన్ని 125 రోజులుగా గతంలోనే ఇస్రో శాస్త్రవేత్తలు ప్రకటించి ఉన్నారు.

## చంద్రబాబుకు మద్దతుగా బహ్రెయిన్‌లో దీక్షలు



**అమరావతి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిమాజీ సిఎం, టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ బహ్రెయిన్‌లో తెలుగు దేశం పార్టీ అభిమానులు, తెలుగు ప్రజలు నిరసన ప్రదర్శన చేశారు.. అనంతరం రిలేనిరాహారదీక్ష చేపట్టారు.. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్ష ద్వారా భువనేశ్వరికి ఓదార్పు సందేశమిస్తూ నారా కుటుంబానికి సంఘీభావం తెలియజేస్తున్నట్టు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## వైద్యవ్యవస్థలపై సిఎం మాటలన్నీ గురువింద నీతులే

### టిడిపి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామి

**అమరావతి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగేళ్ల పాలనలో వైద్యరంగాన్ని భ్రష్టుపట్టించిన జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష పథకం పేరుతో ప్రచారార్భాటం చేయటం సిగ్గుచేటని, పిహెచ్‌సిల్లో జ్వరం మాత్రలకు దిక్కులేదు కానీ,సిఎం ప్రజలందరికీ ఆరోగ్య సురక్ష కల్పిస్తారా? అంటూ టిడిపి ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి ఆరోపించారు.. జర్వాలు, డెంగ్యూ, మలేరియాతో ప్రజల ప్రాణాలు పోతుంటే పట్టంచుకోకుండా కక్షలు, కార్పణ్యాలతో ప్రత్యర్థులను అన్యాయంగా జైలుపాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇంటింటికీ డాక్టర్‌నుపంపి ఆరోగ్యభాగ్యం కల్పిస్తామనటం మోసం కాక మరేమిటని ప్రశ్నించారు.. నాడు-నేడు కింద ఆరోగ్య విప్లవం తీసుకొస్తానని, నాలుగేళ్లుగా పాడిన పాటే పాడుతున్న సిఎం ఆచరణలో చేసిందేమిటి? అని నిలదీశారు. నానాటికీ రాష్ట్రంలోవైద్య సేవలు దిగజారిపోతున్నాయని, పేదలకు వైద్యం భారమైపోతోందని అన్నారు. రూ.వెయ్యి దాటితే ఆరోగ్యశ్రీ ఎక్కడా అమలు కావటం లేదని అన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో మౌలిక సదుపాయలు లేవని, ప్రాథమిక, సామాజిక ఆరోగ్యకేంద్రాలు సక్రమంగా పనిచేయక గ్రామీణులకు కనీస వైద్యం అందటం లేదన్నారు. అంబులెన్సుల అధ్వాన నిర్వహణలతో పేదలు బలైపోతున్నారని అన్నారు.

వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మర్చలేందుకు జగన్‌రెడ్డి రోజుకో డ్రామాలాడుతున్నారని విమర్శించారు. ఫ్యామిలీ డాక్టర్ పేరుతో కొన్నాళ్లు హడావుడి చేశారని, ఇపుడేమో జగనన్న సురక్ష అంటున్నారని అన్నారు. ఏంచేశారని ప్రజల వద్దకు వెళ్తారని అన్నారు. అవినీతితోకుళ్లిపోయి, రాజకీయ కక్షతో రగిలిపోతున్న సిఎం, వైఎస్సార్సీ నేతలకే జగనన్న సురక్ష పథకం చాలా అవసరం అన్నారు. ఈ పథకం కింద వారికే ముందుగా వైద్యపరీక్షలు చేసి, మందులు పంపిణీ చేయాలన్నారు.

# ఉత్తమ మహిళా ఇంజనీరింగ్ కళాశాలగా 'ఐఎస్‌టిఎస్'



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తమ మహిళా ఇంజనీరింగ్ కళాశాలగా తూర్పు గోదావరి జిల్లా రాజానగరంలోని ఐఎస్.టిఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎంపికై ప్రతిష్టాత్మకమైన ఏసియా టుడే ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డు -2023 ను అందుకున్నట్లు కళాశాల ఛైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన సదరన్ ఇండియా అవార్డ్స్ ప్రధానోత్సవంలో భాగంగా ఐఎస్.టిఎస్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజికి 'బెస్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' అనే బిరుదుతో తెలంగాణా గవర్నర్, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ తమిళ సై సౌందర రాజన్ చేతులమీదుగా ఛైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ వి.అనూషలకు అవార్డు అందించి ఘనంగా సత్కరించారు. ఈ అవార్డు మహిళా ఇంజనీరింగ్ విద్యా రంగంలో అకడమిక్ ఎక్సలెన్స్, ఇన్నోవేషన్‌కు నిదర్శనమన్నారు.

ఈ విజయం ఐఎస్.టిఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు అంకిత భావంతో చేసిన కృషిని ప్రతిబింబిస్తుందన్నారు. తెలుగు రాష్ట్రాలలోని విద్యార్థినుల తల్లిదండ్రులు తమ కళాశాలపై నమ్మకం ఉంచి ప్రోత్సాహం ఇస్తున్నందుకు కళాశాల ఛైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ వి.అనూషలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంజనీరింగ్ విద్యలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పి సాంకేతికత, ఇంజనీరింగ్ రంగంలో మహిళలకు సాధికారత కల్పించడంలో ముఖ్యమైన పాత్ర పోషించడంలో యాజమాన్యం, అధ్యాపక బృందం చేస్తున్న కృషికి ఈ అవార్డు నిదర్శనమని పలువురు విద్యార్థినిల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ గవర్నర్, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ తమిళ సై సౌందర రాజన్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాల విద్యకు విశిష్టమైన సహకారాన్ని అందించినందుకు మహిళలు ఇంజనీరింగ్ రంగంలో రాణించేలా వాతావరణాన్ని పెంపొందించడంలో నిబద్ధతతో ఆంధ్రప్రదేశ్‌లో మహిళా ఇంజనీర్ల భవిష్యత్తును రూపొందించడంలో సంస్థ పాత్రను ప్రశంసిస్తూ ఛైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ వి.అనూషలను అభినందించారు.

# పేద ప్రజల సంక్షేమమే జగనన్న లక్ష్యం

## ప్రజలకు అందుబాటులో వైద్యం

### అంజూరు తారక శ్రీనివాసులు



ఎంపిడిఓ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాల్లో మాట్లాడుతున్న అంజూరు శ్రీనివాసులు

మైదానంలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తనయ బియ్యపు పవిత్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ప్రజల్ని ఉద్దేశించి శ్రీనివాసులు మాట్లాడుతూ జగనన్న బాధ్యతలు చేపట్టిన తరువాత నిరుపేదల ఇళ్లకు పథకాలను ఆర్థిక సంక్షేమాన్ని అందిస్తున్నారని వివరించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించటంలో ప్రపంచ దేశాల్లోనే ముందంజలో రాష్ట్రాన్ని నిలిపారు. అంతేకాక ప్రతి సచివాలయంలో నిరుపేదలకు వైద్యసదుపాయాలు అందుబాటులోకి తెచ్చిన ఏకైక నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అన్నారు.

**కార్పొరేట్ ఆసుపత్రులకు మహర్దశ:**

జగనన్న పాలనలో రాష్ట్రంలోని ప్రతి కార్పొరేట్ ఆసుపత్రికి మహర్దశ వచ్చిందని శ్రీనివాసులు వివరించారు. ఇందులో భాగంగా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో రూ.10కోట్లతో అదనపు భవనాలు నిర్మిస్తున్నారన్నారు. వైద్య సదుపాయాలు అందించటానికి నిధుల లేమి అనే సమస్య తలెత్తకుండా విడుదల చేస్తున్నారని వివరించారు. ప్రస్తుతం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష 45రోజుల పాటు జరుగుతుందన్నారు. రాష్ట్రంలోనిసుమారు పదివేల విలేజ్ క్లినిక్స్ సుమారు 600 అర్బన్ హెల్త్ సెంటర్లలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని శ్రీనివాసులు తెలిపారు.

**శ్రీకాళహస్తి మండలంలో...**

శ్రీకాళహస్తి మండలంలోని అక్కుర్తి గ్రామంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాలను శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తనయ బియ్యపు పవిత్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యాంధ్రాగా తీర్చి దిద్దుటకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని రూపొందించి ఎవ్వరికి ఏ ఆరోగ్య సమస్య ఉన్నా గుర్తించి వైద్యసేవలు అందించుటకు ప్రణాళిక రూపొందించి అమలు చేయటం పేదల పట్ల జగనన్నకు నిదర్శనం అన్నారు. నిరుపేదల ఆరోగ్యంపై శ్రద్ధ వహించిన ముఖ్యమంత్రి ఫ్యామిలి డాక్టర్ ద్వారా తెలుసుకొని వారికి వైద్యసదుపాయాలు అందించుటకు చర్యలు తీసుకుంటున్నారన్నారు.

# పిల్లల పాలప్యాకెట్లను వదలని సైకో సిఎం

## పాలు సైతం కల్తీ, 2 రోజులకే గాలిబుడగల్లా ఉబ్బి పేలుతున్నాయ్

### అంగన్‌వాడీల పాలప్యాకెట్ల తీరుపై లోకేష్ ట్వీట్



**అమరావతి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** పసిపిల్లలకిచ్చే పాలను కూడ సైకో సిఎం జగన్ వదటం లేదని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. ఈమేరకు శని వారం ఆయన ట్వీట్ చేశారు.. రాష్ట్రంలో జెబ్రాండ్ల మద్యంతో లక్షలాది మంది మహిళల మెడలో తాళిబొట్లు తెంచుతున్న జగన్ అవినీతిదాహం ఇపుడు పరాకాష్టకు చేరిందని దుయ్యబట్టారు. పాపపు సొమ్ముకోసం కక్కుర్తిపడి పసిపిల్లలు, బాలింతలకు ఇచ్చేపాలనుసైతం కల్తీచేస్తూ కాల కూట విషయంగా మార్చారని లోకేష్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ఇప్పటిదాకా టెట్రా ప్యాకుల్లో సరఫరాచేస్తున్న పాలను తాజాగా ఈ సిఎం ముఖారవిందంతో లీటరు పాలిథీన్ పాచ్‌ల్లో సరఫరా చేస్తున్నారని తెలిపారు.

ఇదిలా ఉండగా, సెప్టెంబర్ 3వ తేదీన ప్యాక్ చేసినట్టుగా చెప్పబడుతున్న పాలప్యాకెట్లకు డిసెంబర్ 2వ తేదీ వరకు ఎక్స్‌పైరీ డేట్ ఉన్నా.. సదరు సరఫరాచేసిన ప్యాకెట్లు రెండు రోజులకే గ్యాస్ బుడగల్లా ఉబ్బి పోయి పేలిపోతున్నాయని లోకేష్ వెల్లడించారు. వీటిని చూశాక రక్తం రుచిమరిగిన మృగానికి, అడ్డగోలు సంపాదనకు అలవాటుపడ్డ జగన్‌రెడ్డికి పెద్దతేడా ఏమీ లేదని అన్పిస్తోందని లోకేష్ చేసిన ట్వీట్ ఇపుడు వైరల్ అవుతోంది.

# ఎపి ఫైబర్‌నెట్ ప్రాజెక్టుపై మంత్రుల మతిలేని ఆరోపణలు

## రాష్ట్ర టిడిపి వాణిజ్యవిభాగం అధ్యక్షుడు డూండీ రాకేష్ ధ్వజం



**అమరావతి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రపంచం మొత్తం గమనిస్తోందని, టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టుచేసి జైలుకు పంపిన జగన్‌రెడ్డి అండ్ కోకు ఇపుడు లోకేష్ ఫోబియో పట్టుకుందని రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడ డూండీ రాకేష్ వ్యాఖ్యానించారు. శనివారం ఆయన ఇక్కడిపార్టీ జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్‌లిమిటెడ్ ప్రాజెక్టును తెరపైకి తెచ్చి వైఎస్సార్సీ నేతలు, మంత్రులు ఇంగితజ్ఞానం లేకుండా టిడిపి యువతనేతకు ఏవేవో ఆపాదిస్తూ.. ఏదేదో మాట్లాడుతున్నారని ఆయన అన్నారు.. టిడిపి ప్రభుత్వం అప్పట్లోఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టును ఎపిలో అమలు చేయటానికి మూలం కేంద్ర ప్రభుత్వం తీసుకొచిన భారత్ బ్రాడ్ బ్యాండ్ నెట్ లిమిటెడ్ ప్రాజెక్టే అన్నారు.. ఇందులో భాగంగా నాడు చంద్రబాబు పేదలు, మధ్యతరగతి ,చిన్నాచితక వ్యాపారులకు తక్కువ ఖర్చుతోన కేబుల్‌కనెక్షన్, ఇంటర్నెట్, టెలిఫోన్ సదుపాయం కల్పించాలని నిర్ణయించారని అనానసరు. నేటి సమాజంలోచదువుతో పనిలేకుండా ప్రతిఒక్కరూ టివి, ఇంటర్నెట్ వినియోగంలో ఉన్నారనే సంగతి తెలిసిందే అన్నారు. కానీ అందుకోసం నెలకు రూ.600 నుంచి రూ.వెయ్యి వరకు ఖర్చుపెట్టాల్సిన పరిస్థితి అని, అలాంటి పరిస్థితుల్లో దూరదృష్టితో ఆలోచించిన చంద్రబాబు బిబిఎన్ఎల్ ప్రాజెక్టులో భాగంగా ఎపిలో ఫైబర్‌నెట్ ప్రాజెక్టు అమలుకు శ్రీకారం చుట్టారన్నారు. అందుకోసం కారుచౌకగా నెలకు కేవలం రూ.149కే కేబుల్ కనెక్షన్, ఇంటర్నెట్, టెలిఫోన్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. టిడిపి ప్రభుత్వం తక్కువ ధరలో అమల్లోకి తీసుకొచ్చిన ఈ సదుపాయం ముఖ్యంగా చిరువ్యాపారులకు బాగా ఉపయోగపడిందన్నారు. ఈ ప్రాజెక్టు అమలుకు నాటి ప్రభుత్వం నిపుణులు, అధికారులతోఒక కమిటీ వేసి సాధ్యాసాధ్యాల అమలుపై నివేదిక ఇవ్వాలని సూచిందని గుర్తుచేశారు.. ఆ కమిటీ నివేదిక అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టు అమలు కోసం మార్గదర్శకాలను సూచిస్తూ రూ.330కోట్లతో టెండర్లు పిలిస్తే.. రూ.321 కోట్లకే టెండర్ ఫైనల్ అయ్యిందన్నారు..తర్వాత ప్రాజెక్టు పనులను ఎంఎస్‌సిస్థాయి కంపెనీలకే నాటి ప్రభుత్వం అప్పగించిందన్నారు.. కొరియన్ కంపెనీ డాట్సన్ ఆధునిక పరిజ్ఞానంతో 10 లక్షల సెట్‌టాప్ బాక్సులు అందించిందన్నారు. మొత్తంగా ప్రాజెక్టు దిగ్విజయంగా అమలైందన్నారు. రూ.321 కోట్లకు టెండర్‌ఫైనల్ అయితే, నాటి ప్రభుత్వం ఇంకా తక్కువకే పనులుచేయించి ఫైనల్‌గా చెల్లించింది కేవలం రూ.284 కోట్లు మాత్రమే అని అన్నారు. ఇపుడు వైఎస్సార్సీ ప్రభుత్వం ఆ పార్టీ నేతలు వెళ్లలేని మార్మూల ప్రాంతాలకు కూడ ఫైబర్‌నెట్ కేబుల్‌ను నాటి ప్రభుత్వం తీసుకెళ్లగలిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాల్లో డిజిటల్ బోధన అందించటానికికూడ ఈప్రాజెక్టును సమర్థంగా అమలు చేశారని అన్నారు. రూ.284 కోట్ల ఖర్చుతో పూర్తయిన ప్రాజెక్టులో రూ.2వేల కోట్ల అవినీతి జరిగిందా? వైఎస్సార్సీ నేతలు, మంత్రుల ఆరోపణలు మతిలేని ఆరోపణలు అనటానికి ఇంతకంటే రుజువేం కావాలని అన్నారు.

ఫైబర్‌నెట్ ప్రాజెక్టుపై ప్రభుత్వం చేస్తున్నవి తప్పుడు ఆరోపణలుకాబట్టే,. ప్రజలు, ప్రతిపక్షాలప్రశ్నలకు సమాధానం చెప్పటంలేదన్నారు. చంద్రబాబు పేరు రాష్ట్రంలో వినపడకూడదన్న దుష్ట ఆలోచన తప్ప మరేం లేదన్నారు. స్కిల్‌డెవలప్‌మెంట్, ఫైబర్‌నెట్ ప్రాజెక్టులు ఇలా ఏ అంశంపై అయినా వైఎస్సార్సీ పాలకులు చేస్తున్న ఆరోపణల్లో ఒక్కటీ నిజం కాదన్నారు. అమరావతిలో నిర్మాణం పనులు కొనసాగిస్తే..అక్కడా చంద్రబాబు పేరే వినపడుతుందని దాన్ని నామరూపాలు లేకుండాచేశారన్నారు. పోలవరాన్ని గోదాట్లో ముంచేశారని దుయ్యబట్టారు.

# విశాఖ తీరానికి కొట్టుకొచ్చిన భారీ పురాతన పెట్టె

## 50 కర్ర దూలాలు బయటపడిన వైనం, లంగర్ కోసం ఉపయోగించే దూలాలుగా గుర్తింపు

**విశాఖ క్రైం-ప్రభాతవార్త:** విశాఖలో ఒ ఆసక్తికరమైన సంఘటన వెలుగుచూసింది.. 100 టన్నుల భారీ పురాతన పెట్టి విశాఖబీచ్‌కు కొట్టుకువచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. శుక్రవారం విశాఖ తీరానికి ఒ పెద్దపురాతన పెట్టె కొట్టుకు వచ్చింది. ఆ పెట్టెలో విలువైన సంపద ఏదో ఉండే అవకాశం ఉందనే చర్చ జోరందుకుంది. మరోవైపు లంగర్ వేసే సమయంలో జెట్టీలను ఢీకొట్టకుండా వాడే చెక్కదిమ్మె అయి ఉంటుందని కొందరంటున్నారు. వైఎంసిఏ బీచ్‌లోకి పెట్ట కొట్టుకు వచ్చిందన్న సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని దానికి కాపలాగా ఉన్నారు. ఎవరూ ముట్టుకోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పురావస్తుశాఖ అధికారులు, డాగ్‌స్క్వాడ్, బాంబ్‌స్క్వాడ్ అక్కడకు చేరుకున్నారు. దాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ భారీ ఆకృతిలోనే



చెక్కపెట్టె బ్రిటీష్‌కాలం నాటిదిగా తొలుత అంచనా వేశారు. ఆపెట్టెలో ఏముందనే ఉత్కంఠ నెలకొంది. అయితే, ఈ చెక్కపెట్టెను పగలకొట్టడంతో ఉత్కంఠకు తెరపడింది. జబాంబుస్క్వాడ్ పర్యవేక్షణలో రెండు ప్రొక్లెయిన్లతో అధికారులు పగులకొట్టారు. ఇందులో సుమారు 50 వరకు కర్ర స్లీపర్లు (దూలాలు)ఉన్నాయి.

## బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు 'కేసన' హౌస్‌అరెస్టు

**అమరావతి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి బిసి సంక్షేమ సంఘంఅధ్యక్షుడు కేసన శంకరరావు చేపట్టిన చలో ఉప్పాలవారిపాలెంను పోలీసులు భగ్నం చేశారు. శని వారం తెనాలిలో ఆయనఇంటి నుంచి బయటకు రాకుండా పోలీసులు గృహనిర్బంధం చేశారు. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి...తన కుమారుడు ఉప్పాల అమ ర్నాథ్‌ను పెట్రోల్ పోసి తగులబెట్టిన నిందితులు బెయిల్‌పై బయటకు వచ్చిన హతమారుసానతమని బెదిరిస్తున్నారని, కేసును వెనక్కితీసుకోవాలని లేకుంటే చంపేస్తామని వేధి స్తున్నారంటూ మృతుడు అమర్నాథ్ తల్లి ఉప్పాల మాధవి బుధవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుచేసింది. అమర్నాథ్‌ను హతమార్చిన నిందితులనుంచి తమకు రక్షణ కల్పించాలని ఆమె కోరారు. కాగా, సంబంధిత వ్యవహా రంలో వాస్తవాలు తెలుసుకోవ టానికి ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసనశంకరావు ఉప్పాలవారిపలెం బయలుదేరారు. దీంతో ఆయన్ని బాపట్ల, గుంటూరుజిల్లాల పోలీ సులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు హౌస్ అరెస్టుచేశారు.

**శ్రీ వీరభద్రస్వామి దేవాలయము**
బొంతవారిపల్లి, H/o రచ్చబీడువారి పల్లె(గ్రా), నిమ్మనపల్లె(మం), అన్నమయ్య జిల్లా
**e-Procurement Tender**
NIT No. P1/COE/247/2023-18, Dt.03.06-2023
దేవాలయ పునఃనిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు. ఇట్లు: ధర్మకర్త

**శ్రీ నేల మల్లేశ్వరస్వామి దేవాలయము**
తవలం(గ్రా), నిమ్మనపల్లె(మం), అన్నమయ్య జిల్లా
**e-Procurement Tender**
NIT No. P1/COE/247/2023-19, Dt.03.06-2023
దేవాలయ పునఃనిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు. ఇట్లు: కార్యనిర్వహణాధికారి

BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(13-10-23) అక్కయ్యపాలెం జీఎల్; PI90GOL5122544, 5237647, 5245796. అమలాపురం మైన్ రోడ్ జీఎల్; P5T2GOL5169010, 5181704, 5219196, 5227429, 5232018, 5242727, 5308623. అనకపల్లి భార్గవి ప్లాజా జీఎల్; P570GOL5178661, 5286141, 5284589, 5307988. అనంత్‌పూర్; P567GOL5169770, 5236394, 5284519, 5298068. భీమవరం భీమవరం జీఎల్; P519GOL5159621, 5242559, 5255728. చీరాల సంత బజార్ I; P6R9GOL5158784, 5182698. డాబాగార్డెన్స్ జీఎల్; PI55GOL5160818, 5189156, 5308006. ఏలూరు వసంత్ మహల్ స్ట్రీట్ జీఎల్; P566GOL5129165, 5150843, 5203303, 5210899, 5211018, 5207886, 5243483, 5256451. (14-10-23) గుడివాడ; P563GOL5133049, 5144905, 5143985, 5193502, 5232288, 5232176, 5305807, 5305650. గూడూర్; P5N7GOL5289238, 5289528. గుంటూర్ అరుండేల్ పేట్ జీఎల్; P443GOL5203039, 5200328, 5231834, 5295790. హెచ్‌బీ కాలోనీ జీఎల్; PI58GOL5171578. హిందూపూర్ లక్ష్మీ ఎన్‌క్లేవ్ జీఎల్; P4J6GOL5234546, 5298797. జంగారెడ్డిగూడెం ఏలూరు మైన్ రోడ్ జీఎల్; PU29GOL5121338, 5121400, 5121708, 5120355, 5168659, 5208794, 5256767, 5274530, 5288592, 5304620. (16-10-23) కాకినాడ జగన్నాయిక్‌పూర్ జీఎల్; P469GOL5135371, 5135195, 5134656, 5158728. కంచర పాలెం జీఎల్; PI54GOL5213202. కాసీబుగ్గ కేటీ రోడ్ జీఎల్; P6X9GOL5172369, 5202990, 5284395, 5294838. కొత్తపేట గుంటూర్; P73FGOL5143025, 5189672, 5200862, 5243872. కూర్మన్నపాలెం జీఎల్; PI57GOL5136775, 5143286, 5143360, 5158822, 5162600, 5158296, 5158335, 5158618, 5203931, 5202936, 5208023, 5235335, 5244356, 5256795, 5287799, 5308233. కర్నూల్ గాంధీ నగర్ జీఎల్; P482GOL5158246, 5179917. మదనపల్లె; P6Q8GOL5146282, 5203425. మధురవాడ జీఎల్; PI93GOL5122753, 5191851, 5219044, 5274613. (17-10-23): మార్కాపూర్; PW03GOL5161898. నంద్యాల్ శ్రీనివాస్ నగర్ జీఎల్; P4J5GOL5125286, 5125372, 5170027, 5180757, 5192298, 5286182. నరసారావుపేట అరుండేల్ పేట్ జీఎల్; P6W7GOL5179444. నెల్లూర్; P468GOL5174438, 5189278, 5189248, 5265025, 5273436, 5288557, 5298985, 5304781. నెల్లూరు జిఐ; P19IGOL5142893, 5145717, 5190790, 5232195, 5231871. కొత్త గాజువాక జీఎల్; PI53GOL5120528, 5129490, 5129247, 5129347, 5129579, 5124886, 5124955, 5161846, 5162026, 5263483, 5271889. పాత గాజువాక జీఎల్; PB47GOL5126292, 5168248, 5192120, 5192148, 5201838, 5232849, 5244897, 5245331, 5245502, 5253960, 5262573, 5264291, 5263219, 5271598, 5285798, 5306309. (18-10-23) ఒంగోలె కర్నూల్ రోడ్ జీఎల్; P564GOL5183484, 5272776, 5275538, 5275869. పెద్దవాల్తైర్ జీఎల్; PI56GOL5141407, 5141517, 5144293, 5144583, 5173500, 5221112, 5243074, 5270878. పెందుర్తి జీఎల్; PI92GOL5121437, 5126515, 5136168, 5162422, 5183008, 5183102, 5188856, 5191324, 5203181, 5218886, 5217463, 5220389, 5236653, 5235735, 5234334, 5234717, 5247805, 5246838, 5244704, 5244387, 5257591, 5266168, 5271348, 5284742, 5284341, 5286155, 5308991. రైల్వే కోడూరు నేతాజీ రోడ్ జీఎల్; PW04GOL5179145, 5288960. రాజమండ్రి దేవీ చౌక్ జీఎల్; P467GOL5173379, 5169213, 5189076, 5263050, 5271209, 5295331, 5296698. రవీంద్ర నగర్ జీఎల్; PI95GOL5151643, 5204115, 5232574, 5308212, 5308356. రాయచోటి బంగ్లో రోడ్ జీఎల్; P6Y3GOL5132134, 5152746, 5168645. (19-10-23): శ్రీకాకుళం రామ లక్ష్మణ జీఎల్; P525GOL5146207. శ్రీకాళహస్తి మైన్ రోడ్ I; PX96GOL5182432, 5284798. తాడిపత్రి కృష్ణ పురం జీఎల్; P6F5GOL5141634, 5254215, 5305477. తణుకు; P6I4GOL5182215, 5212725, 5226049, 5226013, 5243703, 5265906, 5273241, 5273323. తెనాలి; P5L0GOL5255837, 5297778, 5306757. తిరుపతి; P442GOL5150024, 5284912. తిరుపతి బైరాగి పట్టెడ జీఎల్; PMB8GOL5137916, 5162865, 5201433, 5201387, 5252897, 5252743, 5252590, 5254308, 5254392, 5298708, 5298468, 5299004, 5298781, 5299463, 5299116. తిరుపతి లీలమహల్ జీఎల్; PNB1GOL5195329, 5195137, 5195705. తిరుపతి ఆర్‌సీ రోడ్ జీఎల్; PNB2GOL5208565, 5251609. తుని సినిమా రోడ్ జీఎల్; P6I3GOL5237798, 5242717, 5242820, 5242861, 5255807. విజయవాడ అడిషనల్ గురు నానక్ కాలోనీ జీఎల్; PA76GOL5211593, 5211687, 5211737, 5211835. విజయవాడ అజీత్ సింహ్ నగర్ జీఎల్; PLB9GOL5149834, 5149886, 5189564, 5271970, 5295844. విజయవాడ భవానీపురం జీఎల్; PMB1GOL5235358, 5257813, 5266034. విజయవాడ గవర్నర్‌పేట్ జీఎల్; PMB7GOL5267051. విజయవాడ ఇబ్రాహింపట్నం జీఎల్; PMB6GOL5233342, 5241810, 5254472, 5284327, 5287829, 5297163. (20-10-23) విజయవాడ లబ్బీపేట్ జీఎల్; P409GOL5245434, 5245520. విజయవాడ వన్ టౌన్ జీఎల్; PMB3GOL5122194, 5243078, 5294615. విజయవాడ రామవరపాడు జీఎల్; PMB5GOL5308439. వైజాగ్; P408GOL5120870, 5120062, 5135949, 5142953, 5141805, 5146010, 5145883, 5169135, 5170484, 5182439, 5189152, 5190426, 5200588, 5200324, 5212762, 5220786, 5236132, 5237558, 5244339, 5244403, 5242554, 5272723, 5295087, 5295590, 5305054, 5305417, 5305344, 5305242. వైజాగ్ గోపాలపట్నం జీఎల్; PB91GOL5120996, 5128072, 5128010, 5201661, 5201453, 5202912, 5220634, 5217621, 5217570, 5232514, 5231506, 5231547, 5231595, 5231778, 5231710, 5243525, 5252522, 5252580, 5255509, 5262051, 5308158. విజయనగరం ఏ జీ రోడ్ జీఎల్; P470GOL5122958, 5122861, 5122934, 5134309, 5136068, 5134258, 5180673, 5201691, 5204382, 5199965, 5252331, 5252483, 5251762, 5274834, 5284707, 5304936.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రస్తుతం కేసు కొనసాగుతోంది. గ్రూప్-1 ప్రిలిమ్స్ నప్రశ్నాపత్రం లీకేజీ కావడంతో ఈ ఏడాది మార్చి 15న గత ఏడాది అక్టోబర్ 16న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను రద్దు చేస్తున్నట్టు టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించింది. తరువాత జూన్ 11న తిరిగి రెండోసారి గ్రూప్-1 పరీను నిర్వహించారు. రెండోసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు 2.33 లక్షల మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష నిర్వహణసమయంలో నిబంధనలను పాటించలేదని పరీక్షను రద్దు చేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్ర యించారు. దీంతో విచారణ చేపట్టిన హైకోర్టు సింగిల్ జడ్జి గ్రూప్-1పరీక్షను రద్దు చేయాలనితిరిగి నిర్వహించాలని ఆదేశించారు. దీంతో టీఎస్‌పీఎస్‌సీ సింగిల్ జడ్జి తీర్పును సవాల్‌చేస్తూ హైకోర్టు డివిజన్‌బెంచ్‌ను ఆశ్రయించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ కూడా సింగిల్‌జడ్జిఇచ్చిన తీర్పును సమర్థించింది. పరీక్ష నిర్వహణ లో కమిషన్‌ప్రకటించిన నిబంధనలను కూడా అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించింది. హాల్‌టికెట్ల నంబర్లు కూడా లేకుండానే ఓఎంఆర్‌షీట్లను ఇచ్చారని అటువంటి వారు సుమా రు 250 మందికిపైగా ఉన్నారని పిటిషనర్లు పేర్కొన్నారు. అంతేకాకుండా పరీక్షకు హాజరైన వారి బయోమెట్రిక్ కూడా తీసుకోలేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కమిషన్ తాను జారీచేసిన నోటిఫికేషన్‌ను పేర్కొన్న నిబంధన లను పాటించకుండా పరీక్షలను ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించింది. పరీక్షల నిర్వహణలో బయోమెట్రిక్‌ను సేకరించామని, కొన్ని ప్రాంతాల్లో సాంకేతికకారణాలతోనే తీసుకోలేదని పేర్కొన్నారు. పరీక్షకు ఎంతమంది హాజరయ్యారో అంతమందికిమాత్రమే ఓఎంఆర్‌షీట్స్ ఇస్తామని అంతకంటే ఒక్కటీకూడా అదనంగా వచ్చే అవ కాశం ఉండదని టీఎస్‌పీఎస్‌సీ తరపు న్యాయ వాదులు కోర్టుకుతెలిపారు. కమిషన్ నోటిఫికే షన్‌ను పేర్కొన్ననిబంధనలను కూడా పాటించ కుండా గ్రూప్-1 పరీక్షను నిర్వహించిందనికాబట్టి పరీక్షనురద్దుచేసి తిరిగి నిర్వహించాలని హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పునిచ్చింది.

# గ్రూప్-1 అంటేనే భయపడుతున్న నిరుద్యోగులు

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-1 పరీక్ష అంటేనే నిరుద్యోగులు భయపడుతున్నారు. లక్షలాది మంది నిరుద్యోగులు తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్స్ పరీక్షల కోసం ఎదురు చూస్తుండగా.. ప్రశ్నాపత్రాల లీకేజీతో ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగులు ఎంతో కష్టపడి పోటీ పరీక్షలకు సిద్ధమై పరీక్షను రాయడం.. తరువాత అది రద్దు కావడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. కొందరైతే ఏకంగా ప్రభుత్వ ఉద్యోగాలకు సెలవు పెట్టుకొని పరీక్షలకు సిద్ధమయ్యారు. ఇప్పటికే ఒకసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు కావడంతో.. మరోసారి రాయడానికి ఇబ్బందిపడుతూనే పరీక్షను రాశారు. అది కూడా మళ్లీ రద్దయింది. ఇపుడు రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది నిరుద్యోగులు గ్రూప్-1 పరీక్షను రాయాలంటనే భయపడుతున్నారు. తిరిగి ఆ పరీక్ష ఉంటుందా? లేకపోతే తిరిగి రద్దవుతుందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా 2022 ఏప్రిల్‌లో గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేశారు. 503 పోస్టుల భర్తీ కోసం గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేసింది. అనంతరం దరఖాస్తులను స్వీకరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 3.30 లక్షల మంది గ్రూప్-1 పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు. వారికి గత ఏడాది అక్టోబర్ 16న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించారు. పరీక్షకు 2.86 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. అనంతరం వారి ఫలితాలను సైతం ప్రకటించారు. పరీక్షకు హాజరైన వారిలో గ్రూప్-1 మెయిన్స్‌కు 25,050 మందిని ఎంపిక చేశారు. అనంతరం ఈ ఏడాది ఫిబ్రవరిలో తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకైనట్టు కమిషన్ కేసు నమోదు చేసింది. అనంతరం దీనిపై లోతుగా విచారణ చేపట్టారు. టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మన్‌గా ఐఏఎస్ అధికారి డాక్టర్ బి జనార్ధన్‌రెడ్డి ఛైర్మన్‌గా ఎన్నిక అయిన తరువాత గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేశారు. గ్రూప్-1తోపాటు.. గ్రూప్-2, 3, 4 నోటిఫికేషన్లను కూడా జారీ చేశారు. గత ఏడాదిలో రాష్ట్రంలో సుమారు 80,039 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. అనంతరం ఆయా ఉద్యోగాల అనుమతికి రాష్ట్ర ఆర్థిక శాఖ ఇప్పటి వరకు సుమారు 60వేలకుపైగా ఉద్యోగాల భర్తీకి అనుమతి ఇచ్చింది. అందులో భాగంగానే టీఎస్‌పీఎస్‌సీ గ్రూప్-1, 2, 3, 4 నోటిఫికేషన్లను జారీ చేసింది. వాటితోపాటు వివిధ



ప్రభుత్వ శాఖల్లోని ఖాళీ పోస్టుల భర్తీకి కూడా పలు నోటిఫికేషన్లను జారీ చేసింది. గత ఏడాది 26 నోటిఫికేషన్లను జారీ చేసినట్టు కమిషన్ ఛైర్మన్ డాక్టర్ బి జనార్ధన్‌రెడ్డి ప్రకటించారు. వాటిలో ఇప్పటికే 7 నోటిఫికేషన్లకు సంబంధించిన పరీక్షలను నిర్వహించారు. వాటిలో గ్రూప్-1, ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్, సీడీపీఓ, సూపర్‌వైజర్ గ్రేడ్-2, ఏఈఈ, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్, ఏఈ మొత్తం 7 పరీక్షలు పూర్తయ్యాయి. అయితే టౌన్‌ప్లానింగ్ పరీక్ష నిర్వహణకు రెండు రోజుల ముందు ఆ ప్రశ్నాపత్రం లీకైనట్టు టీఎస్‌పీఎస్‌సీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ప్రాథమికంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు కమిషన్ కార్యాలయంలో పనిచేసే ఇద్దరు ఉద్యోగులు ప్రశ్నాపత్రాల లీకేజీలో భాగస్వాములు అయినట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. కమిషన్ కార్యదర్శి దగ్గర పనిచేసే అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్‌తోపాటు టెక్నికల్ ఎక్స్‌పర్ట్‌గా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్‌రెడ్డి ఇద్దరు ప్రశ్నాపత్రాల లీకేజ్‌లో భాగస్వామ్యం అయినట్టు తేలింది. దీంతో పర్మినెంట్ ఉద్యోగి అయిన ప్రవీణ్‌ను టీఎస్‌పీఎస్‌సీ సస్పెండ్ చేయగా.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అయిన రాజశేఖర్‌రెడ్డిని ఉద్యోగంలో నుంచి టెర్మినేట్ చేస్తున్నట్టు ప్రకటించింది. ఆ తరువాత పోలీసులు విచారణను కొనసాగించారు. ప్రవీణ్, రాజశేఖర్‌ల విచారణ క్రమంలో వారు కేవలం టౌన్‌ప్లానింగ్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రాలనే కాకుండా ఇంకా మరికొన్ని పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను కూడా టీఎస్‌పీఎస్‌సీ కాన్ఫిడెన్షియల్ సిస్టమ్‌లోనుంచి దొంగిలించినట్టు తెలిసింది.

దీంతో లీకేజీపై స్పందించిన ప్రభుత్వం మొత్తం వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపించడం కోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్)ను ఏర్పాటు చేసింది. దీంతో సిట్ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. సిట్ అధికారుల విచారనలో దిమ్మతిరిగే విషయాలను నిందితుల నుంచి రాబట్టారు. ప్రస్తుతం కేసు కొనసాగుతోంది. గ్రూప్-1 ప్రిలిమ్స్ నప్రశ్నాపత్రం లీకేజీ కావడంతో ఈ ఏడాది మార్చి 15న గత ఏడాది అక్టోబర్ 16న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను రద్దు చేస్తున్నట్టు టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించింది. తరువాత జూన్ 11న తిరిగి రెండోసారి గ్రూప్-1 పరీను నిర్వహించారు. రెండోసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు 2.33 లక్షల మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష నిర్వహణ సమయంలో నిబంధనలను పాటించలేదని అవకతవకలు జరిగాయని పరీక్షను రద్దు చేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో విచారణ చేపట్టిన హైకోర్టు సింగిల్ జడ్జి గ్రూప్-1 పరీక్షను రద్దు చేయాలని తిరిగి నిర్వహించాలని ఆదేశించారు. దీంతో టీఎస్‌పీఎస్‌సీ సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ కూడా సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సమర్థించింది. పరీక్ష నిర్వహణలో కమిషన్ ప్రకటించిన నిబంధనలను కూడా అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించింది. హాల్ టికెట్ల నంబర్లు కూడా లేకుండానే ఓఎంఆర్ షీట్లను ఇచ్చారని అటువంటి వారు సుమారు 250 మందికిపైగా ఉన్నారని పిటిషనర్లు పేర్కొన్నారు. అంతేకాకుండా పరీక్షకు హాజరైన వారి బయోమెట్రిక్ కూడా తీసుకోలేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కమిషన్ తాను జారీ చేసిన నోటిఫికేషన్‌ను పేర్కొన్న నిబంధనలను పాటించకుండా పరీక్షలను ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించింది. పరీక్షల నిర్వహణలో బయోమెట్రిక్‌ను సేకరించామని.. కొన్ని ప్రాంతాల్లో సాంకేతిక కారణాలతోనే తీసుకోలేదని పేర్కొన్నారు. పరీక్షకు ఎంత మంది హాజరయ్యారో అంత మందికి మాత్రమే ఓఎంఆర్ షీట్స్ ఇస్తామని అంతకంటే ఒక్కటీ కూడా అదనంగా వచ్చే అవకాశం ఉండదని టీఎస్‌పీఎస్‌సీ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. కమిషన్ నోటిఫికేషన్‌ను పేర్కొన్న నిబంధనలను కూడా పాటించకుండా గ్రూప్-1 పరీక్షను నిర్వహించిందని కాబట్టి పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పునిచ్చింది. ●

---

విశ్లేషణ

తమిళనాడు

# విడి 'ఆకులు'!

**ఎ.వి.వి ప్రసాద్**

కమలదళం నుంచి 'రెండాకులు' ఎందుకు విడిపోయాయి? తమిళనాటనే కాక, జాతీయస్థాయిలో కూడా చాలా ఆసక్తికలిగిస్తున్న ప్రశ్నఇది. రాష్ట్రంలో రెండాకులు (అన్నాడిఎంకె) ఎండిపోతున్నాయనేది వాస్తవం. ఎమ్జీఆర్, జయలలితల రాజకీయ వారసత్వాన్ని కొనసాగించే సమర్థ నాయకత్వం ఆ పార్టీలో కొరవడిందనడంలో సందేహం లేదు. ఏవిధంగా చూసినా డిఎంకె పార్టీ పరిస్థితి మళ్లీ ఉచ్ఛస్థితికి చేరింది. కరుణానిధి మరణానంతరం ఆ పార్టీ పని కూడా అయిపోతుందని చాలామంది భావించారు కానీ, స్టాలిన్ నాయకత్వంలో మళ్లీ పార్టీ పటిష్టంగా సాగుతూనే ఉంది. డిఎంకెలోనూ అంతఃకలహాలు తారస్థాయిలోనే ఉన్నాయి. కరుణానిధికి స్టాలిన్ ఓ కుమారుడే కాని ఒక్క కుమారుడు కాదు. ఎన్ని కుటుంబ కలహాలున్నా, పార్టీపై వాటి ప్రభావం పడకుండా 'ద్రవిడ కార్డు' బాగా ఉపయోగించుకొంటూ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు స్టాలిన్. కానీ అన్నాడిఎంకెలో పరిస్థితి వేరు. జయలలిత మరణానంతరం గత ఏడేళ్లలో ఆపార్టీ మరింత దిగజారే పరిస్థితి ఏర్పడింది గాని, మెరుగుపడే సూచనలు కనిపించలేదు. ఎన్నో ఒడిదుడుకులకు గురవుతున్న సమయంలో జాతీయ ఫ్రంట్ అయిన ఎన్డీయె నుంచి బయటకు వస్తున్నట్లుగా గత సోమవారం (25 సెప్టెంబర్) అన్నాడిఎంకె ప్రకటించడం రాజకీయ వర్గాల్లో ఆశ్చర్యాన్ని కలిగించింది. ఆపార్టీలోఇద్దరు ముఖ్య నాయకులైన మాజీ సిఎంలు పళనిసామి, పన్నీర్ సెల్వంల మధ్య సయోధ్య లేనందువల్లే ఈ 'కుదుపు' వచ్చిందని కొందరు భావిస్తుంటే, బిజెపి నాయకత్వంలోని ఎన్డీయె కావాలనే అన్నాడిఎంకెను వదిలించుకొందని మరికొందరు భావిస్తున్నారు. ఆ కారణంగానే బిజెపి తమిళనాడుశాఖ అధ్యక్షుడుగా ఉన్న అణ్ణామలై తరచుగా పళనిసామితో కయ్యానికి కాలు దువ్వుతున్నాడనీ, బిజెపి అధిష్టానమే అతడిచేత ఆ పనిచేయిస్తున్నదనీ భావిస్తున్నారు. అన్నాడిఎంకెతో ఉంటే ఆ పార్టీ తిరోగమనమే తమకూ వర్తిస్తుందని భావించడం వల్లే బిజెపి ఇటువంటి వ్యూహం పన్ని ఉండవచ్చనీ, ఒకబలమైన రాజకీయ శక్తిగా ఎదిగే వ్యూహంలో భాగంగానే బిజెపి ఆపార్టీకి దూరం కావాలనుకున్నదనీ అనుకొంటున్నారు. రెండు నెలలక్రితం జులైలోఎన్డీయే మిత్రపక్షాలతో సమావేశమైనప్పుడు ఆ భేటీలో అన్నాడిఎంకె కూడా పాల్గొనడమేగాక, ప్రధాని మోడీపక్కనే పళనిసామి కూడా కూర్చున్నారు. ఆ దృశ్యం చూసిన వారికి, ఎన్డీయెలో అన్నాడిఎంకెకు ఉన్న ప్రాధాన్యమేమిటో తెలికగానే అర్థమైంది. బిజెపి అధిష్టానం అన్నాడిఎంకె పార్టీకి అగ్ర ప్రాధాన్యమివ్వడం వల్లనే పళనిసామి అలా ప్రధాని పక్కన కూర్చోగలిగారనే మెసేజ్ దానిని బట్టివచ్చింది. కానీ అంతలోనే ఏమయిందో ఏమో! ఎన్డీయే నుంచి బయటకు వస్తున్నట్లుగా అన్నాడిఎంకె ప్రకటించింది. భావసారూప్య పక్షాలతో తాము కొత్త కూటమిని ఏర్పాటు చేసి లోక్‌సభ ఎన్నికలకు వెళ్తామనీ, ఇక ఎన్డీయెతో తమకు పొత్తులేదనీ అన్నాడిఎంకె జనరల్ సెక్రటరీ కెపి మునుసామి ప్రకటించగానే పార్టీ కార్యకర్తలు టపాసులు పేల్చిసంబరాలు చేసుకొన్నారట. అంటే బిజెపితో అన్నాడిఎంకె సంబంధాలు అంతటి నిష్టస్థాయికి పడిపోయాయని అర్థమవుతుంది. అన్నాడిఎంకెలో శశికళ రగిల్చినచిచ్చు కూడా సామాన్యమైనదికాదు. ఆమెపై వచ్చిన అవినీతిఆరోపణలు, కొంతకాలం జైలుపాలవడం అన్నాడిఎంకెలో చాలా పరిణామాలకు దారితీసింది. తరువాత ఆమె బిజెపికి దగ్గరకావడంతో అప్పట్లోనే చాలామంది అనుమానించారు. ఏదో జర గబోతోందని, అప్పటినుంచే అంటే తొమ్మిది, పదినెలలుగాబిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అణ్ణామలై ద్రవిడోద్యమ పితామహుడు అణ్ణాదురై, జయలలితను తీవ్రంగా విమర్శించడం మొదలుపెట్టాడనీ, అప్పటి నుంచి అణ్ణామలై, పళనిసామి మధ్యదూరం మొదలైందనీ, చివరికి అదే అన్నాడిఎంకె-ఎన్డీయే మధ్య విడాకులకు దారితీసిందనీ చెప్పవచ్చు. అన్నామలైని బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించి మరొకరిని నియమించాలని పళనిసామి బాహాటంగానే డిమాండ్ చేశారు. దానిని బిజెపి నేతలువెంటనే తిరస్కరించారు. దానివల్ల కూడా విభేదాలు ముదిరాయి. బిజెపి-అన్నాడిఎంకె కటీఫ్ వల్ల ఉభయపార్టీల నేతలుకూడా సంతోషంగానే ఉన్నట్లు చెబుతున్నారు. నాలుగేళ్లుగా ఎన్డీయె కూటమిలో ఉన్నప్పటికీ, ఎన్నికల్లో అన్నాడిఎంకెకు ఎప్పుడూప్రయోజనం చేకూరలేదనీ, ఆ పొత్తు వల్ల బిజెపికి కూడా ఎలాంటి లాభం చేకూరలేదనీ గత ఎన్నికల ఫలితాలు చూస్తే అర్థమవుతుంది. జయలలిత కాలంలో 45శాతం ఉన్న ఓటువాటా తర్వాత గణనీయంగా పడిపోయింది. 2019 లోక్‌సభ, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి-అన్నాడిఎంకె కూటమి డిఎంకె చేతిలో చిత్తుగా ఓడిపోయింది. గత లోక్‌సభ ఎన్నికల్లో అన్నాడిఎంకె 37 సీట్లనుంచి ఒకస్థానానికి, అసెంబ్లీ ఎన్నికల్లో 136నుంచి 75 సీట్లకు దిగజారింది. బిజెపి కనీసం ఉనికినికూడా చాటుకోలేకపోయింది. ఇటువంటి ఎన్నికల రికార్డు ఉన్నప్పటికీ, ఇటీవల అమిత్‌షా పళనిసామిని ఢిల్లీ పిలిపించుకొని తమకు కనీసం 50శాతం సీట్లు కావాలని అడిగారనీ, దానికి పళనిసామి అంగీకరించకపోవడం వల్లనే రెండు పార్టీలమధ్య పొత్తుకు విఘాతం కలిగిందని కూడా తెలుస్తోంది. ఎన్డీయె నుంచి అన్నాడిఎంకె బయటకు రావడంతో దక్షిణాది ఐదు రాష్ట్రాలలో బిజెపికి ఒక్క మిత్రపక్షం కూడా లేని పరిస్థితి ఏర్పడింది. కొద్దిరోజుల క్రితం కర్ణాటకకు చెందిన జెడిఎస్ ఎన్డీయె కూటమిలోకి వెళ్తున్నట్లు ప్రకటించింది కానీ, ఆ విషయంలో కూడా విభిన్నమైన ప్రకటనలు వినబడుతున్నాయి. ఎన్నికలు వచ్చేలోగా ఎవరు ఎటు మొగ్గినా, బిజెపికి మాత్రం ఆశాజనకమైన పరిస్థితులు లేవనే విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కర్ణాటకలో అధికారం కోల్పోయిన తర్వాత బిజెపి పరిస్థితి దక్షిణాదిలో అగమ్యగోచరంగానే మారింది. పూనర్వైభవానికి ఆ పార్టీ ఎలాంటి వ్యూహరచిస్తుందో చూడాలి. ●



రెండాకులు

---

విశ్లేషణ

పాకిస్థాన్

# ఇమ్రాన్‌ను వెంటాడుతున్న 'ఉగ్ర'కేసుల చిట్టా!

**గన్ని మోహన్**


దాయాది దేశంలో ప్రతీకార రాజకీయ కుట్రలు పెరుగుతున్నాయి. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌పై జీవితకాలం వేటువేసేందుకు సంకీర్ణ కూటమి రాజకీయాలు ఉధృతం అవుతున్నాయి. ఇప్పటికే ప్రభుత్వహోదాలో వచ్చిన బహుమతుల కేసు ఆయన్ను వెంటాడుతోంది. అదేవిధంగా గత మేనెల 9వ తేదీ జరిగిన అల్లర్లకు సంబంధించిన కేసు ఇపుడు మళ్లీ తెరపైకి వచ్చింది. సుమారుగా దేశద్రోహం, ప్రభుత్వ రహస్యాలు లీక్‌చేయడం వంటి తీవ్రస్థాయి ఆరోపణలున్న కేసులతోసహా మొత్తం 180కిపైగా కేసులు మాజీ ప్రధాని ఇమ్రాన్‌ను వెంటాడుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక నిరసన ప్రదర్శనలో ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఆయన పార్టీ పిటిఐకి చెందిన పలువురు నాయకులు ప్రత్యక్షంగా పాల్గొన్నారని ఒక కేసు ఇపుడు తెరపైకి తెచ్చారు. అవినీతికి కేసులో ఇప్పటికే ఖాన్ అరెస్టు అయిన తర్వాత పంజాబ్‌ప్రాదేశికంలో జరిగిన హింసాకాండపై దర్యాప్తుచేసేందుకు సంయుక్త విచారణ టీమ్ ఏర్పాటుచేసారు. ఆపరేషన్స్ డిఐజి ఇమ్రాన్ కిశ్వర్ ఆధ్వర్యంలో ఈ విచారణలో వందలాదిమంది కార్మికులపై ఛార్జీషీట్లు కూడా దాఖలుపరిచారు. ఉగ్రవాదనిరోధక చట్టంపరిధిలో వీరందరిపైనా కేసులు నమోదుచేయడంతో ఇపుడు ఒక కేసునుంచి బయటకు వస్తే మరో కేసు ఇమ్రాన్‌ను వెంటాడుతోందని స్పష్టం అవుతోంది. ఇమ్రాన్‌తోపాటు 900 మందికిపైగా ఆయన పిటిఐ పార్టీ నాయకులు ఈ నిరసనర్యాలీలో హింసాత్మక చర్యలకు పాల్పడ్డారని అభియోగాలు నమోదయ్యాయి. 400కిపైగా వీడియోలును సాక్ష్యంగా చూపిస్తున్నారు. అలాగే ఉద్రేకపూరితంగా పిటిఐ ఛైర్మన్ చేసిన ప్రసంగాలను కూడా ఈ నివేదికలో పొందుపరిచారు. పార్టీ కార్యకర్తలు మిలిటరీ స్థావరాలు, కంటోన్మెంట్ ప్రాంతంలోని రక్షణరంగ స్థావరాలపైనా దాడులకు దిగడం వెనుక వ్యూహాత్మక కుట్ర ఉందని, అందుకు పార్టీ అధినేత ఇమ్రాన్ ప్రధాన సూత్రధారి అని తేల్చారు. లాహోర్ కార్ప్స్‌కమాండర్ నివాసం జిన్నాహౌస్, అస్కరీ టవర్, షాద్‌మాన్ పోలీస్‌స్టేషన్ మరికొన్ని మిలిటరీ స్థావరాలపై దాడులుచేసారు. ఉగ్రవాద నిరోధక చట్టంపరిధిలో మొత్తం 14 కేసులునమోదయ్యాయి. వాటిలో 12 కేసుల్లోనే ఇమ్రాన్ ఆయన పార్టీకీలక నాయకులు ప్రత్యక్షంగా పాల్గొన్నారని తేలింది. ఇమ్రాన్ సన్నిహితులపైనే ఎక్కువ కేసులున్నాయి. వీటన్నింటినీ పరిశీలిస్తే రాజకీయంగా ఇక ఇమ్రాన్ భవిష్యత్తు పూర్తి అంధకారంలోని నెట్టివేయబడుతోందని తెలుస్తోంది. డిజిటల్ సాక్ష్యాలతోపాటు మౌఖిక సందేశాలున్న రికార్డులను ఈ సిట్‌బృందం ఉగ్రవాద కేసుల విచారణ కోర్టుకుఅందచేసింది. కేంద్ర, ప్రాదేశిక, స్థానికనాయకత్వాల అండతో ఇమ్రాన్‌ఖాన్ ఈ హింసనుప్రేరేపించారని, పౌరయుద్ధంవైపు పాకిస్థాన్‌ను తీసుకువెళ్లేవిధంగా ఇమ్రాన్ కుట్రలుచేసారని జెఐటి(జిట్) నివేదికలో వివరించింది. బోగస్, స్వీయసృష్టి చేసిన కథనాలను విస్తృత వ్యాప్తిచేయడంద్వారా ప్రజలను రెచ్చగొట్టిమిలిటరీ స్థావరాలపైదాడులు చేయించారని ఆరోపించారు. పారామిలిటరీ రేంజర్స్ గత మేనెల 9వతేదీ ఇమ్రాన్‌ను అరెస్టుచేయడంతోనే ఈ భారీ ఎత్తున హింస ప్రజ్వరిల్లింది. డజన్లకొద్దీ మిలిటరీ భవనాలు, ప్రభుత్వ భవనాలు విధ్వంసానికి గురయ్యాయి. రావల్పిండిలోని ఆర్మీకేంద్ర కార్యాలయం కూడా ఈదాడులకు గురైంది. ఫైసలాబాద్‌లోని నిఘా విభాగం కేంద్రక ఆర్యాలయం ఐఎస్ఐభవన్‌కూడా ఉంది. ఈదాడులు, నిరసనలకు సంబంధించి పోలీసులు పదివేలమందికిపైగా కార్యకర్తలను అరెస్టులు చేసారు. వీరిలో వందమందిపై ఆర్మీచట్టంప్రయోగించారు. దాడులకు సూత్రధారి తానే అని జిట్‌అభియోగాలు నమోదుచేయడంపై ఇమ్రాన్ తీవ్రంగా వ్యతిరేకించారు. గతఏడాది ఏప్రిల్‌వరకూ ప్రధాన మంత్రిగా కొనసాగిన ఇమ్రాన్‌ఖాన్‌పై ప్రస్తుత సంకీర్ణప్రభుత్వం 180కేసుల వరకూ నమోదుచేసింది. వాటిలో ఎక్కువభాగం మే 9వ తేదీ సంఘటనలకు సంబంధించినవే ఉన్నాయి. తోషాఖానా కేసులో ఇస్లా మాబాద్ హైకోర్టు దోషిగా తేలినతర్వాత ఆగస్టునుంచి నిర్బంధంలో ఉన్న ఇమ్రాన్‌ఖాన్‌కు విధించిన జైలుశిక్షను తాత్కాలికంగా నిలిపివేసింది. దీనితో ఆయనకు ఉపశమనం లభించినా సైఫర్‌కేసుకు సంబంధించి ఖాన్ ప్రస్తుతం ఆదియాలా జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. మొత్తంకేసులన్నీ విచారణకువస్తే ఇమ్రాన్ జీవితకాలంమొత్తం కోర్టుకేసులతోనే నడిచిపోతుంది. పైగా ఎక్కువశాతం అవినీతికి సంబంధించిన కేసులే ఉన్నాయి. దీనితో ఇమ్రాన్‌రాజకీయ భవిష్యత్తు మొత్తం పూర్తిగా విచ్ఛిన్నంచేసినట్లవుతుంది. ప్రస్తుత సంకీర్ణంలోని ప్రధాన పార్టీలు ఇమ్రాన్ రాజకీయ ప్రతిబంధకాలుగా ఉన్నవికూడా రెండేరెండు అని చెప్పాలి. ఒక మాజీప్రధాని నవాజ్‌షరీఫ్ పార్టీ అయితే మాజీ ప్రధాని బేనజీర్‌భుట్టో స్థాపించిన పీపుల్స్ పార్టీ కూడా మరోటి. ఈ రెండింటినుంచే ఎప్పుడూ ఇమ్రాన్ రాజకీయప్రతికూలతలు, సవాళ్లను ఎదుర్కొన్నారు. ఎందుకంటే ఆరెండు పార్టీలనేతలను కూడా ప్రస్తుతం ఇమ్రాన్‌పై నమోదుచేసిన తరహాలోనే కేసులు నమోదై ఎన్నికల్లో పోటీకిఅనర్హత వేటుతోపాటు జీవితకాల శిక్షలు వంటివి వేసేంతవరకూ రాజకీయవ్యూహాలునడిపించారన్నది నిర్వివాదాంశం. గతప్రభు త్వాధినేతలపై మిలిటరీ వత్తాసుతో నడిపించిన వేధిం పులే ఇపుడు ఇమ్రాన్‌కు ప్రతిబంధకంగా మారాయి. నవాజ్‌షరీఫ్ సోదరుడు ప్రస్తుతప్రధాని షెహబాజ్‌షరీఫ్ తన సోదరుడినిఇప్పటికే లండన్‌నుంచి పాక్‌కురప్పించేవ్యూహాలు అమలుచేస్తున్నారు. అంతకంటే ముఖ్యంగా రాజకీయంగా తనకు ఎదురేలేదని నిరూ పించుకునేదిశగా ఈరెండు పార్టీలుఉమ్మడి కార్యాచరణను అమలుచేస్తున్నాయనడానికి ప్రస్తుతం ఇమ్రాన్‌ను వెంటాడుతున్న కేసులే నిదర్శనం అనిచెప్పాల్సిందే. ఈ కేసులవిచారణ పూర్తయితేనేకానీ ఇమ్రాన్ భవిష్యత్తుపై కమ్ముకున్న నీలినీడలు తొలగిపోవన్నది జగమెరిగిన సత్యం. ●



ఇమ్రాన్‌ఖాన్


---

# జీవితానుభవాలసారం వృద్ధతరం



సుంకవల్లి సత్తిరాజు

నడుస్తున్న చరిత్రలో వృద్ధాప్యానిది ఒక విషాద గేయం. ఒకప్పుడు వృద్ధాప్యానికి ఒక గౌరవం ఉండేది. ప్రస్తుత పరిస్థితులు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయి. వృద్ధాప్యం అంటే నెరసిన జుట్టు, ముడతలుపడిన శరీరంకాదు. వృద్ధాప్యమంటే ఒక సుదీర్ఘ అనుభవాల సౌధం. అలాంటి అనుభవాల సౌధాన్ని కడదాకా పదిలంగా కాపాడుకోవడం కనీస మానవత్వం. ఎన్నో ఆశలతో, ఆకాంక్షలతో కని పెంచి, పెద్ద చేసిన పెద్దరికం నేటి ఆధునికంలో అగచాట్లు పడుతున్నది. నడక నేర్పిన నాటితరం నడత చెడిన నేటితరం చేతిలో వంచనకు గురై అలమటిస్తున్నది. తపించిన మనసు, శ్రమించిన కాయం కొరగానిదై కాలగర్భంలో కలిసే జీవన సంధ్యా సమయంలో ప్రశాంతతకు నోచుకోక, మనశ్శాంతికరవై ఆవేదనతో కృంగి, అరణ్యరోదనతో అస్తమించడం అత్యంత ఘోరం. బాధల బరువులను మోసి, కష్టాల సంద్రాన్ని కన్నీళ్లతో ఎదురీది, బాధ్యతలతో నిండిన జీవన వేదంలో తుది దశ దుర్భరంగా సాగడం, నిరాశా నిస్పృహాలతో అంతిమశ్వాస వదిలే ఆఖరి ఘడియల్లో సైతం అక్కరకు రాని వారికోసం ఎదురు చూపులు చూసి, హృదయం చెమర్చి, అనాథల్లా అస్తమించడం నేటి మన సమాజంలో చోటు చేసుకుంటున్న వికృత పరిణామాలకు అద్దంపడుతున్నది. స్వేదంతో తనువంతా తడిసి, రక్తమాంసాలనే మూలధనంగా వెచ్చించి, ఎముకల గూడైనా చలించక తపించి, కూటికోసం, గూటి కోసం, బిడ్డల అవసరాల కోసం అహరహం శ్రమించిన త్యాగమూర్తులను ఆదుకునే దిక్కులేక వృద్ధాప్యంలో అస్థిపంజరాల్లా, జీవచ్ఛవల్లా కొట్టుమిట్టాడుతున్నారు. గుక్కెడు గంజికోసం పోరాడుతున్నారు. కొంత మంది గత్యంతరం లేని పరిస్థితుల్లో వృద్ధాశ్రమాలను ఆశ్రయిస్తున్నారు. పిడికిలంత గుండెకు చిటికెడంత ఆత్మీయస్పర్శ కోసం అలమటిస్తున్నారు. అయినా అది నిరాశగానే మిగిలిపోతున్నది. కలలో సైతం దొరకని అప్యాయత కోసం ఇలలోపడే తాపత్రయం వర్ణనాతీతంగా ఉంటున్నది. బతుకుబండిని లాగి, అలసిసొలసి తనకంటూ ఏమీ మిగుల్చుకోక, ఉన్నదంతా ఊడ్చిపెట్టి, అయోమయంగా దిక్కులు చూస్తే జాలిపడే వారెవ్వరు? ఆదుకునే వారెవ్వరు? నిరాదరణతో పగిలిన అద్దం లాంటి హృదయంలో గతకాలపు జ్ఞాపకాల ప్రతిబింబాలు గుండెను పిండేస్తుంటే ఇది మానవత్వానికే మాయనిమచ్చ. దయాదాక్షిణ్యాలు కరవైన వర్త మానంలో వృద్ధుల కన్నీటి గాథలు చరిత్రకు బరువైన అధ్యాయాలుగా మిగిలిపోతున్నాయి. శిథిలమైన శరీరంతో జవసత్వాలుడిగి, కర్రబోటుతో వృద్ధాప్యపు బోటు నీడ్చే జన్మప్రదాతలకు జానెడు నెలవే కరవైపోతున్నది. వృద్ధాప్యమే బరువైపోతున్నది. తుదిదశ లో గుండె నిబ్బరమే కోల్పోయి. గుండె ఆగిపోయే పరిస్థితులు దాపురిస్తున్నాయి. గుండెల్లో పెట్టుకుని పెంచిన బిడ్డలు పెరిగి పెద్దవారై, గుండెలపై తన్నుతుంటే వృద్ధాప్యం ఈసురోమని ఏడుస్తున్న నేపథ్యంలో మనసులేని మనుషులలోకం మారాలని ఆశించడం కూడా అత్యాశే కాగలదు. మారుతున్న కాలంలో కరుణ కరవై, కష్టాలే శరణ్యమని శాసిస్తే ఆ శాసనమే వృద్ధులపాలిట శిలాశాసనంలా మారింది. కలలన్నీ కన్నీరై, కనుల వెంట ధారలా ప్రవహిస్తుంటే కనికరం లేని వర్తమానం కళ్లప్పగించి చూస్తుంటే, వయోభారం వెంటాడి, వేధిస్తే గతకాలపు కష్టమంతా గతించిన చరిత్రలా పునరావలోకానికి కాని పట్టెడు మెతుకులకు కొరగాకుండాపోతున్నది. ప్రత్యక్ష నరకంచూపిస్తున్న ఆధునిక నాగరికత్వంలో వృద్ధుల ఆవేదనలు అరణ్యరోదనలా మారుతున్నాయి. జీవితపు చివరి మజిలీ వృద్ధాప్యం. ఎన్నో కష్టాల కడగండ్లను అధిగమించి ఎన్నో బాధ్యతలు నెరవేర్చి, తమ సంతానాన్ని ఉన్నత స్థితికి తెచ్చి, అలసిసొలసి ఆఖరి మజిలీ చేరుకున్న తరుణంలో తమ సంతానానికి బరువై ఆలనా, పాలనా కరవై ఆదరణ పూజ్యమై జీవచ్ఛవల్లా అంతిమశ్వాస కోసంఎదురుచూస్తున్న వృద్ధతరం అంతులేని వెతలు చెప్పనలవి కాదు. ఇది పూర్వజన్మ ఫలమో, ఈ జన్మ కర్మమో అనుకోవడం పొరపాటు. కరెన్సీ కట్టలకు దాసోహమై, నైతిక విలువలు విసర్జించి నయవంచన చేసి, వృద్ధులను, అనాథలుగా వదిలేస్తున్న నేటి సమాజంలోని ఘోరకృత్యాలకు



మరో కోణం వంచింపబడుతున్న వృద్ధాప్యం. అకారణ మృత్యువు దాపురించి, అర్థాంతరంగా తనువు చాలించకపోతే తప్ప జన్మించిన ప్రతి ఒక్కరూ వృద్ధాప్యమనే జీవిత చివరి దశను స్పృశించక తప్పదు. ఉడుకు రక్తంతో మిడిసిపడుతూ, యవ్వనంలో గర్వంతో ఎగసిపడే వారంతా ఏదో ఒకనాటికి వృద్ధాప్యపు అంచుకు చేరక తప్పదు. గర్వభంగం పొందక తప్పదు. అయితే భావిగతులను ఊహించక ఇదే శాశ్వతమని భ్రమించి, కనిపెంచిన తల్లిదండ్రులను ఈసడించుకుని, వృద్ధాప్యంలో వారిని నడిరోడ్లపై గెంటడం, వృద్ధాశ్రమాలకు అంకితమవ్వడం నడుస్తున్న చరిత్రలోమరో అమానవీయ అధ్యాయానికి శ్రీకారం పలకడమే కాగలదు. పెంపుడు కుక్కలకిచ్చే ప్రాధాన్యత కని పెంచిన తల్లిదండ్రులకు లేకపోవడం అత్యంత దారుణమైన మానసిక దారిద్ర్యం నుంచి పుట్టిన రుగ్మతగా భావించకతప్పదు. ఆకలితో అలమటిస్తున్న వృద్ధులకు ఈసడింపులతో ఎంగిలి మెతుకులు వేస్తూ తిట్ల దండకంతో నిత్య నరకాన్ని చవిచూపిస్తున్న నేటితరం ధోరణి అత్యంత జుగుప్సాకరం. అయితే ఈ విశ్లేషణ కేవలం తల్లిదండ్రులను పట్టించుకోని వారికి మాత్రమే వర్తిస్తుంది. వృద్ధతరాన్ని నిర్లక్ష్యంచేస్తూ, మానవత్వాన్ని సిగ్గుపడేలా చేస్తున్న అమానుషత్వం పోవాలి. మానవత్వం వెల్లివిరియాలి. వృద్ధులను గౌరవభావంతో చూడాలి. వృద్ధ అనుభవ సారాంశాన్ని అనుభవ రాహిత్యంతో తృణీకరిస్తున్న వర్తమాన అనాగరిక, అనైతిక పోకడలను అరికట్టాలి. వృద్ధుల సంక్షేమంకోసం వారుపడుతున్న బాధలను గుర్తించిన ఐక్యరాజ్యసమితి వృద్ధులను గౌరవించే లక్ష్యంతో ప్రతియేటా అక్టోబర్ 1వ తేదీన అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవంగా పాటిస్తున్నది. సంవత్సరంలో ఒక రోజు లాంఛనంగా వృద్ధులను కృత్రిమంగా గౌరవించే సంస్కృతి మారాలి. వృద్ధులను గౌరవించాలనే నిజమైన ఆలోచన హృదయం నుండి పెల్లుబికాలి. వృద్ధులు అనుభవాలకు గుర్తులు. వృద్ధులు రేపటి చరిత్రకు నేటి సజీవ సాక్ష్యాలు. జీవిత సారాంశాన్ని ఒడిసి పట్టుకుని, భావి తరాలకు వారసత్వ సంపదగా మిగిలే వృద్ధుల సుదీర్ఘ జీవిత అనుభవ సారాంశం వెలకట్టలేనిది. ఎలా జీవించాలో, ఎలా జీవిస్తే ఈ సమాజం హర్షిస్తుందో తెలియచెప్పే వృద్ధతరం పెద్దరికానికి ప్రతిరూపం. అలాంటి పెద్దలను అవసాన దశలో వదిలించుకోవడానికి ప్రయత్నించడం అత్యంత అమానుషం. భారతదేశంలో 2021లో జరగవలసిన జనగణన జరగలేదు. కాబట్టి వృద్ధుల గురించిన గణాంకాల్లో స్పష్టత లేదు. అయితే యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్, ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పాపులేషన్ సైన్సెస్ నివేదిక ప్రకారం భారతదేశంలో 60 సంవత్సరాలు దాటిన వృద్ధుల సంఖ్య సుమారు 14కోట్లు. వృద్ధులసంఖ్యమొత్తం జనాభాలో 10.5 శాతం. 2050 నాటికి వృద్ధుల జనాభా 34 కోట్లకు చేరుతుందని అంచనా. వృద్ధులనుభారంగా భావించి వదిలేస్తున్న వర్తమాన పరిస్థితుల నేపథ్యంలో ఇంతమంది వృద్ధుల అవసరాలను వృద్ధాశ్రమాలు ఎలాతీర్చగలవు. ప్రస్తుతం భారత దేశంలో ఆరువేలకుపైగా వృద్ధాశ్రమాలున్నాయి. భారతదేశంలోనే కాకుండా ఇతర దేశాల్లో కూడా వృద్ధులు పడుతున్న కష్టాలు బాధాకరంగా ఉంటున్నాయి. మనదేశంలో గతంలో పెద్దలను గౌరవించి, అవసానదశలో వారిని కంటికి రెప్పలా కాపాడుకునే సంస్కృతి ఉండేది. అయితే ప్రపంచవ్యాప్తంగా చోటు చేసుకుంటున్న పరిణామాలు భారతదేశాన్ని కూడా ప్రభావితం చేస్తున్నాయి. తల్లిదండ్రులు చిన్న వయసులోనే తమ పిల్లలను ఇంటి వాతావరణానికి దూరంగా పెంచుతున్నారు. అప్యాయతలకు దూరంగా పెరిగిన పిల్లలకు తల్లిదండ్రులు పరాయివారుగా అగుపిస్తున్నారు. చదువులు పూర్తయ్యాక ఉద్యోగాలపేరుతో ఎక్కడో స్థిరపడిపోయి, తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదు. పెళ్లిళ్లయ్యాక ప్రైవసీ పేరుతో వేరుకాపురాలు పెట్టి, అవసాన దశలో అగచాట్లుపడుతున్న పెద్దల ఆలనాపాలనా గాలికి వదిలేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు ఎందుకు ఏర్పడుతున్నాయి? తప్పెవరిది? శిక్ష ఎవరికి? దీనిపై క్లుప్తమైన విశ్లేషణ జరగాలి. గతంలో భారతీయ సమాజంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మనుగడలో ఉండేది. కుటుంబంలో ఎలాంటి సమస్యఎదురైనా ఆ కుటుంబంలోని పెద్దలు ఆ సమస్యను సామరస్యంగా పరిష్కరించేవారు. నాటి పెద్దలమాటనుగౌరవించడంవలన ఎలాంటి సమస్యలు లేని ప్రశాంతమైన వాతావరణం నెలకొని ఉండేది. రానురాను నేటిసమాజంలో వేగవంతమైన మార్పులు సంతరించుకుంటున్నాయి. వృద్ధులను బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలి. కనిపెంచిన వారిని కడదశలో కష్టాలపాలు చేసే కఠినత్వం విడనాడాలి. చదువులు సంస్కారాన్నినేర్పాలి. వృద్ధాప్యంలో వదిలేసే విలువలు లేని వ్యక్తులను సంస్కరించాలి. ●

# న్యూయార్క్ నగరాన్ని ముంచెత్తిన వరదలు

**వాషింగ్టన్, సెప్టెంబరు 30:** శుక్రవారం కురిసిన భారీ వర్షాలకు అమెరికా ఆర్థిక రాజధాని న్యూయార్క్ అతలాకుతలమైంది. నగరంలోని ప్రధాన కూడళ్లు, ఎయిర్‌పోర్టులు, సబ్‌వేలతో పాటు వీధులన్నీ నీటమునిగాయి. అక్కడి డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉండటంతో నీరు మొత్తం రోడ్లపైకి చేరడంతో వాహనాలు, పాదచారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన నగరాల్లో



ఒకటిపైగా ఆర్థిక రాజధాని కానీ అక్కడ ఓ మోస్తు వర్షం కురిసినా మహానగరం కాస్త మురికివాడను తలపిస్తుంది. నిన్నరాత్రి కురిసిన వానకు న్యూయార్క్ పరిస్థితి దాదాపుగా ఇలాగే మారింది. ఒకపక్క ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలు మరోపక్క ముంచుకొస్తున్న వరదలు అక్కడి ప్రజాజీవనాన్ని అతలాకుతలం చేశాయి. ఇక అక్కడి రహదారుల్లో దృశ్యాలను చూస్తే ఇది న్యూయార్క్ నగరమేనా అనిపించక మానదు. వరదనీటి మధ్యలోనే నిలిచిపోయిన కారు నుంచి ప్రయాణికుడిని భుజాన మోసుకుంటూ బయటకు తీసుకొచ్చారు. వరద ప్రభావానికి నగర వీధులు కొలనులు తలపిస్తున్నాయి. వరదనీటిలో ముందుకెళుతున్న బస్సులోకి నీళ్లు ప్రవాహంలా వస్తున్నాయి. విరామం లేకుండా కురుస్తున్న వర్షాలకు నగరవాసులంతా ఇంటికే పరిమితమయ్యారు. ఎవరైనా బయటకు వెళ్లాలంటే నడుము లోతు వరకు చేరిన నీటిలో ఎదురీదుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. పైన వాన, కింద వరద. మధ్యలో న్యూయార్క్ నగర పరిస్థితి అద్దం పడుతూ సోషల్ మీడియాలో వీడియోలు తెగ హల్‌చల్ చేస్తున్నాయి. స్థానిక వాతావరణ శాఖ కూడా అత్యవసరమైతే తప్ప ఎవరినీ బయటకు రావద్దని హెచ్చరించింది. ఎయిర్‌పోర్టులు, సబ్‌వేలు, రైల్వేస్టేషన్ల పరిస్థితి అయితే మరింత దారుణంగా ఉంది. అడుగువేయడానికి కూడా లేకుండా ఎక్కడికక్కడ నీరు చేరింది. అక్కడి మెట్లపై నీరు ప్రవాహం చూస్తే అవేవో జలపాతాలను చూసిన భావన కలుగుతోందని ఇంతగా అభివృద్ధి చెందిన దేశంలోనే పరిస్థితి ఇలా ఉంటే ఎలా అని ఈ వీడియోలను చూసిన నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.



# రెండువేల కరెన్సీనోట్ల మార్పిడి గడువు పెంపు

## ఆర్బీఐ ప్రాంతీయకార్యాలయాల్లోను అనుమతి

## ఏడవ తేదీ వరకూ మాత్రమే మార్పిడికి వెసులుబాటు

**ముంబయి, సెప్టెంబరు 30:** దేశవ్యాప్తంగా రెండువేల రూపాయల కరెన్సీనోట్లు మార్పిడి గడువును రిజర్వుబ్యాంకు పొడిగించింది. అక్టోబరు ఏడవ తేదీవరకూ ఈనోట్లను మార్పిడిచేసుకోవడం, లేదా బ్యాంకుశాఖల్లో డిపాజిట్‌చేసుకోవచ్చని వెల్లడించింది. ఈమేరకు శనివారం మార్గదర్శకాలు జారీచేసింది. ఎక్కువ డినామినేషన్ ఉన్న ఈనోట్లను ఆర్‌బిఐకి చెందిన 19 శాఖల్లోను మార్పిడిచేసుకోవచ్చని, అయితే సమీపంలోని వాణిజ్యబ్యాంకుల్లో మాత్రం నోట్లమార్పిడిని నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. నిర్దిష్టమైన గడువు తేదీ ముగుస్తున్నందున మరింతగా వెసులుబాటు కల్పిస్తున్నట్లు ఆర్‌బిఐ వివరించింది. ఈనెల ఏడవ తేదీవరకూ ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లోనే మార్పిడి ఉంటుందని సూచించింది. ఇకపై 2వేల నోట్లు రద్దవుతాయని కూడా స్పష్టంచేసింది. గరిష్టంగా 20వేల రూపాయలవరకూసమీప బ్యాంకుల్లో మార్పిడిచేసుకోవచ్చని తెలిపింది. అయితే డిపాజిట్లకు మాత్రం ఎలాంటి పరిమితులు లేవని, ఎన్ని నోట్లతో అయినా డిపాజిట్‌చేసుకోవచ్చని వివరించింది. వ్యక్తులు, సంస్థలు, కార్యాలయాలు వంటివికూడా రరెండువేల రూపాయల నోట్లను ఇండియా పోస్ట్‌ద్వారా కూడా పంపించుకోవచ్చు. వీటిని 19 ఆర్బీఐ కార్యాలయాల్లో ఎక్కడయినా మార్చుకోవచ్చు లేదా నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు ఆర్బీఐ ఇష్యూ కార్యాలయాలనుంచి జమ అవుతాయన్నారు. ఇప్పటివరకూ 96శాతం రెండువేల రూపాయల బ్యాంకునోట్లు జమ అయ్యాయని ఆర్బీఐ తెలిపింది. కోర్టులు, దర్యాప్తు ఏజెన్సీలు, ప్రభుత్వశాఖలు లేదా ఇతర ప్రభుత్వ అథారిటీ, దర్యాప్తు చేస్తున్న విభాగాలు కూడా ఈ మొత్తాలను 19 ఆర్బీఐ ఇష్యూ కార్యాలయాల్లో జమచేయాలని ఎలాంటి పరిమితులు, ఆంక్షలు లేవని వివరించింది. ఇప్పటివరకూ ఆర్బీఐకి 3.56 లక్షలకోట్ల రెండువేల రూపాయల కరెన్సీనోట్లు చెలామణిలో ఉంటే ఇప్పటివరకూ 3.42 లక్షలకోట్లు జమ అయ్యాయని, కేవలం 0.14 లక్షలకోట్లు మాత్రమే చెలామణిలో ఉన్నట్లు తెలిపింది. దీన్నిబట్టిచూస్తే 96శాతం 2వేల రూపాయలనోట్లు తిరిగి బ్యాంకు శాఖల్లో జమ అయినట్లు ఆర్బీఐ వివరించింది. ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మాత్రం తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ బ్యాంకునోట్ల మార్పిడి ఉంటుందని ఈ సౌకర్యం అమలులో ఉంటుందని వివరించింది. నోట్ల ప్రక్షాళనలో భాగంగా ఆర్బీఐ రెండువేల రూపాయలను చెలామణినుంచి ఉపసంహరిస్తున్నట్లు గత మేనెల 19వ తేదీ ప్రకటించింది. సెప్టెంబరు 30వరకూ గడువునుప్రకటించి తర్వాత అందుతున్న విజ్ఞప్తులమేరకు ఏడవ తేదీవరకూ పాక్షికంగా పొడిగించింది. ఈ ఎక్కువ డినామినేషన్ కలిగిన నోట్లు లావాదేవీల్లో ఉపయోగించడంలేదని,
అందువల్ల వీటి ఉత్పత్తి వ్యయంకంటే చెలామణి తక్కువ ఉన్నందున వాటిని రద్దుచేసేందుకు నిర్ణయించింది. ఇతర డినామినేషన్ల నోట్లు అన్నీ చెలామణిలోనే ఉంటాయని వివరించింది. 2016 నోట్ల రద్దు తర్వాత కరెన్సీ కొరతను అధిగమించేందుకుగాను రిజర్వుబ్యాంకు రెండువేల రూపాయల నోట్లను చెలామణిలోకి తెచ్చిందని ఆనాడు బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. కరెన్సీ పర్యవేక్షణ చర్యల్లో భాగంగా వీటిని అమలుచేస్తున్నట్లు తెలిపారు.



## ముగిసిన పంజాబ్ రైతుల

# మూడు రోజుల రైల్‌రోకో ఆందోళన

**ఛండీఘర్, సెప్టెంబరు 30:** పంజాబ్ రైతులు మూడురోజులపాటు నిర్వహించిన వివిధ ప్రాంతాల్లోని రైల్‌రోకో ఆందోళనను శనివారం ముగించారు. ఈ మూడురోజుల ఆందోళన కారణంగా పంజాబ్, హర్యానాల్లో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. తద్వారనా ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. కేంద్రానికి వ్యతిరేకంగా రైతు సంఘాల నాయకులు తమ డిమాండ్లు పరిష్కరించాలని పట్టుబడుతూ ఆందోళనకు దిగారు. వీటిలో గిట్టుబాటుధరకు చట్టబద్ధత కల్పించాలని, అలాగే ఢిల్లీ సరిహద్దుల్లో నిర్వహించిన ఆందోళన సందర్భంగా కేసుల ఎత్తివేత హామీని అమలుచేయాలని, వరదలకు నష్టపోయిన రైతులకు రుణాలు మాఫీచేయాలని కోరారు. గురువారంప్రారంభం అయిన ఈ ఆందోళన రైళ్లరాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించింది. కొన్ని రైళ్లను రద్దుచేస్తే, మరికొన్నింటిని రూటు మార్చారు. మరికొన్నింటిని పాక్షికంగా మాత్రమే నడిపారు. మొత్తం 581 ప్యాసింజర్‌రైళ్లు, 17 గూడ్స్‌రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. మొత్తం 376 రైళ్లు రద్దయ్యాయి. 89 రైళ్లు పాక్షికంగా రద్దయ్యాయి. 46 రైళ్లు కొద్దిదూరం మాత్రమే నడిపారు. 70 రైళ్లను పాక్షికంగా రూట్లు మార్చేసారు. ఫరీద్‌కోట్, సామ్రాలా,మోగా, హోషియార్ పూరన, గురుదాస్‌పూర్, జలంధర్, తరన్‌తరన్, సంగ్రూర్, పాటియాలా, ఫిరోజ్‌పూర్, భటిండా, అమృత్‌సర్ ప్రాంతాల్లోని రైల్వేస్టేషన్లలో ఈ ఆందోళనలు జరిగాయి. అంబాలా, ఫిరోజ్‌పూర్ రైల్వే డివిజన్లలో ఈ రైళ్ల రద్దు ఆందోళన తీవ్ర ఆటంకాలు, నష్టాలను కలిగించింది.

# 3 నెలల్లో 4 విజయాలు మోడీ భాయ్‌తోనే సాధ్యం

## ప్రధానిపై హోంమంత్రి అమిత్ షా ప్రశంసలు

**గాంధీనగర్, సెప్టెంబరు 30:** ప్రధాని నరేంద్రమోడీపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పొగడ్తల వర్షం కురిపించారు. కేవలం 3 నెలల వ్యవధిలో పార్లమెంట్ నూతన భవనం, చంద్రయాన్ 3, జి20 సదస్సు, మహిళా రిజర్వేషన్ బిల్లు నాలుగు



విజయాలు నమోదు చేశారని కొనియాడారు. ఇంకెవరికైనా అయితే 50 ఏళ్లు పట్టేదని అమిత్ షా అన్నారు. అహ్మదాబాద్‌లో శనివారం నిర్వహించిన సభలో ఈ మేరకు ఆయన మాట్లాడారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు ప్రధాని మోడీ పునరుజ్జీవనం పోశారని, శాస్త్రవేత్తల్లో స్ఫూర్తి నింపారని అమిత్‌షా అన్నారు. జి20 సదస్సు ద్వారా అభివృద్ధి చెందిన అభివృద్ధి చెందుతున్న దేశాల వైపు భారత్ ఉంటుందన్న సందేశాన్ని పంపారని చెప్పారు. కొత్త పార్లమెంట్ భవనంలో అడుగుపెట్టడమే కాకుండా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించి బిల్లుకు ఆమోదం తెలిపి చరిత్ర లిఃంచారన్నారు. ఇవన్నీ కేవలం 3 నెలల వ్యవధిలో పూర్తి చేశారని, ఇంకెవరికైనా ఇందులో ఒక్క పని పూర్తి చేయాలన్నా 50 ఏళ్లు పడుతుందన్నారు.

# స్వామినాథన్‌కు కన్నీటి వీడ్కోలు

## చెన్నైలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

**చెన్నై, సెప్టెంబరు 30:** హరిత విప్లవ పితా మహుడు, వ్యవ సాయ శాస్త్రవేత్త పరి శోధకులు ఎంఎస్ స్వామి నాథన్‌కు ఘనంగా తమిళ నాడు ప్రభుత్వం అంతిమ వీడ్కోలు పలికింది. శనివారం ప్రభుత్వ లాంఛ నాలతో ఆయన అంత్య క్రియలు నిర్వహించారు. రిజర్వు పోలీస్ దళం ఆయన మృతికి సంతాపసూచకంగా స్వామినాథన్ చితివద్ద గాలిలోకి కాల్పులు జరిపి గౌరవ వందనంచేసింది. బీసెంట్‌నగర్ విద్యుత్ స్మశాన వాటికలో ఆయన కుటుంబసభ్యుల పర్యవేక్షణలో స్వామినాథన్ అంత్యక్రియలు ముగిసాయి. 98ఏళ్ల వయసులో వృద్ధాప్యసమస్యలతో స్వామినాథన్ కన్నుమూసిన సంగతి తెలిసిందే. 1927 ఆగస్టు 7వ తేదీ జన్మించిన ఈ వ్యవసాయ పితామహుడు 98వ ఏట ఈనెల 28వ తేదీ చెన్నైలోని ఆయన నివాసంలోనే కన్నుమూసారు. తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్‌రవి శనివారం స్వామినాథన్ భౌతికకాయాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ముందురోజే అధికారిక లాంఛనలతో అంత్యక్రియలు నిర్వహిస్తామని ప్రకటించారు. సుస్థిర ఆహారభద్రతకోసం అవిరళ కృషిచేసిన ఆయన యునెస్కో ఫెలోషిప్‌తో నెదర్లాండ్స్‌లోని అగ్రికల్చరల్ యూనివర్సిటీలో చేరి అక్కడ బంగాళదుంప జన్యుపరిణామంపై అధ్యయనం చేశారు. అక్కడి నుంచి కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌లో చేరి పిహెచ్‌డి పూర్తిచేశారు.



# వాగ్నార్ చీఫ్‌గా ట్రోషెవ్ నియామకం

**మాస్కో, సెప్టెంబరు 30:** కాంట్రాక్టుయుద్ధసైన్యం విభాగం వాగ్నార్‌గ్రూపు అధిపతి ప్రిగోజిన్ అనుమానాస్పద మృతి తర్వాత ఆ కిరాయి సైనిక దళ బాధ్యతలను అదే సేనలో కీలక విభాగం దళపతి అయిన ఆండ్రి ట్రెషెవ్‌కు అప్పగించారు. రష్యా అధినేత పుతిన్ ఈమేరకు ప్రకటించారు. రష్యా సైన్యంలో గతంలో అధికారిగా ఉన్న ట్రోషెవ్ 2014నుంచి వాగ్నర్‌గ్రూపులోప్రధాన పాత్రలో ఉన్నాడు. వాగ్నర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హోదాలో సిరియాలో పోరాట కార్యకలాపాలను పర్యవేక్షించారు. ఆయనపై ఐరోపా సమాఖ్య ఆంక్షలుసైతం విధించిందివ. ఇకనుంచి ఉక్రెయిన్‌లోపోరాటంకొనసాగించే వాగ్నర్‌గ్రూపుదళాలకు నాయకత్వం వహించాలని ట్రోషెవ్‌ను పుతిన్ ఆదేశించినట్లు తేలింది.

## బిజెపి అధికారంలోకి రాగానే ఇంటికో ఉద్యోగం

### మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ ఎన్నికల హామీలు

**భోపాల్, సెప్టెంబరు 30:** రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు సమీపిస్తుండటంతో రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ రాష్ట్రంలో బిజెపి మరోసారి అధికారంలోకి వస్తుందని ప్రకటించారు. ఈ సారి తమ ప్రభుత్వం ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తుందని హామీలు కుమ్మరించారు. నిరుద్యోగ సమస్యను నిర్మూలించడంలో చౌహాన్‌ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందన్న కాంగ్రెస్ విమర్శలకు ధీటుగా శివరాజ్‌సింగ్ ఈ హామీలనుప్రకటించారు. రాష్ట్రప్రజల జీవన సమస్యలను తక్షణమే తొలగిస్తామని, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని, దీనివల్ల నిరుద్యోగ సమస్య కట్టడిచేయగలుగుతామన్నారు. అలాగే వలసలను కూడా నివారించగలుగు తామన్నారు. స్వయం సహాయక బృందాలు, ఉదయమ్ క్రాంతియోజన లేదా ప్రభుత్వ ఉద్యోగం వీటిపరిధిలో ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం తప్పనిసరిగా అందుతుందన్నారు. గిరిజన ప్రాబల్యం అధికంగా ఉన్న ఆలిరాజ్‌పూర్‌జిల్లాలో ఆయన ఎన్నికల ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. ప్రజలకు సేవ చేసేందుకు, మధ్యప్రదేశ్ పుడమితల్లికి మరిన్ని సేవలందించేందుకు ముఖ్యమంత్రిగా మళ్లీ తిరిగి వస్తామని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రచారప్రతినిది కెకెమిశ్రా మాత్రం ఇలాంటివన్నీ ఎన్నికలప్పుడే గుర్తుకువస్తాయని ప్రచారంకోసం మాత్రమేనని ఎద్దేవా చేసారు. శివరాజ్‌సింగ్‌ప్రభుత్వం నిరుద్యోగసమస్యలను పెంచిందని, గడచిన 18 ఏళ్లలో నియామక ప్రక్రియలు లేవని ఆరోపించారు. ఇపుడు మరోసారి నిరుద్యోగ యువతను మోసంచేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. మధ్య ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది నవంబరులో నిర్వహించాల్సి ఉంది.

# బిజెపి ఎంపి వికృత చేష్టలు

## అందరి ముందే మహిళా ఎమ్మెల్యేపై చేతులు వేసిన వైనం



**లక్నో, సెప్టెంబరు 30:** ఆయన ఒక బాధ్యతాయుతమైన ఎంపి స్థానంలో ఉన్నారు. ఒక బహిరంగ సమావేశంలో ఆ ఎంపి చేసిన వికృత చేష్టలు ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. పక్క సీట్‌లో ఉన్న మహిళా ఎమ్మెల్యేపట్ల తీవ్ర అసభ్యంగా ప్రవర్తించాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలను అక్కడే ఉన్న ఓ వ్యక్తి వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్ అవుతోంది. దీంతో సదరు బిజెపి ఎంపిపై నెటిజన్లు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. మహిళా ఎమ్మెల్యే అన్న గౌరవం లేకుండా ప్రవర్తించిన ఎంపి పట్ల తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌లో చోటు చేసుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్‌లోని శ్రీరామ్ బాంక్వెట్ హాల్‌లో సెప్టెంబరు 25వ తేదీన పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా ఓ కార్యక్రమాన్ని నిర్వహించగా అందులో ఈ సంఘటన జరిగింది. ఈ కార్యక్రమాన్ని కోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ పరాషర్ ఏర్పాటు చేశారు. కార్యక్రమానిఇ ఉత్తర్‌ప్రదేశ్ మంత్రివర్గంలోని పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, స్థానిక మేయర్ సహా చాలా మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా అందరూ కూర్చొని మాట్లాడుతూ ఉండగా అలీగఢ్ ఎంపి సతీశ్‌గౌతమ్, మహిళా ఎమ్మెల్యేముక్తారాజా పక్కన కూర్చున్నారు. ఈ క్రమంలోనే ఎంపి సతీశ్ గౌతమ్ ఆ ముక్తా రాజా పట్ల అనుచితంగా ప్రవర్తించారు. మహిళా ఎమ్మెల్యే భుజాలపై రెండు చేతులు వేసి గట్టిగా నొక్కినట్లు ఆ వీడియోలో కనిపిస్తోంది. ఎంపి సతీశ్‌గౌతమ్ చేష్టలకు ఎమ్మెల్యే ముక్తారాజా షాక్ అయ్యారు. వెంటనే తేరుకుని తీవ్ర అసౌకర్యానికి గురైన ఎమ్మెల్యే తనను తాను ఎంపి చేతుల నుంచి విడిపించుకున్నారు. అనంతరం అక్కడి నుంచి పక్కకు వెళ్లి వేరే సీటులో కూర్చున్నారు. ఆ సమావేశంలో అంత మంది నేతలు ఉన్నా ఎంపి సతీశ్‌గౌతమ్ ఈ విధంగా ప్రవర్తించడం తీవ్ర వివాదాస్పదమయింది. అయితే ఎంపి సతీశ్‌గౌతమ్ చేసిన పనిని అక్కడే ఉన్న కొంత మంది తమ ఫోన్లలో వీడియోలు తీసి సోషల్ మీడియాలో ఉంచారు. దీంతో ఆ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. దీంతో ఎంపి సతీష్‌గౌతమ్‌ను నెటిజన్లు దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. ఇక ఈ వీడియోను ట్విటర్‌లో ఉంచిన ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సదరు ఎంపిపై తీవ్ర విమర్శలు గుప్పించింది. బిజెపి ఎంపి చేసిన పనికి సదరు మహిళా ఎమ్మెల్యే తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొంది. బిజెపి నేతలు ఒక ఎమ్మెల్యే పట్లనే ఈ విధంగా ప్రవర్తిస్తే ఇక సామాన్య కార్యకర్తలు, జనం సంగతి ఏమిటని ప్రశ్నించింది. అలాంటిది ఆలోచించుకోవడానికి తీవ్ర జుగుప్సాకరంగా ఉంటుందని మండిపడింది. ఒక బహిరంగ కార్యక్రమంలో ఎమ్మెల్యేకే ఇలా వేధింపులు తప్పకపోతే సామాన్య మహిళలు, బాలికలు సురక్షితంగా ఉంటారా అని ప్రశ్నించింది. ఇలాంటి ఘటనలు సమాజానికే అవమానమని పేర్కొంది.

# సైఫర్‌కేసులో ఇమ్రాన్, ఖురేషిలపై ఎఫ్ఐఎ ఛార్జిషీట్

**ఇస్లామాబాద్, సెప్టెంబరు 30:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, మాజీ విదేశాంగమంత్రి షా మహమూద్ ఖురేషిలు సైఫర్‌కేసులో నిందితులుగా చేర్చినట్లు దర్యాప్తు సంస్థ ఎఫ్ఐఎ వెల్లడించింది. అధికారిక రహస్యాలను బయటికి లీక్‌చేసారని అప్పట్లో ఇరువురిపైనా కేసులునమోదయ్యాయి. ఈకేసును సైఫర్ కేసుగా దర్యాప్తు సంస్థలు పేరుపెట్టాయి. ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ తన ఛార్జిషీట్‌ను దాఖలుచేసింది. ప్రస్తుతం మాజీ ప్రధాని పిటిఐ అధినేత ఇమ్రాన్‌తోపాటు ఆయన డిప్యూటి ఖురేషిని జైలులో జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉంచారు. ఇరువురిప్రమేయంపై విచారణచేసేందుకు పాకిస్థాన్‌ప్రభుత్వం ఒక ప్రత్యేక అధికారిక రహస్యాల కేసుల విచారణకోర్టు ఏర్పాటుచేసింది. 70 ఏళ్ల ఇమ్రాన్ గతనెలలోనే అరెస్టు అయ్యారు. అధికారిక రహస్యాలను ఉద్దేశ్యపూర్వకంగానే లీక్‌చేసారని ఆయనపై అభియోగాలునమోదయ్యాయి. గత ఏడాది మార్చినెలలో



వాషింగ్టన్‌లో ఉన్న పాక్ దౌత్యకార్యాలయంనుంచి వీటిని లీక్‌చేసిందని అభియోగపత్రంలో నమోదుచేసింది. ఎఫ్ఐఎ విచారణకోర్టుకు పిటిషన్ దాఖలుచేస్తూ చట్టపరంగా ఇద్దరిపైనా చర్యలు తీసుకోవాలని వాదనలు వినిపించింది. పిటిఐ మాజీ ప్రధాన కార్యదర్శి అసద్ ఉమర్‌ను ఈ నిందితుల జాబితాలో చేర్చలేదు. మాజీ ప్రిన్సిపల్ కార్యదర్శి అజమ్‌ఖాన్‌ను మాత్రం సాక్షిగా ఎఫ్ఐఎ నమోదుచేసింది. అలాగే ఇమ్రాన్‌ఖాన్, ఖురేషిలు ఇద్దరుచేసిన ప్రసంగాలను ఆంగ్లంలో తర్జుమాచేసి నివేదికలిచ్చింది. మొత్తం 28 మంది సాక్షులను విచారించినట్లు ఛార్జిషీట్‌లో వెల్లడించింది.
విదేశాంగకార్యదర్శి అసద్ మాజిద్, మాజీ విదేశాంగ కార్యదర్శి సొహైల్ మహమూద్, అదనపు విదేశాంగ కార్యదర్శి ఫైసల్ నియాజ్ తిర్మిజీలను కూడా సాక్షుల జాబితాలో చేర్చింది. అంతకు ముందు ఈనెల 26వ తేదీ మూడోసారి ఖాన్‌ను రిమాండ్‌కు పంపించింది. ఆయన జ్యుడిషియల్ రిమాండ్ ప్రాథమికంగా ఈనెల 13,ఆ తర్వాత 26వరకూ పొడిగించింది. ఇమ్రాన్‌ఖాన్‌ను అట్టాక్ జైలునుంచి అదియాలా జైలుకు మార్చారు. అంతకుముందు ఉగ్రవాద కేసుల విచారణకోర్టు ఇమ్రాన్ మరికొందరిపై విచారణచేసింది. ఇమ్రాన్‌కు జైలుశిక్ష విధించింది.

# విపత్తు బాధితులకు రూ.4500 కోట్ల ప్యాకేజి

**సిమ్లా, సెప్టెంబరు 30:** రాష్ట్రంలో ఇటీవలికాలంలో వర్షాలవల్ల సంభవించిన విపత్తులకు నష్టపోయినన ప్రజలను ఆదుకునేందుకు వెయ్యికోట్లతో ఎంఎన్‌రేగా పథకంతోసహా 4500 కోట్లప్రత్యేక ప్యాకేజిని ముఖ్యమంత్రి ప్రకటించారు. మొత్తంప్యాకేజిలో 3500 కోట్లు విపత్తు బాధిత ప్రజలకు పంపిణీచేస్తారు. మరో వెయ్యికోట్ల రూపాయలను మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీచట్టం కింద ప్రహరీ గోడల నిర్మాణానికి వినియోగించాలని ఆయన తెలిపారు. ఇళ్లు, వ్యవసాయం ఉద్యానవన పంటల నష్టా



హిమాచల్ సిఎం సుఖ్వీందర్‌సుఖు

వ్యవసాయం లేదా ఇతర రకాల భూమిలేదా పంటలు దెబ్బతిన్న బాధిత ప్రజలందరికీ ఆదాయపరిమితితో సంబంధం లేకుండాప్రత్యేక ప్యాకేజినుంచి సాయం అందుతుందన్నారు. 3500 ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, 123 వేలు పాక్షికంగా దెబ్బతిన్నాయని, సర్వీసుల తాత్కాలిక పునరుద్ధరణకోసం తమ ప్రభుత్వం ఇప్పటివరకూ 1850 కోట్లు తన సొంతనిధులనుంచి వెచ్చించిందని ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు తెలిపారు. మరో 1051 కోట్లు విడుదల చేస్తామని ప్రకటించారు. కేంద్రం విడుదలచేసిన 200 కోట్లు ఏమూలకు సరిపోదన్నారు. ఇళ్లపూర్తిగా ధ్వంసం అయిన వారికి రాష్ట్రప్రభుత్వం కచ్చా, పక్కా ఇళ్లు అనే తేడాలేకుండా ఏడులక్షలకు పెంచిందని, సిమెంట్‌తోపాటు ఉచిత విద్యుత్ నీటి కనెక్షన్లుకూడా అందిస్తున్నట్లు తెలిపారు. పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు నాలుగువేలనుంచి లక్షవరకూ, దుకాణాలు, దాబాలకు 6500 నుంచి లక్షవరకూ పరిహారం అందుతుంది. గోశాలలకు మూడువేలనుంచి 50వేలవరకూ సాయం అందించనున్నట్లు సీఎం వెల్లడించారు. ఇక నికి హెక్టారుకు 3615 కోట్ల రూపాయలు 12.5 బిఘానుంచి బీగాకు పదివేలకు పరిహారం పెంచామన్నారు. భూములు కొట్టుకుని పోయిన, నిర్మాణానికి అనువుకాని వ్యక్తులకు గ్రామీణ ప్రాంతాల్లో 135 చదరపు గజాల స్థలం, పట్టణాల్లో 90 గజాల స్థలం కేటాయిస్తామని,పూర్తిగా ధ్వంసం అయిన వస్తువులకు బదులుగా 50వేలు పరిహారం ఇస్తామన్నారు. హిమాచల్ విపత్తును జాతీయ విపత్తుగాప్రకటించాలని, 12వేల కోట్లప్రత్యేక ప్యాకేజిని ప్రకటించాలని కోరుతు ప్రభుత్వ తీర్మానానికి బిజెపి మద్దతు ఇవ్వలేదని వరదనష్టంపైనా రాజకీయంచేస్తోందని విమర్శించారు. విపత్తు నిర్వహణ నిధులు మినహా మరే ఇతర అదనపు సాయం రనాలేదన్నారు. ఆర్థిక సంక్షోభంలో తమ ప్రభుత్వం ఉన్నప్పటికీ విపత్తు బాధిత ప్రజలకు ఇతోధికంగా సాయం అందిస్తోందని పేర్కొన్నారు.

వరదలకారణంగా 290 మంది మృతిచెందారని, 168 సార్లు కొండచరియలు విరిగిపడ్డాయని, 72 సార్లు ఆకస్మిక వరదలు సంభవించి రాష్ట్రాన్ని అతలాకుతలంచేసాయన్నారు.

# మణిపూర్ హింసకు మైన్మార్, బంగ్లాదేశ లింకులు

## విదేశీ ఉగ్రసంస్థ సానుభూతిపరుడి అరెస్టు

**ఇంపాల్, సెప్టెంబరు 30:** మణిపూర్‌లోని కొండప్రాంత జిల్లా చురచాంద్‌పూర్‌లో ఒక ఉగ్ర అనుమానితుడిని అరెస్టుచేయడంతో రెండుదేశాలతో కలిసి ఈ ఉగ్రవాది కుట్రలు పన్నినట్లు జాతీయ దర్యాప్తుసంస్థ గుర్తించింది. నిందితుడికిమైన్మార్, బంగ్లాదేశ్‌లలో కూడా నెట్‌వర్క్ ఉందని మణిపూర్ సంక్షోభాన్ని సొమ్ముచేసుకునేందుకు ప్రత్యేకకుట్రలు పన్నుతున్నట్లు ఎన్ఐఎ అనుమానించింది. నిందితుడు సీమినిన్‌లున్ గాంగ్టే మైన్మార్, బంగ్లాదేశ్‌లలో పనిచేస్తున్న ఉగ్రసంస్థల్లో



కార్యకర్తగా ఉన్నాడని, భారత్‌పై యుద్ధం ప్రకటించాలని, ఇలా మణిపూర్‌లో రేకెత్తిన అశాంతి ఉన్న ప్రాంతాల్లో మరింత హింసకు ఆజ్యం పోస్తూ ప్రజలకు నూరిపోస్తున్నట్లు తేలింది. గాంగ్టే గతజూన్ 22వ తేదీ మణిపూర్‌లోని క్వాక్తాలో జరిగిన కారుబాంబు పేలుడు కేసులో ప్రధాన నిందితుడు. చిన్నపాటి వంతెనవద్ద పార్కుచేసి ఉంచిన స్కార్పియో ఎస్‌యువీ హటాత్తుగా పేలిపోవడంతో హింస మరింతగా ప్రజ్వరిల్లింది. ఇలాంటి దుశ్చర్యలు కేవలం శిక్షణపొందిన ఉగ్రవాదులు మాత్రమే చేస్తారని భావించిన ఎన్ఐఎ ఆదిశగా దర్యాప్తుచేసి ఉగ్రవాదిని పట్టుకుంది.



# తండ్రిపేరు ఉన్నందువల్లనే లైసెన్సు రద్దు

## యుపి ప్రభుత్వంపై బిజెపి ఎంపి వరుణ్‌గాంధీ ఫైర్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** ఉత్తరప్రదేశ్‌లోని అమేథిలో ఉన్న సంజయ్‌గాంధీ ఆసుపత్రి లైసెన్సును రద్దుచేయడంపై ఎంపి వరుణ్‌గాంధీ తన సొంతపార్టీ ప్రభుత్వంపైనే తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసారు. కేవలం పేరువల్లనే లక్షలాదిమంది ప్రజలకు సేవలందిస్తున్న ఆసుపత్రి లైసెన్సు రద్దుచేయడం సహేతుకం కాదని వరుణ్‌గాంధీ అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వం ఈ లైసెన్సు రద్దును పునరాలోచనచేయాలని ఎలాంటి సమగ్ర దర్యాప్తులేకుండా ఇలా సస్పెన్షన్ వేటవేస్తే అన్యాయానికి గురిచేసినట్లవుతుందన్నారు. సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టుచేసిన బిజెపి ఎంపి కేవలం ఆసుపత్రిలో పనిచేస్తున్న 450 మంది ఉద్యోగులు, వారి కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందని, అంతేకాకుండా ప్రతిరోజు లక్షలాదిగా వచ్చే ప్రజలకు ఈ ఆసుపత్రి సేవలను దూరంచేయడమేనని చెప్పారు. మానవత్వంతో కూడిన సేవలు అవసరమని, అంతేకాని అహంతో వ్యవహరించడంవల్ల రోగులు నష్టపోతారని వరుణ్‌గాంధీ పేర్కొన్నారు. ఆసుపత్రి ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు ఈ ఆసుపత్రిని ఎంతమాత్రం మూసివేయవద్దని చేస్తున్న ప్రదర్శన విడియోకూడా పోస్టుచేసారు. డిప్యూటి ముఖ్యమంత్రి బ్రజేష్ పాథక్‌కు లేఖరాస్తూ వరుణ్ గాంధీ లైసెన్సు రద్దుచేయడంవల్ల ఈప్రాంతంలో లక్షలాదిమందిప్రజలకు తీరని నష్టం జరుగుతుందన్నారు. తన తండ్రి మృతిచెందిన తర్వాతనే ఈ ఆసుపత్రికి ఆయన పేరుపెట్టారని ఫిలిబిత్ బిజెపి ఎంపి అయిన వరుణ్‌గాంధీ వివరణ ఇచ్చారు.కాంగ్రెస్ నేత సోనియాగాంధీ ఈ ఆసుపత్రి ట్రస్టుకు ఛైర్మన్‌గా ఉన్నారు. సంజయ్‌గాంధీ మెమోరియల్‌ట్రస్టు పేరిత ఆసుపత్రిని స్థాపించి అమేథిలో సేవలందిస్తున్నారు. పార్టీ నాయకులు రాహుల్, ప్రియాంకగాంధీలుకూడా ట్రస్టు సభ్యులుగా ఉన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 41

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 41 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,782కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,307మంది కోలుకోగా 444మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,031కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,587కి చేరగా, 80,22,855 మంది వరకు కోలుకున్నారు. 1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,301కి చేరింది.అందులో 68,35,238 మంది కోలుకున్నారు.

# చంద్రబాబు విడుదలవ్వాలని నవీన్ పాదయాత్ర

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నుండి నిర్దోషిగా



బయటకు రావాలని ఆయనకు ఆయురోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్ స్వగ్రామం ఇర్రిపాక గ్రామ శివాలయం వద్ద నుండి పెద్దాపురం మండలం చిన్న తిరుపతిగా పేరు గాంచిన కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి (శృంగార వల్లభ స్వామి) ఆలయానికి పాదయాత్ర చేశారు. మహిళలు యువత ఆయన పాదయాత్రకు మద్దతుగా మంగళ హారతులు, శాలువాలు పూలమాలలతో స్వాగతం పలికారు. నవీన్‌కి సంఘీభావం తెలుపుతూ పలువురు పాదయాత్రలో పాల్గొన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ రూరల్ మాజీ శాసన సభ్యురాలు పిల్లి అనంతలక్ష్మి, ప్రత్తిపాడు టిడిపి ఇంచార్జి వరుపుల సత్యప్రభ, కాకినాడ మాజీ మేయర్ కాకినాడ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్, కాకినాడ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు యనమల శివరామ కృష్ణన్, నియోజకవర్గ టిడిపి పరిశీలకులు శీలం వెంకటేశ్వరరావు, భారీ ఎత్తున టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి నష్టం చేసే హార్షకుమార్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

## - జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కామన

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత హర్షకుమార్ పార్టీలో ఉంటూ పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నామని డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు అన్నారు. అమలాపురంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీలో



బాధ్యతాయుతమైన సీనియర్ నాయకులపై విమర్శలు చేస్తున్న హర్షకుమార్ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజమహేంద్రవరంలో హర్షకుమార్ ప్రెస్‌మీట్ పెట్టి చంద్రబాబుకు టిడిపి అనుకూలంగా మాట్లాడమే కాకుండా టిడిపి కోసం పాకులాడుతున్నట్లు అనిపించిందని డాక్టర్ కెవివి రామచంద్రరావు, పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి పైన తప్పుడు ఆరోపణలు చేస్తున్న హర్షకుమార్ వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆయన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీకి నష్టం చేసే విధంగా ఉన్నాయని అధిష్టానం తక్షణం హర్షకుమార్ పైన క్రమ శిక్షణా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. హర్షకుమార్ 2013 నుండి 2014 ఎన్నికల సమయంలోనూ, 2019 ఎన్నికల సమయంలోనూ ఆయన పార్టీలో లేరన్నారు. ఎంతోమంది ఇతర పార్టీలకు వెళ్లినా డాక్టర్ కెవీపీ, రుద్రరాజు, రఘువీరారెడ్డి పార్టీలోనే ఉంటూ ఎంతో శ్రమించారని పార్టీ కష్టకాలంలో పని చేసినందుకు గుర్తించి రుద్రరాజుకి పిసిసి పదవి రఘువీరారెడ్డికి అత్యున్నత సిడబ్ల్యూసి సభ్యునిగా పార్టీ నియమించిందన్నారు. ఆ అసూయతో ద్వేషంతో సీనియర్ నాయకుల పైన పిసిసి అధ్యక్షుడు పైన విమర్శలు చేసి ఉనికిలో ఉండటం హర్షకి అలవాటుగా మారిందని ప్రభాకరరావు అన్నారు. 2014లో చెప్పులు పార్టీలో పోటీ చేశారని మొత్తం పారమెంట్లో ఇతనికి 9వేల ఓట్లు వచ్చాయని, 2018లో టిడిపిలో జాయిన్ అయ్యి చంద్రబాబు కాళ్లు మొక్కిన వ్యక్తి హర్షకుమార్ ఇప్పుడు కూడా టిడిపి వైపు జనసేన వైపు చూస్తున్నారని చివరకు జగన్ దగ్గరికి వెళ్లటానికి కూడా కొడుకుతో రాయభారం జరిపిన వ్యక్తి హర్షకుమార్ అన్నారు. తన స్వార్థం కోసం ఎంతకైనా దిగజారుతున్న వ్యక్తి హర్షకుమార్ 2021లో కాంగ్రెస్‌లో జాయిన్ అయ్యి పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ పదవి ఇచ్చి గౌరవించిందని కానీ ఆ రోజే తన పదవికి రాజీనామా చేసి హర్షకుమార్ బ్లాక్మెయిల్ రాజకీయాలు వ్యక్తిగత స్వార్థ రాజకీయాలు బందు చేయమని డిమాండ్ చేశారు. నరేష్ కుమార్ మాట్లాడుతూ తాను 2024లో అమలాపురం నుండి పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేస్తానని చెప్పటం అవివేకమని, కాంగ్రెస్ పార్టీ రీజినల్ పార్టీ కాదని నేషనల్ పార్టీ అని దీనికి స్క్రీనింగ్ కమిటీ సెలక్షన్ కమిటీ సిడబ్ల్యూసి వంటి కమిటీలు ఉన్నాయన్నారు. వ్యక్తిగతంగా ఎవరో కూడా తనకు తానుగా ప్రకటించుకును అర్హత లేదని కాంగ్రెస్ అధిష్టానం కన్నా హర్షకుమార్ గొప్పవాడా అని కామన ప్రశ్నించారు. హర్షకుమార్‌కు ఎప్పుడూ నెగిటివ్ ఆలోచన తప్పా పాజిటివ్ ఆలోచనలు ఉండవని తాను ఎల్లప్పుడూ నెగిటివ్‌గా మాట్లాడటానికి సిద్ధపడతారని అన్నారు. ఇతని వ్యవహారంపై ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ కార్గేని కలిసి వివరించడానికి ఒక డెలిగేషన్ టీంను చెప్పటానికి సిద్ధంగా ఉందని తొందరలోనే ఏఐసిసి అధ్యక్షులుని కలిసి తక్షణం హర్షకుమార్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకునే విధంగా ఉందని తొందరలోనే ఏఐసిసి అధ్యక్షులుని కలిసి తక్షణం హర్షకుమార్‌పై క్రమ శిక్షణ చర్యలు తీసుకునే విధంగా వారికి వివరించడం జరుగుతుందని తెలియజేశారు. ఇప్పటికైనా శాఖ కాంగ్రెస్ నుండి మీరు వేరే పార్టీలోకి వెళ్లాలనుకుంటే మీరు వెళ్లటానికి ఎవరికీ అభ్యంతరం లేదని కాంగ్రెస్ పార్టీని డ్యామేజ్ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

# టిడిపి నిరసన ధ్వనులు

## వైఎస్సార్సీ నేతల గుండెల్లో అలజడులు

### ఈ శబ్దాలు తాడేపల్లిలో ఉన్న జగన్ చెవులకు తగిలాయి

### త్వరలో ఆయన కళ్లు తెరిపించేలా నిరసనలు ఉంటాయి

### మోత మోగిద్దాం కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత



**అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి చేపట్టిన నిరసన ధ్వనులు తాడేపల్లిలో ఉన్న సీఎం జగన్‌కి తగిలాయని దీని ద్వారా ఆయన చెవులకు ప్రతిపక్షాల నిరసనలు ఎలా ఉటాయో వినిపించాయని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. టిడిపి అధిష్టానం పిలుపు మేరకు రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో మోత మోగిద్దాం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. సునీత ఇంటి వద్ద నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు అలాగే వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీగా గ్రామ నడిబొడ్డుకు చేరుకున్నారు. నల్ల కండువాలు వేసుకుని నిరసనగా అందరూ ఒక్క చోటు చేరారు. అనంతరం డప్పులు, తప్పెట్లుమోగిస్తూ అలాగే తట్టలపై గరిటలతో కొడుతూ మరికొందరు విజిల్స్ వేస్తూ, మోటారు సైకిల్స్ హారన్ మోగిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రాత్రి 7 గంటల నుంచి 7:5 వరకు 5 నిమిషాల పాటు.. ఈ ధ్వనుల నిరసన కొనసాగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ.. టీడీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ ధ్వనుల నిరసనతో వైసీపీ నాయకుల గుండెల్లో అలజడులు మొదలయ్యాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నిరసనల స్థాయి ఏంటి అన్నది వారికి వినిపించిందన్నారు. అలాగే త్వరలో చేపట్టబోయే నిరసనలతో జగన్ కళ్లు కూడా తెరుచుకుంటాయని సునీత అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి ఏదో సాధించినట్టు సీఎం జగన్‌తోపాటు వైసీపీ నాయకులు విర్రవీగుతున్నారని, కానీ దాని ప్రభావం ఏంటన్నది రానున్న రోజుల్లో చూస్తారన్నారు. చంద్రబాబు కచ్చితంగా జైలు నుంచి బయటికి వస్తారని వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయాన్ని ఎవరు ఆపలేరన్నారు. ఇప్పుడు పైశాచిక ఆనందం పొందిన వారంతా అప్పుడు తగిన మూల్యం చెల్లించుకుంటారని సునీత హెచ్చరించారు.

# వరుస సెలవులు, తిరుమలలో భక్తుల సందడి

**తిరుమల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి :** పవిత్రమైన పెరటాసి మాసంలో రెండవ శనివారంతో పాటు అక్టోబర్ 2వ తేది వరకు వరుస సెలవులు ఉండడంతో తిరుపతి, తిరుమలకు వెళ్లే రహదారులన్నీ భక్తులతో నిండిపోయాయి. అలిపిరి వద్ద వున్న పార్కింగ్ ప్రాంతాలన్నీ వాహనాలతో నిండిపోయాయి. అలిపిరి వద్ద ఉన్న పార్కింగ్ ప్రాంతాలన్నీ వాహనాలతో నిండిపోయాయి. అలిపిరి నుండి ఎస్వీ వేద విశ్వవిద్యాలయం వరకు తమిళనాడు రాష్ట్రం నుండి వచ్చిన బస్సులతో నలిచి ఉన్నాయి. శుక్రవారం నుంచి అలిపిరి రహదారికి ఇరువైపులా బస్సులు బారులు తీరాయి. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 1, 2, నారాయణగిరి షెడ్‌లలోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి. క్యూలైన్లు నందకం విశ్రాంతి భవనం దాటి ఐదు కిలో మీటర్లకు పైగా విస్తరించాయి. భక్తుల రద్దీకి అనుగుణంగా దర్శనం అన్ని ప్రసాదాలు, వసతి తదితర అంశాలపై టిటిడి ప్రత్యేక దృష్టి సారించి విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టింది. ఇఓ ఎవి ధర్మారెడ్డి ఆదేశాల మేరకు టిటిడిలోని అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండి భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. గురువారం నుండి క్యూలైన్లలో వున్న భక్తులకు అన్న



స్వామి వారి దర్శనానికి క్యూలైన్‌లో వేచి వున్న భక్తులు

ప్రసాదాలు, తాగు నీరు, పాలు, మజ్జిగ నిరంతరాయంగా టిటిడి అందిస్తోంది. దాదాపు 2500 మంది శ్రీ వారి సేవకులు నిరంతరాయంగా భక్తులకు సేవలు అందిస్తున్నారు. సెప్టెంబర్ 30 వ తేది నాటికి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి టోకెన్ లేని భక్తులకు దాదాపు 48 గంటల సమయం పడుతోంది. టిటిడి రేడియో, బ్రాడ్‌కాస్టింగ్ విభాగం ఈ విషయమై తెలుగు, తమిళం, కన్నడ, హిందీ, ఇంగ్లీష్ భాషలలో నిరంతరం ప్రకటనలు చేస్తోంది. దర్శనం కోసం ఎక్కువ సమయం వేచి ఉండవలసి వస్తోంది. అందువల్ల ఈ దర్శన సమయాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తులు తమ తీర్థయాత్రను రూపొందించుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో దర్శనం కోసం భక్తుల నిరీక్షణ

# శివరాత్రిని మరిపిస్తున్న భక్తుల సందడి

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని శైవక్షేత్రం శ్రీకాళహస్తి,వైష్ణవాలయం తిరుమలేశుని సన్నిధి, తిరుచానూరులోని అమ్మవారి ఆలయం,శ్రీనివాసమంగాపురం దివ్యక్షేత్రాలు శనివారం భక్తులతోకిట కిట లాడాయి. ముఖ్యంగా శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో ఇసుకేస్తే రాలనంతరద్దీ ఏర్పడింది. పౌర్ణమి ఘడియలు రావటంతో జాతరేజాతరగా మారింది. శనివారం వేకువ జాము నుంచి పూజలు జరిపించుకొనుటకు భక్తులు పడ్డ తిప్పలు వర్ణనాతీతం.అధికారులు అందించిన సమాచారం మేరకు రాహుకేతుదోష నివారణ పూజలు 4వేలు దాటాయి. ఇక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 22 జరగగా స్వామి అమ్మవారి అభిషేకాలు 56 జరిగాయి. శనీశ్వరాభిషేకాలు,చండీ,రుద్రహోమాలు విశేష సంఖ్యలో జరిగాయి. ప్రత్యేక దర్శనం టిక్కెట్లు కూడా నాలుగువేలు దాటాయి.

**ముందురోజు రాత్రి నుంచే రద్దీ:** ఆదివారం పూజల కోసం శనివారం రాత్రియే భక్తులు శ్రీకాళహస్తి చేరారు.అయితే ఇక్కడ బస సదుపాయం కోసం పడ్డ పాట్లు వర్ణనాతీతం. కొందరు లాడ్జిల మేనేజర్లు రూంలు బ్లాక్ చేసి భక్తుల నుంచి గుంజుకున్నారు. ఇక అంచనాలకు మించి భక్తులు రావటంతో ఎక్కడా తినటానికి తిండి దొరక్క పస్తులు గడిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సామాన్య భక్తుల తాకిడి పెరుగు తుంది. దాంతో విఐపిల ఏర్పాటుకు అధికారులు సిబ్బందికి సంకట పరిస్థితి చోటు చేసుకుంది.ఇదే పరిస్థితి శనివారం చోటు చేసుకుంది.శనివారం

## నాలుగు వేలు దాటిన రాహుకేతుదోష నివారణ పూజలు

## విఐపిల ఏర్పాట్లు : సామాన్యులకు సంకటం

కర్నాటక,తమిళనాడు రాష్ట్రాల నుంచి జనం తరలి వచ్చారు. మూడు రోజుల నుంచి ఆలయం భక్త జనులతో కిట కిట లాడింది. మూడు రోజుల నుంచి సిబ్బంది,ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, వారి సహచరులు ఇఓ సాగర్‌బాబు పర్య వేక్షించారు. తరువాత ప్రసాదాల కొరత లేకుండా పర్య వేక్షించారు.ఆయనే స్వయంగా మింట్, ప్రసాదాల తయారి పోటులో వెళ్ళి పరిశీలించారు. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్త జన సందడి చోటు చేసుకుంది.అయితే అంచనాలకు మించి భక్తులు హాజరు కావటంతో పూజలకు ఆలస్యం జరిగింది.క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షించుటకు భక్తుల ఓర్పు నశించింది. శనివారం సాయంత్రం ఒక్కరోజే సుమారు 25వేల మంది భక్తుల వరకు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు సమాచారం.

**దర్శనం కోసం గంటల కొద్ది నిరీక్షణ:** దర్శనం కోసం సామాన్య భక్తులను సుమారు రెండు గంటల పాటు క్యూలైన్లలో నిరీక్షించారు.ఓ వైపు దర్శనం కోసం మరో వైపు రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్న భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది.అయితే భక్తులకు ఇబ్బంది లేకుండా ఇఓ సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బందిఆలయ డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుదర్శనం నాయుడు వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు స్వయంగా సిబ్బందితో కలసి కంచుగడప వద్ద, రాహుకేతుదోష నివారణ పూజలు జరిగే చోట ప్రత్యేకంగా తిరు గుతూ పర్యవేక్షించగా గేట్ల వద్ద సిబ్బంది అప్రమత్తమయ్యారు.

# రాష్ట్ర వ్యాప్తంగా మోగిన మోత



నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

**అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో** సైకో సీఎం జగన్ రెడ్డి చెవులు చిల్లులు పడేలా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు మోత మోగించారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ప్రకటించారు. నంద్యాల నుంచి అనంతపురం దారిలో జిల్లా సరిహద్దులో బాట సుంకులమ్మ గుడి సమీపంలో జాతీయ రహదారిపై శనివారం రాత్రి 7 గంటల సమయంలో ఆయన మోత మోగిద్దాం కార్యక్రమాన్ని నిర్వ హించారు. పెద్ద డ్రమ్మును మోగిస్తూ శబ్దాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నారా లోకేష్ పిలుపునకు రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయాలకు అతీతంగా ప్రజలు స్పందించడం విశేష మన్నారు. ఎవరికి తోచిన పద్ధతుల్లో వారు సరిగ్గా ఏడు గంటలకు శబ్దం చేశారన్నారు. చంద్రబాబును అన్యాయంగా జైలుకు పంపారని చేసిన జగన్‌మోహన్‌రెడ్డిపై కసి తీర్చుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారనడానికి ఇటీవల నిరసనలే ప్రబల సాక్ష్యాలన్నారు. కనీసం ప్రాథమిక ఆధారాల్లేకుండా జాతీయ స్థాయి సీనియర్ నాయకుడు చంద్రబాబును జైల్లో పెట్టడాన్ని ఎవరూ జీర్ణించుకోలేకపోతున్నారని కాలవ పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టుపై ప్రపంచ వ్యాప్తంగాపెల్లుబుకుతున్న నిరసనలను కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు.



## నిరసనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి కుటుంబ సభ్యులు

**అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం సాయంత్రం నిరసన కార్యక్రమంలో అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి ఆధ్వర్యంలో అనంతపురంనగరంలో నిరసన జరిగింది. ప్రభాకర్‌చౌదరి కుటుంబ సభ్యులందరూ పాల్గొని నిరసన ధ్వనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ గంపన్న, అనంతపురంమాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ ఆదినారాయణ, టిడిపి నాయకులు సరిపూటి రమణ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి నిరసన

**అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో** సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి పట్టణంలో శనివారం సాయంత్రం ధ్వనుల నిరసన జనుల కార్యక్రమంలో పాల్గొన్నారు. పుట్టపర్తిలోని సత్యమ్మ దేవాలయం దగ్గర తెలుగుదేశం పార్టీ నేత, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో మోత మోగిద్దాం కార్యక్రమం టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.

టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ రాష్ట్రస్థాయిలో ఇచ్చిన పిలుపు మేరకు ధనుల నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఇతర అనుచరులు తప్పెట, డ్రమ్ములు కొడుతూ ఈలలు వేసుకుంటూ తమ నిరసనను వ్యక్తం చేశారు.

# ఎసిబి వలలో విఆర్వో, జూనియర్ అసిస్టెంట్

**ఎమ్మిగనూరు క్రైం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నా..అవినీతి శాఖ దాడులు జరుపుతున్నా అవినీతి అధికారులు ఏమాత్రం మార్పు కనిపించడం లేదు. అక్రమ సంపాదనకు అలవాటుపడ్డ కొందరు ఉద్యోగులు తమ చేతివాటాన్ని మార్చుకోలేకపోతున్నారు. సులభంగా సంపాదించాలనే అత్యాశతో రకరకాల అక్రమ మార్గాలతో ప్రజల్ని ముప్పు తిప్పలు పెడుతూ తమ అవినీతి సామ్రాజ్యాన్ని నలువైపులా విస్తరించుకుంటున్నారు. ఎప్పటికప్పుడు ఏసిబి అధికారులు పలు మండలాల్లో దాడులు నిర్వహించి పలువురు అక్రమార్కులను పట్టుకున్నా అవినీతికి అలవాటుపడ్డ కొందరు ఉద్యోగుల్లో ఏమాత్రం మార్పు రావడం లేదు. ఫలితంగా సామాన్య ప్రజలకు కష్టాలు, తిప్పలు తప్పడం లేదని చెప్పవచ్చు. అంతులేని అవినీతి చిట్టా..అడుగడుగునా అక్రమార్కులే..కోట్లకు పడగలెత్తుతున్న అవినీతి అధికారులు..రాష్ట్ర ప్రభుత్వం అవినీతి ఉద్యోగులకు చరమగీతం పలికేందుకు పలుమార్లు హెచ్చరికలు జారీ చేసింది. ఏ ఏ శాఖలో అవినీతి పేరుకుపోయిందో అలాంటి శాఖల జాబితాను కూడా ముందస్తుగా హెచ్చరికలు కూడ జారీ చేసింది. ప్రభుత్వ అధికారులు పారదర్శకంగా పనిచేయాలని ప్రజలకు ఇబ్బంది కలిగించే పనులు చేయరాదని స్పష్టంగా పేర్కొన్నారు. అంతేగాక ఎవరైనా అవినీతికి పాల్పడినా ఏసిబికి సమాచారం ఇవ్వాలని బహిరంగంగానే ఇటు ప్రభుత్వం అటు ఏసిబి అధికారులు ప్రకటనల ద్వారా పేర్కొంటున్నారు. అయినప్పటికి ప్రతినిత్యం లంచాల ముసుగులో అవినీతి సంపాదనతో అక్రమార్జనకు అలవాటుపడ్డ కొందరు అధికారులు చాకచక్యంగా ప్రజల నుండి డబ్బులు వసూళ్లు చేసుకుంటున్నారు. అలా వసూళ్లకు వెళ్లి ఇద్దరు అధికారులు ఏసిబి వలలో చిక్కిన సంఘటన ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయంలో చోటు చేసుకుంది." ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయంలో శనివారం ఏసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో డిజిటల్ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, కోటేకల్ గ్రామ విఆర్వో



శ్రీనివాసులు ఇద్దరు మూడు వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులు పట్టుకున్నారు. కోటేకల్ గ్రామానికి చెందిన తెలుగు రాముడు అనే వ్యక్తి తన స్థల విషయంలో వాల్యుయేషన్ సర్టిఫికేట్ కొరకు గత 15 రోజులుగా తిప్పుకుంటూ ఉండగా జూనియర్ అసిస్టెంట్ రూ.1500, విఆర్వో రూ.1500 బేరం కుదుర్చుకున్నారు.

కొన్ని రోజులుగా తిప్పుకుంటూ ప్రస్తుతం డబ్బులు డిమాండ్ చేయడంతో ఆ బాధితుడు విసుగు చెంది ఏసిబి అధికారులను ఆశ్రయించినట్లు ఏసిబి డిఎస్పి వెంకటాద్రి తెలిపారు. బాధితుడు ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసిబి అధికారులు బాధితుడు జూనియర్ అసిస్టెంట్, విఆర్వోకు లంచము ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

# పెరటాసి శనివారాలు ఎఫెక్ట్.. ఎస్ఎస్‌డి టోకెన్లు రద్దు

**తిరుమల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి :** పెరటాసి శనివారాలు, వరుస సెలవుల కారణంగా అధిక రద్దీ దృష్ట్యా టిటిడి ఎస్ఎస్‌డి టోకెన్ల జారీని రద్దు చేసింది. తిరుపతిలో అక్టోబర్ 1,7,8,14,15 వ తేదీలలో ఎస్ఎస్‌డి టోకెన్లు జారీ చేయబడవు. భక్తులు ఈ విషయాన్ని గమనించి టిటిడికి సహకరించాలని కోరారు.

# ఈ నెల తిరుమలలో విశేష ఉత్సవాలు


**తిరుమల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి :** తిరుమలలో అక్టోబర్ నెలలో పలు విశేష ఉత్సవాలు జరగనున్నాయి. అక్టోబర్ 1న బృహత్యుమావ్రతం (ఉండ్రాళ్ల తద్దె), అక్టోబర్ 3న మధ్యాష్టమి, అక్టోబర్ 10న మాతత్రయ ఏకాదశి, అక్టోబర్ 13న మాస శివరాత్రి, అక్టోబర్ 14న మహాయ అమావాస్య, తిరుమల శ్రీ వారి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ, వేదాంత దేశిక ఉత్సవం ప్రారంభం, అక్టోబర్ 15 తిరుమల శ్రీ వారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం, అక్టోబర్ 19న నవరాత్రి బ్రహ్మోత్సవాలలో గరుడసేవ, అక్టోబర్ 20న నవరాత్రి బ్రహ్మోత్సవాలలో పుష్పక విమానం, సరస్వతి పూజ, అక్టోబర్ 21, దేవి త్రిరాత్ర వ్రతం, సేనై మొదలియార్ వర్ష తిరు నక్షత్రం , అక్టోబర్ 22, నవరాత్రి బ్రహ్మోత్సవాలలో స్వర్ణ రథోత్సవాలు, దుర్గాష్టమి, అక్టోబర్ 23న నవరాత్రి బ్రహ్మోత్సవాలలో చక్రస్నానం, మహర్నవమి, విజయ దశమి, వేదాంత దేశిక సత్తుమొర, పిళ్లై లోకాచార్య పోయిగై ఆళ్వార్ వర్ష తరిఉనక్షత్రం, అక్టోబర్ 24న పూద ఆళ్వార్ వర్ష తిరునక్షత్రం, అక్టోబర్ 25న మాతత్రయ ఏకాదశి, పెయ్యాళ్వార్ వర్ష తిరునక్షత్రం, అక్టోబర్ 28న పాక్షిక చంద్రగ్రహనం, అక్టోబర్ 31న చంద్రోదయోమ వ్రతం (అట్ల తద్దె) విశేష ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది.

# శిలాఫలకాల కోసం రూ.15 లక్షలా!

## అధికార యంత్రాంగ తప్పిదాలు పెరిగిపోతున్నాయి

## జగ్గయ్యపేట మున్సిపాల్టీలో చంద్రబాబుకు మద్దతుగా టిడిపి కౌన్సిలర్ల బైఠాయింపు, నిరసన

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** పురపాలక సంఘంలో అధికారుల తప్పిదాల వలన మున్సిపల్ పాలకవర్గానికి మచ్చ వస్తుందని, అవినీతి, అవకతవకలతోపాటు బాధ్యతారాహిత్యం పెరిగిపోయిందని, నిర్ధారించిన అవినీతిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఎన్నిసార్లు కౌన్సిల్ సమావేశంలో జరుగుతున్న అవకతవకల గురించి తెలియజెప్పినా మార్పు రావటం లేదంటూ చైర్మన్‌తోపాటు వైస్‌చైర్మన్, అధికారపక్షం, ప్రతిపక్ష సభ్యులు ధ్వజమెత్తారు. ఎక్కడైనా అధికార పార్టీపై, పాలకులపై ప్రతిపక్ష సభ్యులు ఆరోపణలు, విమర్శలు చేస్తుండటం సహజమైనా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపాల్టీలో మాత్రం మాటవినని అధికారులు, సిబ్బందిపై పాలక, ప్రతిపక్షాలు నిప్పులు చెరగటం విచిత్రం. శనివారం జరిగిన మున్సిపల్ ప్రత్యేక సమావేశానికి చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షత వహించారు. సభలో ప్రధానంగా ఇంజనీరింగ్, శానిటేషన్, రెవిన్యూ శాఖల సిబ్బంది పనితీరులపై వాడిగా వేడిగా వాదోపవాదాలు జరిగాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ నిజాలను వెల్లడిస్తూ అధికారంలోవున్నా తాము ఎలా అశక్తులమయ్యాము, ఎందుకు అధికారులు పదే పదే తప్పులు చేస్తున్నారంటూ నిగ్గదీశారు. ఆధారాలతో సహ అన్ని వివరాలు బయటపెడతానని హెచ్చరించారు. అవినీతి అంతు చూడాలంటూ చైర్మన్ రాఘవేంద్రకు సూచించారు. 44 మంది వర్కర్లు మున్సిపాల్టీలో ఎవరు ఎక్కడ పనిచేస్తున్నారో తెలియటం లేదని ఆశ్చర్యం వ్యక్తంచేస్తూ గత సమావేశాల్లో తాను ఈఅంశం లేవనెత్తినా ఇంజనీరింగ్ శాఖ అధికారుల్లో స్పందన లేదన్నారు. మాజీల ఇండ్ల వద్ద పనులుచేస్తున్నారని కూడా ఆరోపించారు. వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ఏమాత్రం పనులు చేయటం లేదని, ఈవ్యవస్థ వృధా వ్యవస్థగా మారిపోయిందని కౌన్సిలర్ రామలక్ష్మి ఆరోపించారు. కార్యాలయంలో ఫైళ్ళు



మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఫ్లోర్‌పై బైఠాయించి చంద్రబాబుకు మద్దతు తెలుపుతూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న టిడిపి కౌన్సిలర్లు

కూడా మాయం చేస్తున్నారన్నారు. తమ వార్డులో పబ్లిక్ బోరు పంపును ప్రవేటు వ్యక్తులు మోటార్‌పెట్టి వాడుకుంటుంటే సచివాలయ సిబ్బంది ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. అందుకు చైర్మన్ రాఘవేంద్ర ఇంజనీరింగ్ అధికారులను ఉదహరిస్తూ ఎందుకు మీరు చర్యలు తీసుకోవటంలేదు, పోలీసులకు ఫిర్యాదు చెయ్యండి అప్పుడు సరిపోతుందంటూ ఆగ్రహించారు. కౌన్సిలర్ పేరం సైదేశ్వర రావు మాట్లాడుతూ శిలాఫలకాల ఏర్పాటుకు రూ.15 లక్షలు కేటాయించటం వింతగా ఉందన్నారు.


ఐఎస్ఓ సర్టిఫికెట్‌ను తీసుకుంటున్న విసి ప్రొ.రవీందర్ యాదవ్,రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ

## ఐఎస్ఓ గుర్తుంపు దక్కించుకున్న ఉస్మానియా వర్సిటీ

**హైదరాబాద్ (తార్నాక), సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** ఉస్మానియా యూనివర్సిటీ ప్రతిష్టాత్మక ఐఎస్ఓ ధృవీకరణ గుర్తింపు దక్కించుకుంది. ఆయా విభాగాల్లో అత్యున్నతమైన విధానాలు, కార్యకలాపాలు, మౌళిక వసతులకు ఐఎస్ఓ గుర్తింపు లభించింది. హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ నాలుగు రోజుల పాటు రెండు దశల్లో గుర్తింపు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. హైవైఎం మేనేజింగ్ డైరెక్టర్ ఆలపాటి శివయ్య నేతృత్వంలోని అనుభవజ్ఞులైన బృందాలు, 53 విభాగాలు, వివిధ పరిశోధనా కేంద్రాలు కార్యాలయాలు, సెల్‌లలో విస్తృతంగా పర్యటించి ఆడిట్ నిర్వహించారు. 4రోజుల ఆడిట్ అనంతరం ఓ.యూ వివిధ విభాగాల్లో ఐఎస్ఓ గుర్తింపు సాధించింది. విద్య, పరిపాలన, పర్యారణ సుస్థిరత, నాణ్యతా ప్రమానాలలో శ్రేష్టతను కనబరిచి అంతర్జాతీయ గుర్తింపు దక్కించుకుంది. ఎనర్జీ, పచ్చదనం, పర్యావరణ ఆడిట్,నాణ్యతా ప్రమాణాలు, అకడమిక్ అండ్ అడ్మినిస్ట్రేషన్, జెండర్ సెన్సిటైజేషన్ విభాగాల్లో లభించిన ఐఎస్ఓ గుర్తింపు ధృవీకరణ పత్రాన్ని ఓ.యూ ఉపకులపతి ఆచార్య దండెబోయిన రవీందర్ యాదవ్, రిజిస్ట్రార్ ఆచార్య పి.లక్ష్మినారాయణలు అందుకున్నారు. ఆడిట్‌ను విజయవంతంగా నిర్వహించిన డీన్‌లను, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులను సిబ్బందిని వైస్ చాన్సలర్ అభినందించారు. ఓ.యూకు మరిన్ని గుర్తింపులు సాధించేలా కలసికట్టుగా కృషి చేయాలని సూచించారు.

# భూ విలువలపై చంద్రబాబు మంచిమాట అన్నారు..

### అయిల్‌ఫాం సాగు చేయడానికి రైతులు పెద్ద సంఖ్యలో ముందుకు రావాలి, మూడు గంటల కరెంటు కావాలో..మూడు పంటలకు 24 గంటల కరెంటు కావాలో రైతులే అలోచించుకోవాలి: మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/నంగునూర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** ఎపి మాజీ సిఎం, టిడిపి అధినేత చంద్ర బాబునాయుడిని అరెస్టు చేయడం చాలా దురదృష్టకర మని రాష్ట్ర అర్ధిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం నర్మెటలో అయిల్‌ఫెడ్ అధ్వర్యంలో రూ.300 కోట్లతో నిర్మించ తలపెట్టి అయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి అయన శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొని మాట్లా డారు. ఒకప్పుడు ఐటి అనే చంద్రబాబు ఇప్పుడు తెలం గాణ అభివృద్ధిపై మంచి మాటలు చెప్పారని తెలిపారు. తెలంగాణలో ఒక ఎకరం భూమి అమ్మితే ఆంధ్రాలో వంద ఎకరాల భూమి కొనుగోలు చేయవచ్చునని బాబు ఒక మంచి మాట అన్నారని గుర్తు చేశారు. సిద్దిపేట ప్రాంతంలో అయిల్‌ఫామ్ కర్మాగారం ఏర్పాటు చేసుకోవడం రైతులకు శుభ దినమని అర్థిక బలోపేతానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వరి, పత్తి పంటలు పండిస్తే ఎకరాకు రూ. 20 వేల లాభం వస్తుందని అదే అయిల్‌ఫామ్ సాగు చేస్తే ఎకరాకు 1.50 లక్షల కనీస అదాయం వస్తుందన్నారు. అయిల్‌ఫామ్ సాగు మొండి పంట అని ఎలాంటి తెగుళ్ల సోకవన్నారు. రెండు నుంచి మూడు యేండ్లు పంటను కాపాడితే ప్రతి నెల మంచి అదాయం వస్తుందని సర్కారు నౌకరిలా ఉంటుం దన్నారు. గత పాలకుల ముందు చూపు, దూరదృష్టి లేక దేశం దౌర్భాగ్య దుస్థితికి చేరుకుందన్నారు. వచ్చే 5 యేండ్లలో 20 లక్షల ఎకరాలలో అయిల్‌ఫామ్ సాగు చేయించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇతర దేశాల నుంచి లక్ష 56 వేల కోట్ల నూనె ఇతర దేశాల నుంచి ఎగుమది చేసుకుంటున్నామని 40 శాతం నూనె మాత్రమే మన దేశంలో ఉత్పత్తి అవుతుందన్నారు. ఇతర దేశాల నుంచి నూనె వస్తేనే మనం వంట చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. అయిల్‌ఫామ్ సాగుపై అధిక రులు, శాస్త్ర వేత్తలు అవగాహన కల్పించాలన్నారు. అనాడు పాలకులు జై జవాన్..జై కిసాన్ అన్నారే తప్ప నిజం చేయలేదని నేడు సిఎం కెసిఆర్ నిజం చేస్తున్నారని తెలిపారు. గాలిలో దీపంలాగా అనాటి పాలకులు కరెంటు ఇస్తే నేడు సిఎం కెసిఆర్ సరిపడా 24 గంటలు కరెంటు ఇస్తున్నారని వివరించారు.

60 యేండ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడు రైతుల సంక్షేమం కోసం అలోచిం చలేదన్నారు. కరెంటు విషయంలో వారికి మాట్లాడే కనీస నైతిక హక్కులేదన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మన రాష్ట్రం లాంటి పథకాలు ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు 3గంటల కరెంటు చాలు అంటు న్నారు..మూడు గంటల కరెంటు కావాల మూడు పం టలు పండించే కరెంటు కావాలో రైతులు అలోచించుకో వాలన్నారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి, అయిల్‌ఫెడ్ చైర్మన్ రామకృష్ణరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, ఉద్యానవనశాఖ కమిషనర్ హన్మంతరావు, అయిల్‌ఫెడ్ ఎం.డి. సుధాకర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్, డిసిసిబి చైర్మన్ దేవేందర్‌రెడ్డి, తదితరులు మాట్లాడారు. సమావేశంలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.


శనివారం నర్మెటలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు


రేవంత్‌రెడ్డిని కలిసిన మాజీ కార్పొరేటర్ బద్రినాథ్‌యాదవ్

## రేవంత్‌రెడ్డిని కలిసిన బద్రినాథ్‌యాదవ్

**హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** యాదవ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ బద్రినాథ్‌యాదవ్ బిఆర్ఎస్‌ను వీడేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు సనత్‌నగర్ నియోజకవర్గానికి చెందిన ఆయనతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు సంప్రదింపులు జరిపారు. ఆయనకు సికింద్రాబాద్, కంటోన్మెంట్, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో అన్ని పార్టీల నేతలతో మంచి సంబందాలు ఉన్నాయి. శనివారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని బద్రినాథ్‌యాదవ్ కలిశారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్‌కుమార్‌యాదవ్, తోటకూర జంగయ్యయాదవ్‌లతో కలిసి రేవంత్‌రెడ్డి వద్దకు వెళ్లిన బద్రినాథ్‌యాదవ్, సనత్‌నగర్ నుంచి పోటీ చేసే అవకాశం కల్పిం చాలని కోరినట్లు సమాచారం. టికెట్ల కేటాయింపుపై అధిష్టానం తుది నిర్ణయం తీసుకుంటుందని, సర్వేల ఆధారంగా ఎంపిక ఉంటుందని రేవంత్‌రెడ్డి చెప్పారు. కాగా, రెండు,మూడు రోజుల్లో బద్రినాథ్‌యాదవ్ కాంగ్రెస్‌లో చేరే అవకాశముంది. అనంతరం సనత్‌నగర్ నియోజకవర్గంలో బహిరంగసభ నిర్వహించాలని ఆయన భావిస్తున్నారు.

## తెలంగాణకు కర్ణాటక డబ్బు: మంత్రి కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** కర్ణాటక నిధులను తీసుకుని వచ్చి తెలంగాణాలో ఎంత వెదజల్లినా ఇక్కడి ప్రజలను మోసం చేయలేరని, అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుడే అవినీతికి తెరలేపిందని మంత్రి కెటిఆర్ ఆరోపిం చారు. తెలంగాణలో జరిగే ఎన్నికల్లో నిధుల సమీకరణ కోసం బెంగుళూరు బిల్డర్లపై కాంగ్రెస్ ప్రభుత్వం పన్ను విధిస్తున్నదని విమర్శించారు. ప్రతి చదరపు అడుగకు రూ.500 చొప్పున రాజకీయ ఎన్నికల పన్ను విధించడం ప్రారంభించిందని ట్వీట్టర్ వేదికగా ఆరోపించారు. గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్, స్కాంల వారసత్వంతో స్కాంగ్రెస్‌గా మారిపోయిందని ఎద్దేవా చేశారు. తెలం గాణ ప్రజలు స్కాంగ్రెస్‌ను తిరస్కరిస్తారని స్పష్టం చేశారు.

## దళితబంధులో 30శాతం కమీషన్ దండుకుంటున్న 'కల్వకుంట్ల స్కాంలీ'

### లిక్కర్ అమ్మితే తప్ప పాలన నడవడంలేదని కాగ్ కడిగేసింది

### హైదరాబాద్‌లో మాఫియా సామ్రాజ్యం నడిపిస్తున్న బిఆర్ఎస్

### 'ఎక్స్' వేదికపై టిపిసిసి ఛీఫ్ రేవంత్ ట్వీట్

**హైదరాబాద్, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త:** కెటిఆర్ పక్క రాష్ట్రంపై నీ గాలి మాట లను కాసేపు పక్కన బెట్టి తెలంగాణలో దళితబంధులో 30శాతం కమీషన్ దండుకుంటున్న 'కల్వకుంట్లస్కాంలీ' గురించి చెప్పు అంటూ మంత్రి కెటిఆర్ ట్వీట్‌కు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కౌంటర్ ట్వీట్ 'ఎక్స్' వేదికపై చేశారు. కాంగ్రెస్ ఆరుగ్యారెంటీలను చూసి తండ్రికి చలి జ్వరం పట్టుకుంటే కొడుకేమో పూర్తిగా మతి తప్పినట్టుగా మాట్లాడుతున్నాడు. నిండా అవినీతిలో మునిగి నిద్రలో కూడా కమీషన్ల గురించే కలవరించే కెసిఆర్,కెటిఆర్‌లు కాంగ్రెస్ గురించి మాట్లాడేది? అని ప్రశ్నించారు. లిక్కర్ స్కాంలో మీ చెల్లి రూ.300 కోట్లు వెనుకేసిందని దేశం అంతా చెప్పుకుంటున్నారని ఆ మాటలు కూడా ఎక్స్ వేదికపై కెటిఆర్ ట్వీట్ చేయాలని హితవు చెప్పారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి రాకుండా అడ్డుకోవడం నీవల్లకాదు నీ అయ్య వల్లకాదు. అధికారంలోకి వచ్చాకా తెలంగాణలో ఎన్ని భూములు అమ్ముకున్నారో, ఎన్ని ఎకరాలు రియల్ ఎస్టేట్‌కు కట్టబెట్టింద్రో ఎంత మంది బినామీ బిల్డర్లతో హైదరాబాద్‌లో మాఫి యా సామ్రాజ్యాన్ని బిఆర్ఎస్ నడిపిస్తుందో ఎన్ని లక్షల చదరపు అడుగుల స్థలాలు మీ మాఫియా కబంధ హస్తంలో చిక్కుకున్నాయో అన్ని లెక్కలతో సహా తేలుస్తాం అని ఆయన హెచ్చరించారు. **బిఆర్ఎస్ నుంచి చేరికలు:** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జూబ్లిహిల్స్ నివాసంలో కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండల్ సజ్జకానిపేట గ్రామం, దౌల్తాబాద్ మండలం గోకపసల్వాయి గ్రామానికి చెందిన వందలాది మందికాంగ్రెస్‌లో చేరినారు. రేవంత్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకొని వెళ్ళి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

## వోకల్ ఫర్ లోకల్ పేరుతో స్వదేశీ ప్రాముఖ్యతపై అవగాహన

**హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** వోకల్ ఫర్ లోకల్ పేరుతో దేశ వ్యాప్తంగా స్వదేశీ ప్రాముఖ్యతతో పాటు పలు అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ప్రాంత స్వదేశీ జాగరణ మంచ్ ప్రాంత ప్రచార ప్రముఖ్ కేశవ్ సోనీ తెలిపారు. మాదాపూర్‌లోని సిసిఆర్‌టిలో స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు పాల్గొంటున్నారన్నారు. అక్టోబరు 1, 2 తేదీలలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సెమినార్‌లో స్వావలంబి భారత్ అభియాన్, స్వదేశీ వస్తువుల ఉత్పత్తి, వినియోగం పట్ల అవగాహన కార్యక్రమాల నిర్వహణ, వోకల్ ఫర్ లోకల్ పేరుతో దేశ వ్యాప్తంగా స్వదేశీ ప్రాముఖ్యత, చిరుధాన్యాల వినియోగం, సేంద్రియ వ్యవసాయ ప్రోత్సాహం లాంటి విషయాల పట్ల ప్రజల్లో మారుతున్న అభిప్రాయాలు, సైద్దాంతిక అంశాల పట్ల సవివరణమైన చర్చలతో పాటు ఇతర అనేక అంశాల పట్ల ప్రస్తావన ఉంటుందన్నారు.

## అక్రమాల నివారణకు ఇ మైనింగ్ మొబైల్ యాప్: మంత్రి మహేందర్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** రాష్ట్రంలో గనులు, భూగర్భ వనరుల శాఖలో మరింత పారదర్శకతను పెంచుతూ అక్రమాలకు అడ్డు కట్టవేసేందుకు ఇమైనింగ్ యాప్ దోహదం చేస్తుందని గనులు, భూగర్భ వనరులు, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి డా.పట్నం మహేం దర్‌రెడ్డి అన్నారు. శనివారం సచివాలయంలో సిఎస్ శాంతికుమారి, గనులు శాఖ డిఎం జిపి కాత్యాయని దేవితో కలిసి ఇ మైనింగ్ మొబైల్‌యాప్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ గనులు, భూగర్భ వనరుల శాఖ, హైదరాబాద్‌లోని జాతీయ సమాచార విజ్ఞాన కేంద్రం సంయుక్తంగా మొబైల్‌యాప్‌ను అభివృద్ధి పరిచినట్లు తెలిపారు. ఇమైనింగ్ యాప్‌తో గనులు, ఇటుక, ఇసుక రవాణా జరిగినప్పుడు రవాణ వాహనాలను తనిఖీ చేసి ట్రాన్సిస్ట్ ఫాం, ట్రాన్సిస్టర్ అనుమతులు ఉన్నాయా? లేవా అన్న అంశాలను ఆన్‌లైన్‌లో వెంటనే సిబ్బంది తెలుసుకోవచ్చునన్నారు. అక్రమ రవాణా, అనుమతులు లేకుండా కానీ అనుమతులు ఉన్నప్పటికి నిబంధనలకు విరుద్ధంగా అధిక మోతాదులో రవాణాకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకుని, జరిమానా విధించి ఆ సమాచారాన్ని వాహన యజమానికి ఆన్‌లైన్ పద్దతిలో లింక్ పంపించి వెంటనే జరిమాన వసూలు చేసేందుకు సిబ్బందికి, అదేవిధంగా చెల్లించేందుకు వాహన యజమానికి వెసులుబాటు ఉంటుందన్నారు. డీలర్లు, లీజు హోల్డర్లు ఖనిజ రవాణాలో ఆన్‌లైన్ ద్వారా తమ రవాణా చేసుకునేందుకు శాఖ పరమైన అనుమతుల నిర్ధారణ సైతం తెలుసుకోవచ్చునన్నారు. అదేవిధంగా తనిఖీలు నిర్వహించే గనుల శాఖ ఏడీలు, అసిస్టెంట్ జువాలజిస్టులు, టెక్నిషియన్లు, రాయల్టీ ఇన్స్పెక్టర్లకు వాహనాల తనిఖీ చాలా సులభం అవుతుందన్నారు. ఇ మైనింగ్ మొబైల్ యాప్ ద్వారా అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు వెంటనే తీసుకోవడంతో పాటు పారదర్శకత మరింత పెరుగుతుందన్నారు. ఇసుకతో పాటు ఇటుక, ఖనిజాల అక్రమాల రవాణాలో పారదర్శకతకు ఎంతో తోడ్పడుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి పరిచే దశలో ఉందని మంత్రి వెల్లడించారు.


శనివారం సచివాలయంలో ఇమొబైల్ యాప్‌ను ప్రారంభిస్తున్న మంత్రి మహేందర్ రెడ్డి. చిత్రంలో సిఎస్ శాంతకుమారి, గనులశాఖ డిఎం కాత్యాయని దేవి

## నేటి నుంచి సందర్శనకు లేక్ ఫ్రంట్ పార్కు

### ఉదయం వాకర్స్, ఆ తరువాత ఇతరులకు అనుమతి

### సాగర్ సరసన రూ.26.65కోట్లతో తీర్చిదిద్దిన హెచ్‌ఎండిఎ

**హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** చారిత్రాత్మక జలాశయం హుస్సేన్‌సాగర్ సరసన హైదరాబాద్ మెట్రో పాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ తీర్చిదిద్దిన లేక్ ఫ్రంట్ పార్కు ఆదివారం నుంచి సందర్శలకు అందుబాటులోకి రానుంది. రూ.26.65కోట్ల వ్యయంతో రూపుదిద్దుకున్న లేక్ ఫ్రంట్ పార్కును గత మంగళవారం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ పార్కు నేటి నుంచి సందర్శనకు అనుమతి ఇవ్వనున్నారు. ఉదయం 5గంటల నుంచి రాత్రి 11గంటల వరకు అందుబాటులో ఉండనుంది. ఉదయం 5గంటల నుంచి 9గంటల వరకు వాకర్స్ టైమింగ్‌గా నిర్ణయించారు. నెలకు రూ.100లు చెల్లించాల్సి ఉంటుంది. లేక్ ఫ్రెండ్ పార్కులో రూ.11000 చెల్లించి ప్రత్యేకంగా బర్త్‌డే ఫంక్షన్స్, గెట్ టూ గెదర్ ఫంక్షన్స్, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు వంద మందికి మించకుండా చేసుకునే సదుపాయాన్ని కూడా హెచ్‌ఎండిఏ ఈ పార్కులో కల్పిస్తుంది. లేక్ ఫ్రంట్ పార్కులో కరాచీ బేకరీ అవుట్ లెట్‌తో పాటు మరికొన్ని అవుట్ లెట్స్ సందర్శకుల కోసం ఉదయం 9గంటల నుంచి రాత్రి 11గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

## ఫ్యామిలీ ఫస్ట్..ప్రజలు లాస్ట్, ఇదీ కెటిఆర్ అజెండా

### రూ.1000 కోట్లు కె టాక్స్ వసూలు చేసిన కెటిఆర్

### కాంగ్రెస్ ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శ

**హైదరాబాద్, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త :** ఫ్యామిలీ ఫస్ట్ ప్రజలు లాస్ట్ ఇదీ తెలంగాణ ఐటి శాఖ మంత్రి కెటిఆర్ ఎజెండా అని భువనగిరి ఎంపి, కాంగ్రెస్ స్టార్ కంపైనర్ కొమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించారు. శనివారం ఆయన నివాసంలో విలేఖరులతో మాట్లాడుతూ కర్నాటకలో ఎన్నికల టాక్స్ చదరపు అడుగు రూ.500 వసూలు చేస్తున్నారని కెటిఆర్ చేసిన వివాదస్పద వ్యాఖ్యలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తూ "బిఆర్ఎస్ లూట్, సూట్ సర్కార్" అంటూ వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ 'కె' టాక్స్ వసూలుకు అలవాటు పడిందని ఆరో పించారు.బిఆర్ఎస్ 'కె' టాక్స్ రూ.1000 వసూలు చేశారని ఆరోపించారు. తొమ్మిదేళ్ళుగా ఫేక్ యువరాజు కార్పొరేట్ సంస్థలను దోచుకుంటున్నారని నిం దించారు. మోసగాడైన ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలను వంచిస్తూ దోచుకుం టున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ అకౌంట్‌లో రూ.900 కోట్లు వున్నా యని ఆయన తెలిపారు. మరోవైపు వారి బినామి అకౌంట్స్‌లలో 90వేలకోట్లు జమ చేయబడ్డాయి అని ఆయన వివరించారు. 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అవినీతి పరులను జైలుకు పంపడం ఖాయమని కొమటిరెడ్డి వెంక టరెడ్డి స్పష్టం చేశారు.

## సీనియర్ సహాయకులకు నాయబ్ తహసీల్దార్లుగా పదోన్నతి

### 838 మందికి పదోన్నతి కల్పించేందుకు డీపీసీ ఆమోదం

**హైదరాబాద్, ప్రభాతవార్త :** రెవెన్యూ శాఖలో సీనియర్ సహాయకులకు నాయబ్ తహసీల్దార్లుగా పదోన్నతి లభించింది. 838 కి పదోన్నతి కల్పించడానికి డీపీసీ ఆమోదం తెలిపింది. ఈమేరకు శనివారం తెలంగాణ సచివాలయంలో భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్‌ను ట్రెసా అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్‌లతో కూడిన ప్రతినిధి బృందం కలిసి సీనియర్ అసిస్టెంట్ నుండి నాయబ్ తహసీల్దార్లుగా పదోన్నతులకు సంబంధించి డీపీసీ నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, పదోన్నతి పొందిన నాయబ్ తహసీల్దార్లు ప్రస్తుతం పనిచేస్తున్న జిల్లాల్లోనే అవకాశం కల్పించాలని కోరారు. అలాగే, జూనియర్ అసిస్టెంట్ నుంచి సీనియర్ అసిస్టెంట్ ప్రమోషన్‌లు అలాగే, ఆఫీస్ సబార్డినేట్ నుంచి జూనియర్ అసిస్టెంట్ ప్రమోషన్లు కల్పించాలని కోరగా వెంటనే ప్రమోషన్‌కు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించడానికి అధికారులను నవీన్ మిత్తల్ ఆదేశించడం జరిగింది. అలాగే, కంప్యూటర్ ఆపరేటర్లు, హ్యాండ్ హోల్డింగ్ పర్సన్స్ వేతన బిల్లులు, రెన్యూవల్ గురించి చర్చించడం జరిగింది. అన్నింటికీ మిత్తల్ సానుకూలంగా స్పందించినట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు, నవీన్ మిత్తల్‌కు ట్రెసా కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో ట్రెసా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్‌తో పాటు ఉపాధ్యక్షులు రమేష్, కోశాధికారి వెంకటేశ్వర్ రావు, జాయింట్ సెక్రటరీలు నజీమ్ ఖాన్, వాణిరెడ్డి హైదరాబాద్, నిజామాబాద్, జగిత్యాల జిల్లాల అధ్యక్షులు రామకృష్ణ, రమన్ రెడ్డి, వకీల్ పాల్గొన్నారు.

# మేడారం జాతరకు రూ.75 కోట్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వ హించనున్న మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర నిర్వహణకు 75 కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందాయి. గత ఏడాది కూడా మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం 75 కోట్ల రూపాయలను కేటాయించింది. అలాగే వచ్చే జాతరకు సంబంధించి మేడారంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు, మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఈ మొత్తం అవసరమని జిల్లా యంత్రాంగం ప్రతిపాదించింది.

భక్తులకు తాగు నీరు, పారిశుద్ధ్య కార్యక్రమాల నిమిత్తం అత్యధికంగా 14.74 కోట్ల రూపాయలు, శాంతి భద్రతల పరిరక్షణ, భద్రతా ఏర్పాట్లను మెరుగుపరచేందుకు 10.50 కోట్ల రూపాయలు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగానికి 8.28 కోట్ల రూపాయలు, జిల్లా పంచాయితీ అధికారి 7.85 కోట్ల రూపాయలు, నీటి పారుదల శాఖ 6.11 కోట్ల రూపాయలు, రెవెన్యూ 5.25 కోట్ల రూపాయలు పంచాయితీరాజ్ శాఖ 4.35 కోట్ల రూపాయలు, విద్యుత్ శాఖ నుండి 4 కోట్ల రూపాయలు, రోడ్లు, భవనాల వాఖ నుండి 2.80 కోట్ల రూపాయలు, ఆర్టీసీ 2.25 కోట్ల రూపాయలు, రెవెన్యూ శాఖ 1.50 కోట్ల రూపాయలు, వైద్య, ఆరోగ్య శాఖ 1 కోటి రూపాయలు, సమాచార, పౌరసంబంధాల శాఖ 50 లక్షల రూపాయలు, పర్యాటక శాఖ 50 లక్షల రూపాయలు, పశు సంవర్ధక శాఖ 30 లక్షల రూపాయలు, మత్స్య శాఖ 24 లక్షల రూపాయలు, ఐసిడిఎస్ 23 లక్షల రూపాయలు, అగ్నిమాపక శాఖ 20 లక్షల రూపాయలు, అటవీ శాఖ 20 లక్షల రూపాయలు, ఎక్సైజ్ శాఖ 20 లక్షల రూపాయలను ప్రతిపాదించాయి.

## రూ.37.34 కోట్ల సిజిఎఫ్ నిధులతో కొత్తగా 130 ఆలయాల నిర్మాణం

### సమీక్షలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

**హైదరాబాద్, ప్రభాతవార్త :** రాష్ట్రంలో దేవాలయాల పునరుద్దరణ, అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని దేవాదాయ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో గుడి లేని ఊరు ఉండకూడదని ప్రజల్లో భక్తి భావాలు పెంపొందించేందుకు ప్రతీ ఊరిలో గుడి నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. శనివారం తెలంగాణ సచివాలయంలో మంత్రి అధ్యక్షతన సిజిఎఫ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిజిఎఫ్ నిధులతో ఆలయాల పునర్నిర్మాణం, అభివృద్ధికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ స్వరాష్ట్రంలో 2378 దేవాలయాల నిర్మాణానికి సుమారు రూ.598 కోట్లు మంజూరు చేశామన్నారు. ఇప్పటివరకు రూ.225 కోట్ల వ్యయంతో పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. వీటికి అదనంగా రూ.37.34 కోట్ల వ్యయంతో మరో 130 ఆలయాలు నిర్మించేలా సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సిజిఎఫ్ నిధులతో చేపట్టిన ఆలయాల పునర్నిర్మాణ, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, అదనపు కమిషనర్ కృష్ణవేణి, చీఫ్ ఇంజనీర్ సీతారాములు, మల్లికార్జున రెడ్డి, ఇతర అధికారులు, సీజీఎఫ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఐసెట్‌లో సీటు పొందిన వారు 6 వరకు కాలేజీల్లో చేరవచ్చు

### తుది విడతలో 25,733 సీట్ల కేటాయింపు

### 96 కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు

### సాంకేతిక విద్య శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో చేరడానికి నిర్వహించే ఐసెట్-2023 కౌన్సెలింగ్‌కు సంబంధించిన తుది విడత సీట్ల కేటా యింపును సెప్టెంబర్ 26న చేశారు. తుది విడతలో సీటు పొందిన విద్యా ర్థులు కాలేజీల్లో చేరడానికి అక్టోబర్ 6 వరకు గడువును పొడిగించారు. వాస్తవంగా సీటు పొందిన విద్యార్థులు కాలేజీల్లో చేరడానికి సెప్టెంబర్ 30 వరకు గడువు ఉండగా.. దానిని కాస్త అక్టోబర్ 6 వరకు పెంచారు. ఐసెట్ కౌన్సెలింగ్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 23,994 సీట్లను మొదటి విడతలో కేటాయించారు. తుది విడత సీట్ల కేటాయింపు పూర్తయ్యే సరికి 25,733 సీట్ల కేటాయింపు చేశారు. 27,803 సీట్లకు గానూ 25,773 సీట్ల కేటా యింపు జరగగా మరో 2070 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఐసెట్-2023లో 61,092 మంది అర్హత సాధించగా వారిలో 34,985 మంది సర్టిఫికెట్లన వెరిఫికేషన్‌కు హాజరయ్యారని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన వారిలో తుది విడతలో 19,831 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. రాష్ట్రంలో 258 కాలేజీల్లో మొత్తం ఎంబీఏ, కోర్సుల్లో 24,487 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో 22,422 సీట్లు కేటాయించగా మరో 2065 సీట్లు ఖాళీగా ఉన్నాయి. 52 కాలేజీల్లో 3316 ఎంసీఏ సీట్లు ఉండగా వాటిలో 3311 సీట్లను కేటాయించారు. మరో 5 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లు 27,803 సీట్లలో 25,733 సీట్లను కేటాయించారు. మరో 2070 సీట్లు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలోని 96 కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయించారు.

# స్కూల్ అసిస్టెంట్ల బదలీలకు నేడు ఎడిట్ ఆప్షన్


### అర్ధరాత్రితో ముగిసిన వెబ ఆప్షన్ల ప్రక్రియ: పాఠశాల విద్యాశాఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ) బదలీలకు సంబంధించిన వెబ్ ఆప్షన్ల ప్రక్రియ శనివారం అర్ధరాత్రితో ముగిసింది. నేడు వారికి ఎడిట్ ఆప్షన్లకు అవకాశం కల్పించనున్నారు. వాస్తవంగా ఎస్ఏల బదలీలకు సంబంధించిన వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి సెప్టెంబర్ 28, 29 తేదిల్లో అకాశం కల్పించినప్పటికీ.. 28వ తేదిన ప్రారంభం కావల్సిన వెబ్ ఆప్షన్ల ప్రక్రియ సాంకేతిక కారణాలతో ప్రారంభం కాకపోవడంతో.. సెప్టెంబర్ 29 మధ్యాహ్నం నుంచి ప్రారంభించారు. సెప్టెంబర్ 30 అర్ధరాత్రి వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. నేడు(అక్టోబర్ 1, ఆదివారం) బదలీలకు సంబంధించి ఎస్ఏలు ఇచ్చిన వెబ్ ఆప్షన్లకు ఎడిట్ ఆప్షన్‌కు అవకాశమిచ్చినట్టు పాఠశాల విద్య శాఖ అధికారులు ప్రకటించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని స్కూల్ అసిస్టెంట్లు... అలాగే మల్టీజోన్-1లోని 19 జిల్లాల్లోని లోకల్‌బాడీ పాఠశాలల్లోని స్కూల్ అసిస్టెంట్లు బదలీలకు అర్హులని అధికారులు ప్రకటించారు.

## సికిందరాబాద్ స్టేషన్‌లో ఐదేళ్ల బాలుడు కిడ్నాప్

### కేసును ఛేదించిన పోలీసులు


**హైదరాబాద్ (కంటోన్మెంట్), సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** ఐదేళ్ల బాలుడు కిడ్నాప్‌కు గురైన సంఘటన సికింద్రాబాద్ జి.ఆర్.పి.ఎఫ్. రైల్వే స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం రాయలపురం గ్రామానికి చెందిన మంగలి దుర్గేశ్, తన 5 యేండ్ల కుమారుడు శివసాయి (చెవిటి,ముగ) తిరుపతికి వెళ్లి ఈ నెల 28న తిరుగు ప్రయాణమై 29న ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు. అలసిపోయి ఉండడంతో రైల్వే స్టేషన్‌లోనే ఉండిపోయాడు. సాయంత్రం ఫ్లాట్ ఫారం నెం 1 వద్ద తన వెంటతెచ్చుకున్న బ్యాగ్‌తో పాటు కుమారుడిని అక్కడ ఉంచి వాష్ రూమ్‌కు వెళ్ళాడు. కొంత సేపటికి వచ్చి చూడగా బాలుడు కనిపించలేదు. వెంటనే జి.ఆర్.పి.ఎఫ్.పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీసీ కెమెరాలను పరిశీలించగా గుర్తుతెలియని దంపతులు తీసుకెళ్లి నట్లు అనుమానించారు. బాలుడిని కిడ్నాప్ చేసిన వ్యక్తి మహా రాష్ట్రకు చెందిన విక్రమ్, విజయవాడకు చెందిన రెహనాలు సహజీవనం చేస్తున్నారు. వీరు శివసాయిని మాదాపూర్ తీసుకెళ్లి చెత్త పొదల్లో దాచారు. అయితే దుర్గేశ్ బ్యాగ్‌లో అతని సెల్‌ఫోన్ ఉండడం వల్ల సైబర్ టవర్స్ ఆధారంతో మాదా పూర్‌లో ఉన్నట్లు గుర్తించారు. దుర్గేశ్ బ్యాగ్‌లోఉన్న సెల్‌ను ఓ ఆటోడ్రైవర్‌కు విక్రయించడానికి ప్రయత్నించగా అనుమానం వచ్చి ఆటో డ్రైవర్ మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మాదాపూర్ బ్రిడ్జి వద్ద 5 యేండ్ల బాలుడు స్పృహతప్పిపోయి బ్రిడ్జికింద పడి ఉన్న బాలుడిని పోలీసులు పట్టుకొని గాంధీ ఆసు పత్రిలో చేర్పించారు. ఐదు యేండ్ల బాలుడిని కిడ్నాప్ చేసిన విక్రమ్ రెహ నాలను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కిడ్నాప్‌కు గురైన బాలుడు గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.


ప్రసంగిస్తున్న బహుజన ముక్తి పార్టీ (బిఎంపి) జాతీయ అధ్యక్షుడు ప్రవేంద్ర ప్రతాప్ సింగ్

## ఇవిఎంల ద్వారా ఎన్నికల నిర్వహణను రద్దు చేయాలి: ప్రవేంద్ర ప్రతాప్ సింగ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** దేశంలో ఈవీఎంల ద్వారాఎన్నికలు నిర్వహించే సంప్రదాయాన్ని రద్దు చేయాలని బహుజన ముక్తి పార్టీ (బిఎంపి) జాతీయ అధ్యక్షుడు ప్రవేంద్ర ప్రతాప్ సింగ్ డిమాండ్ చేశారు. ఇదే అంశాన్ని జాతీయ స్థాయిలో పెద్దఎత్తున ఆందోళన చేయబోతున్నామని, ఇందులో భాగంగా నవంబరు 26న ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయాన్ని ముట్టడించబోతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈవీఎంల ద్వారా ఎన్నికల నిర్వహించడం శ్రామిక కులాల ప్రజల ఓటు హక్కును నిర్వీర్యం చేయడమేనని, ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆంసోల్ లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రవేంద్ర ప్రతాప్‌సింగ్ మాట్లాడుతూ ఇటీవల పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రవేశపెట్టి మహిళా బిల్లు కేవలం అగ్రవర్ణాల ప్రయోజనాల కోసమే ప్రవేశపెట్టారే తప్ప ఇది బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీల ప్రమోజనాల కోసం మాత్రం కాదన్నారు. ఆంసోల్ లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేస్తామన్నారు. పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు దాస్‌రామ్‌నాయక్, భారత ముక్తి మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు వలిగి ప్రభాకర్, రాష్ట్రీయ మూలనివాసి సంఘ్ రాష్ట్ర కన్వీనర్, న్యాయవాది వి.మాధవకృష్ణారెడ్డి,నరేంద్ర పవార్ తదితరులు పాల్గొన్నారు.

# రామ్‌చరణ్ సరసన బాలీవుడ్ యంగ్ బ్యూటీ!



మెగాస్టార్ రామ్‌చరణ్ ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో గేమ్ చేంజర్ మూవీ చేస్తున్నారు. దిల్ రాజు నిర్మిస్తున్నారు. ఈ మూవీ లో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుండా, వచ్చే ఏడాది ఆడియెన్స్ ముందుకు తీసుకురావటానికి సన్నాహాలు చేస్తున్నారు.. ఈ మూవీ అనంతరం బుచ్చిబాబు సానతో తన తదుపరి చిత్రాన్ని రామ్ చేయబోతున్నారు. ఆయన కెరీర్‌లో 16వ మూవీగా ఈచిత్రం రూపొందుతోంది. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ కలిసి వృద్ధి సినిమాస్ ప్రొడక్షన్ నెం1గా వెంకట సతీష్ కిలారు భారీగా నిర్మించనున్నారు. ఈచిత్రం భారీ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని తెలిసింది. ఈ మూవీలో హీరోయిన్‌గా యువనటి రాష తడానిని తీసుకోనున్నారు అదేది తాజాగా టాలీవుడ్ టాక్‌గా ఉంది.. రాషపై ఫొటో షూట్ కూడ నిర్వహించారని తెలిసింది.. అయితే ఈమూవీలో నటిస్తుందా లేదా అనేది మేకర్స్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు..రాష తడాని బాలీవుడ్ సీనియర్ నటి రవీనాటండాన్ కుమార్తె.. త్వరలో సెట్స్ మీదకు వెళ్లనున్న ఈమూవీకి ఏఆర్ రెహమాన్ సంగీతం అందించబోతున్నారు.

# మంచు విష్ణు 'కన్నప్ప'లో మోహన్‌లాల్

డైనమిక్ హీరో మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టు కన్నప్ప తెలిసిందే.. ఈసినిమా గురించి వస్తున్న అప్‌డేట్స్ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి.. రోజురోజుకీ ఈసినిమాపై అంచనాలు పెరిగిపోతున్నాయి. పాన్‌ఇండియా సినిమాగా కన్నప్పను మంచు విష్ణు తీర్చిదిద్దుతున్నారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై విష్ణు మంచు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మహాభారత్ సిరీస్ ఫేమ్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు.. మంచు విష్ణు ఈసినిమాను భారీస్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. హై టెక్నికల్ వాల్యూస్‌తో కన్నప్ప సినిమా రాబోతోంది.. ఈమూవీలో ప్రభాస్ కూడ ఓ ముఖ్యపాత్రను పోషించబోతున్న సంగతి తెలిసిందే.. తాజాగా మరో



స్టార్ హీరో ఈసినిమాలోకి వచ్చారు. మాలీవుడ్ సూపర్‌స్టార్, కంప్లీట్ యాక్టర్ మోహన్‌లాల్ సైతం కన్నప్పలో ముఖ్యపాత్రలో నటిస్తున్నారు.. ఈమేరకు మంచు విష్ణు రీసెంట్‌గా మోహన్‌లాల్‌ను కలిశారు.. ఈమేరకు వీరిద్దరూ కలిసి దిగిన ఫొటోలు నెట్టింట్లో చక్కర్లు కొడుతున్నాయి... ప్రస్తుతం కన్నప్ప టీం న్యూజిలాండ్‌లో ఉంది.. పరుచూరి గోపాలకృష్ణ, విజయేంద్రప్రసాద్, తోటపల్లి సాయినాథ్, తోట ప్రసాద్, నాగేశ్వరరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి ఇలా అందరూ కలిసి ఈస్క్రిప్టును అద్భుతంగా మలిచినట్టు మంచు విష్ణు తెలిపారు. ముమ్ముందు మరిన్ని అప్‌డేట్స్‌తో కన్నప్ప మీద అంచనాలు పెంచబోతున్నారు.

# 'రాక్షస కావ్యం' రిలీజ్ డేట్

అక్టోబర్ 6న రిలీజ్ కావాల్సిన రాక్షస కావ్యం సినిమా మరో వారం పాటు ఆలస్యంగా అక్టోబర్ 13న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ప్రేక్షకులకు సిల్వర్‌స్క్రీన్‌మీద సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేందుకు పోస్ట్‌ప్రొడక్షన్‌లో మరింత క్వాలిటీ కోసం వారం రోజులు రాక్షస కావ్యం మూవీ రిలీజ్ డేట్‌ను అక్టోబర్ 13న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నామని మేకర్స్ తెలిపారు. అభయ్ నవీన్, అన్వేష్ మైఖేల్, పవన్ రమేష్, దయానంద్‌రెడ్డి, కుశాలిని, రోహిణీ ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు.. ఈచిత్రాన్ని గరుడ ప్రొడక్షన్స్, పింగో పిక్చర్స్, సినీవ్యాలీ మూవీస్ బ్యానర్లలో



దాముడెడ్డి, శింగనమల కల్యాణ్ నిర్మిస్తున్నారు. నవీన్‌రెడ్డి, వసుంధరదేవి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఉమేష్ చిక్కు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.. రాక్షస కావ్యం చిత్రాన్ని దర్శకుడు శ్రీమాన్ కీర్తి రూపొందించారు. రా అండ్ రస్టిక్ మూవీగా ఇది ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ తెచ్చుకుంది.. ఈసినిమా నుంచి రిలీజ్ చేసిన ట్రైలర్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. అమ్మ పాట విలన్స్ అంథెమ్ పాటలు ఇన్‌స్టెంట్ హిట్ అయ్యాయి.. ట్రైలర్ రిలీజ్ చేసిన ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఈసినిమా ఇవాల్టి ట్రెండ్కుఉ కావాల్సిన సినిమా అంటూ అభినందనలు తెలిపారు. ఈ అంచనాలన్నీ అక్టోబర్ 13న థియేటర్లలో రీచ్ అవుతాయని మూవీ టీమ్ నమ్మకంతో చెబుతున్నారు.

# సస్పెన్స్ థ్రిల్లర్‌గా 'అన్వేషి'

విజయ్ చరణ్ దాట్ల, సిమ్రాన్ గుప్తా, అనన్య నాగళ్ల హీరోహీరోయిన్లుగా రూపొందుతున్నచిత్రం అన్వేషి.. అరుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై విజె ఖన్నా దర్శకత్వంలో టి.గణపతిరెడ్డి నిర్మిస్తున్నారు. ఈమూవీని ప్రపంచ వ్యాప్తంగా నవంబర్ 10న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది.. ఈసందర్భంగా నిర్మాత గణపతిరెడ్డి మాట్లాడారు. నిర్మాతగా అన్వేషి తనకు తొలిచిత్రమన్నారు. మా డైరెక్టర్ మంచి కథ,స్క్రీన్‌ప్లేతో మంచి సినిమా చేశారన్నారు. షూటింగ్ పూర్తయిందని తెలిపారు. నవంబర్ 10న విడుదల చేస్తున్నామని వివరించార. హీరో విజయ్, హీరోయ్ స్రిమాన్ అద్భుతంగా నటించారని తెలిపారు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చిందన్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. త్వరలోనే సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేస్తామన్నారు. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. దర్శకుడు విజె ఖన్నా మాట్లాడుతూ, మా అన్వేషి సినిమా కథపై పూర్తి నమ్మకంతో ఉన్నామని, ఈ అవకాశం ఇచ్చిన నిర్మాతగారికి థాంక్స్ అన్నారు. అలాగే సహనిర్మాతలు అందరూ తనకెంతో సపోర్ట్‌గా నిలిచారన్నారు. హీరో విజయ్, సిమ్రాన్ గుప్తా చక్కగా నటించారని చెప్పారు. అనన్య నాగళ్ల



ఈసినిమాలో కీ పాత్రో నటించారని, ఆమె చుట్టూనే కథ ఉంటుందన్నారు. నవంబర్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నామని, అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు.



న్యూ ఫొటో షూట్ అనన్య నాగళ్ల

నైట్రో స్టార్ సుధీర్‌బాబు, యాక్టర్ ఫిల్మ్‌మేకర్ హర్షవర్ధన్ దర్శకత్వంలో చేస్తున్న యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ మామ మశ్చీంద్ర.. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పిపై నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు నిర్మించారు. ఈచిత్రం టీజర్, ట్రైలర్‌తో పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది.. తెలుగు, హిందీ భాషల్లో రూపొందిన ఈచిత్రాన్ని సృష్టి సెల్యులాయిడ్ సోనాలి నారందగ్, సృష్టిసమర్పిస్తున్నారు. అక్టోబర్ 6న విడుదల కానున్న నేపథ్యంలో హీరోయిన్‌గా నటించిన ఈషారెబ్బా మీడియాతో మాట్లాడారు.

# సర్‌ప్రైజ్ చేస్తుంది



**ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

హర్షవర్ధన్ గారి అమృతం షో నాకు చాలా ఇష్టం.. అలాగే గుండెజారి గల్లంతయ్యింది.. మనం చిత్రాల్లో ఆయన రైటింగ్ నాకుచాలా నచ్చు తుంది.. ఈచిత్రం కోసం ప్రొడక్షన్ టీం నుంచి సంప్రదించారు. హర్షవర్ధన్ గారు డైరెక్టర్‌గా చేస్తున్నారని తెలిసి చాలా ఆనందంగా అన్పించింది.. అయితే ఇందులో విశాలాక్షి పాత్రకే నేను అయితే బావుంటుందని సుధీర్‌బాబుగారు నాపేరు సజెస్ట్‌చేశారని తెలిసి చాలా ఆనందం అన్పించింది

**ఈ కథ విన్నపుడు ఏం అన్పించింది?**

హర్షవర్ధన్‌గారు కథ చెప్పిన పుడు చాలా ఎక్స యిటెడ్‌గా అన్పించింది. చాలా మలు పులు, ఎంటర్‌టైన్‌మెంట్ ఉన్న కథ ఇది.. అవుట్‌పుట్ చూసిన తర్వాత ఎక్సయిట్‌మెంట్ ఇంకా పెరిగింది.. ఆయన చెపిపంది చాలా క్లియర్‌గా క్లారిటీతో తీశారు.కామెడీ, ఎమోషన్స్ ఫన్.. అన్నీ ప్రేక్షకులు కచ్చితగా ఎంజాయ్ చేస్తారు.

**రైటర్ డైరెక్టర్ కావటం వలన పాత్రలను ఇంకా వివరంగా రాసుకునే అవకాశం ఉందా?**

ఉంటుంది.. ఇందులో ప్రతిపాత్రకు ఒక ప్రాముఖ్యత ఉంటుంది. ఒక బ్యాక్ స్టోరీ ఉంటుంది. ప్రతి పాత్రకు లేయర్స్ ఉన్నాయి. సుధీర్‌బాబుగారు ట్రిపుల్ రోల్ చేస్తున్నారు. ఆయన లుక్స్‌తోపాటు డైలాగులు కూడ డిఫరెంట్‌గా ఉంటాయి.

**ఇందులో సర్‌ప్రైజ్ చేసే ఎలిమెంట్స్ ఏముంటాయి?**

ఇందులో ప్రతి పది నిముషాలకు ఒక సర్‌ప్రైజ్ ఎలిమెంట్ ఉంటుంది.. చాలా ట్విస్ట్ అండ్ టర్న్లు ఉంటాయి.

**ఇందులో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో నా పాత్ర వైరల్ విశాలక్షి తను టిక్‌టాక్ వీడియోలు చేస్తుంది.. ఇలాంటి పాత్ర చేయటం నాకు కొత్తగా ఉంటుంది.. ఇందులో కొన్ని వైలర్‌గా ఉండే వీడియోస్ చేశాను.. నా పాత్ర చాలా హైపర్‌గా ఉంటుంది..

**ఇందులో సుధీర్‌బాబు ఒక గెటప్‌లో బాయ్‌ఫ్రెండ్‌గా, మరో గెటప్‌లోఫాదర్‌గా కన్పించటం ఎలా అన్పించింది?**

సుధీర్‌బాబుగారు ఇందులో చాలా కొత్తగా కన్పిస్తారు. దుర్గా గెటప్ సెట్స్‌లోకి వచ్చినపుడు అసలు గుర్తుపట్టలేకపోయాను.. ఆయన సుధీర్‌బాబు అని తెలిసి ఆశ్చర్యపోయాను.. సినిమా చూస్తున్నపుడు కూడ ప్రేక్షకులకు ఆ సర్‌ప్రైజ్ ఉంటుంది.. సుధీర్‌బాబుగారు చాలా అద్భుతంగా నటించారు.

**హర్షవర్ధన్ డైరెక్షన్‌లో చేయటం ఎలా అన్పించింది?**

డైరెక్టర్‌గారు సెట్స్‌లో చాలా కూల్‌గా ఉంటారు. ఏదైనా సీన్ బావొచ్చిందంటే చాలా ఎక్సయిట్ అవుతారు.. బావుందని చెబుతారు.. తనకి ఇలాంటి ఎక్స్‌ప్రెషన్ కావాలని చాలా కూల్‌గా వివరిస్తారు.. ఈ కథని చాలా క్లారిటీగా అద్భుతంగా తీశారు.

**మీ కెరీర్ పట్ల సంతృప్తిగా ఉన్నారా?**

ఈ జర్నీలో కొన్ని మంచి పాత్రలు సినిమాలు చేశాను.. అరవింద సమేత చాలా పేరు తెచ్చింది. అలాగే దయ వెబ్‌సిరీస్‌లోకూడ మంచి రోల్ చేశాను.. దీనికి చాలా మంచి స్పందన వచ్చింది.. మరిన్ని మంచి పాత్రలు చేయాలని ఉంది.. కరోనా తర్వాత ఆరు సినిమాలు , ఇటు వెబ్‌సిరీస్‌లు రెండూ చేసుకునే ఆప్షన్ ఓపెన్ అయ్యింది..

**తదుపరి ప్రాజెక్టుల గురించి?**

తమిళంలో విక్రమ్ ప్రభుతో ఓ ప్రాజెక్టులో చేస్తున్నాను. తెలుగులో మరో మూవీ స్టార్ట్ అవుతుంది.

# 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఇంటెన్స్ షూటింగ్ కంప్లీట్


పవన్‌కళ్యాణ్, హరీష్‌శంకర్ క్రేజీ కాంబినేషన్‌లో పవర్ ప్యాక్డ్ మాసీవ్ యాక్షనర్ ఉస్తాద్ భగత్ సింగ్.. పవర్‌స్టార్ పవర్‌ఫుల్ పెర్ఫామెన్స్‌తో యాక్షన్ ప్యాక్డ్ షెడ్యూల్‌ను పూర్తిచేసుకుంది. రానున్న రోజుల్లో ఎక్సయిటింగ్ అప్‌డేట్స్‌తో వస్తామని మేకర్స్ తెలిపారు. వర్క్ జరుగుతున్న తీరుతో యూనిట్ ఆనందం వ్యక్తంచేస్తోంది. గబ్బర్‌సింగ్ లాంటి సెన్సేషనల్ హిట్ తర్వాత పవన్



కల్యాణ్, హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రమిది.. ఈసినిమా గ్లింప్స్‌కు అన్నివైపుల నుంచి మంచి స్పందన వస్తోంది. ముఖ్యంగా పవన్‌కళ్యాణ్ మళ్లీ పోలీసుగా అలరించబోతున్నారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీమూవీ మేకర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.. నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ నిర్మిస్తున్న ఈభారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌లో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# 'మేడమ్ చీఫ్ మినిస్టర్' ప్రారంభం

ఎస్ఆర్‌పి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తొలి చిత్రంగా రూపొందుతున్న చిత్రం మేడమ్ చీఫ్‌మినిస్టర్. శనివారం హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్‌లో పూజా కార్యక్రమాలతో మొదలైంది.. డాక్టర్ సూర్య రేవతి మెట్టకూరు కథానాయికగా నటిస్తూ స్వీయ దర్శకనిర్మాణంలో ఈచిత్రం తెరకెక్కుతోంది.. పూజా కార్యక్రమాల అనంతరం తొలిసన్నివేశానికి రేవతి క్లాప్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మంత్రి పట్నం మహీందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రేవతిగారి మాటల్ని పట్టి చూస్తే సొసైటీకి సంబంధించిన చిత్రంగా అన్పించిందన్నారు. 5 భాషల్లో రూపొందుతున్న ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. నటి, దర్శక, నిర్మాత రేవతి మాట్లాడుతూ, బాగా చదువుకోవాలనే తపనలో అమెరికా వెళ్లి.. సక్సెస్‌ఫుల్‌గా చదువు పూర్తిచేశానని అన్నారు. ఎగ్జిక్యూటివ్



ఎంబిఏ చేశానని తెలిపారు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో డాక్టరేట్ చేశానని పరిచయంచేసుకున్నారు. దేశం కోసం ఏంచేయాలని అనుకుంటున్న తరుణంలో చాలా ఆలోచలునాన్నయని, ఓ గ్రామాన్ని దత్తత తీసుకున్నానని అన్నారు. అక్కడ ప్రభుత్వం పాఠశాలను కార్పొరేట్‌తో సమానంగా అభివృద్ధి చేశానని తెలిపారు. ఇప్పటికి 5 గ్రామాలను దత్తత తీసుకున్నట్టు తెలిపారు. ఏడేళ్లుగా నా సేవలకు గుర్తింపుగా రాష్ట్రపతి నుంచి అవార్డు వచ్చిందన్నారు. ప్రస్తుత పరిస్థితులను చూసి ఓ సినిమా ద్వారా ఆ పరిస్థితులను చెప్పాలనిపించి సినిమా చేయటం జరిగిందన్నారు.. అందుకే మేడమ్ చీఫ్‌మినిస్టర్‌ను ప్రారంభించినట్టు తెలిపారు. కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఈచిత్రం ఉంటుందన్నారు. యువతకు బాగా కనెక్ట్ అవుతుందనానరు. ఇది పొలిటికల్ డ్రామా కాదని, పబ్లిక్ మూవీ అన్నారు. ప్రపంచలో ఇండియా గొప్పదని చెప్పాలి.. అదే నా గోల్ అన్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు. సుహాస్‌మీరా, ఎస్‌బిరామ్ తదితరులు పాల్గొన్నారు.

**నవీన్ చంద్ర, స్వాతిరెడ్డి ప్రధానపాత్రల్లో నటిస్తున్న మంత్ ఆఫ్ మధు.. విమర్శకుల ప్రశంసలు పొందిన భానుమతి అండ్ రామకృష్ణ చిత్రానిన అందించిన దర్శకుడు శ్రీకాంత్ నాగోతి ఈచిత్రానికి రచన, దర్శకత్వం వహించారు. యశ్వంత్ ములుకుట్ల క్రిషివ్ ప్రొడక్షన్స్, హ్యాండ్ పిక్డ్ స్టోరీస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. సుమంత్ దామ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. రఘువర్మ పేరూరిఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, ట్రైలర్ మంచి స్పందన రాబట్టాయి. ఈచిత్రం అక్టోబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో నిర్మాత యశ్వంత్ మీడియాతో ముచ్చటించారు. ఆయన మాటల్లోనే..**

# 'మంత్ ఆఫ్ మధు' గొప్ప అనుభూతిని అందిస్తుంది...

మంత్ ఆఫ్ మధు ఒక లైఫ్ డ్రామా. ప్రతి ఒక్కరి లైఫ్‌లో హనీమూన్ పీరియడ్ ఉంటుంది.. ఆది బ్యూటిఫుల్‌గా ఉంటుంది.. అయితేఅది లైఫ్‌లాంగ్ ఉండాలని లేదు.. దీంతోపాటు ఎత్తుపల్లాలు ఉంటాయనేది వాస్తవం.. ఈ వాస్తవాన్ని చూపించే ప్రయత్నం చేసిన చిత్రమిది..థియేటర్ గొప్ప ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా.. దాదాపు అన్ని లైవ్ లొకేషన్స్‌తోపాటు సింక్ సౌండ్‌తో షూట్ చేశాం.. ఆలా ఎఫర్ట్ పెట్టాం. అచ్చు రాజమణి అద్భుతమైన సంగీతం అందించారు. ఆడియెన్స్‌కు మంచి డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది.. ముఖ్యంగా ఈసినిమా స్క్రీన్‌ప్లే చాలా కీలకంగా ఉంటుంది.. రవికాంత్‌గారు అద్భుతంగా చేశారు. దర్శకుడు శ్రీకాంత్, హర్ష ఇలా మా టీం అంతా దాదాపు రెగ్యులర్‌గా కలిసే క్లోజ్ ఫ్రెండ స్.. నవీన్‌గారికి ఈ కథ చెప్పినపుడు ఆయనకు చలా నచ్చింది.. ఈ కథకి సరిపోయే మంచి పెర్ఫార్మర్ తను.. తర్వాత స్వాతిగారు ప్రాజెక్టులోకి వచ్చారు. ఇద్దరుబెస్ట్ పెర్ఫామెన్స్ చేరిన తర్వాత ప్రాజెక్టు మరింత ఎక్సయిటెడ్‌గా అన్పించింది.. మంచి కంటెంట్ ఇవ్వటంపై మా దృష్టి ఉంటుంది.. కథ నుంచి ప్రతి విషయంపై జాగ్రత్త తీసుకుంటాం.. సినిమాకు సంబంధించిన ప్రతి ప్రాసెస్‌ను ఎంజాయ్ చేస్తాను.. సినిమాను త్వరగా చేసేయటం కంటే మంచి కంటెంట్ ప్రొడ్యూస్ చేసే జర్నీని చాలా ఆస్వాదిస్తాను.



మధు పాత్రను శ్రియాని తీసుకోవటం అమెరికా నుంచి వచ్చిన అమ్మాయి కావాలి.. అదే సమయంలో నటన వచ్చిఉండాలి.. అలా శ్రేయాని తీసుకోవటం జరిగింది.. ఈ పాత్రను తను చాలా అద్భుతంగా చేసింది.. అక్టోబర్ 6న సినిమాలు ఎక్కువ ఉన్నప్పటికీ థియేటర్స్ సమస్య లేదు. సినిమాలు నాలుగున్నా మన ఆడియెన్స్ ఎవరు అనేది ఎంపిక చేసుకోవటం చాలా ముఖ్యం. మా ఆడియెన్స్‌ని ఎంపిక చేసుకున్నాం.. మా జోనర్ చాలా డిఫరెంట్. ట్రైలర్ విడుదలైన తర్వాత మరింత బజ్ పెరగటం ఆనందంగా ఉంది. బిజినెస్ పరంగా చాలా హ్యాపీగా ఉన్నాం. తర్వాతి ప్రాజెక్టుల విషయానికొస్తే కొన్ని ఆలోచనలు ఉన్నాయి. .అయితే మాదృష్టి 'మంత్ ఆఫ్ మధు'పైనే ఉంది.

## వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు ఆదాయం రూ.25 లక్షలు

### ఈవో సత్యనారాయణ రాజు

**ఆత్రేయపురం, సెప్టెంబర్ 30( ప్రభాత వార్త )**



కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు.ఒక్కరోజు స్వామివారికి 25 లక్షల 61 వేలకు పైగా ఆదాయం లభించినట్లు, స్వామివారిని ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణ చంద్ర ప్రసాద్ దంపతులు, తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్త మేక శేషుబాబు దంపతులు కుటుంబ సభ్యులు స్వామి వారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. వీరికి ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామిని దర్శించిన అనంతరం స్వామి వారి ఫోటో ఆశీస్సులు తీర్థప్రసాదాలు అందజేశారు. తెల్లవారుజామున జరిగిన తొలి హారతిలో వైయస్సార్సీపీ నేత మేడపాటి శ్రీనివాసరెడ్డి దంపతులు పాల్గొన్నారు. తెల్లవారుజాము నుంచి భక్తులు వివిధ మార్గాల ద్వారా కాలినడకన సైతం వాడపల్లికి చేరుకొని గౌతమి గోదావరి నదిలో స్నానాలు ఆచరించి క్యూలైన్లో నిలబడి స్వామిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఆలయ పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, సిబ్బంది నారాయణ, రామానుజన్, ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, రెడ్డి చంటి రవిదేవి, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం భాను, రొట్టె రాజేశ్వరి రాజబాబు, కే శారదాంబ శ్రీనివాస్, ఏపుగంటి కనకారావు, శనగల సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్య సాయి, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొని సహాయ సహకారాలు అందించారు.



## పితృదేవతల చిత్రాలు ఆవిష్కరణ.

**అమలాపురం,సెప్టెంబరు30,ప్రభాతవార్త.**



షోడశరాత్రి పితృదేవతా పూజామహోత్సవాలలో భాగంగా శ్రీ గౌతమ మహర్షి అక్షయపాత్ర రూపొం దించిన దేవతాగణ ములైన పితృదేవతల చిత్రాలను ఆవిష్కరిం చారు. మానవజాతి, సమస్త జీవరాశి సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో విద్యుత్ నగర్లో గల ఆదిశేష నిలయము నందు ఈపూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సలాది సాయిరాం మాట్లాడుతూ సృష్టి నిర్మాణంలో భాగమై, జగత్కళ్యాణం కోసం ఈశ్వరునిచే నియమించబడి,ఊర్ధ్వలోకంలో ఉండే పితృదేవతలు ఏడు దేవతాగణాలన్నారు.వైరాజులు, అగ్నిష్వాత్తులు,బర్హిషదులు వీరికి ఆకారం ఉండదని,హవిష్మంతులు, ఆజ్యపులు,సోమపులు, అంగిరసులు అనే నాలుగు గణాలకు ఆకారం ఉంటుందిని వివరించారు.కార్యక్రమానికి లింగోలు విస్సు రూ16 వేలు, సలాది సాయిరాం రూ6వేలు, అరెగెల వెంకట నాగేశ్వరరావు రూ4 వేలు,బలభద్రుని సత్యన్నారాయణ (చిన్నా) రూపొందించినవారు5 వేల రూపాయలు విరాళం అందించారు.

## ఆలస్యమైనా అంతిమంగా న్యాయమే గెలుస్తుంది

**-చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ చేపట్టిన మోతమోగిద్దాం నారా భువనేశ్వరి, బ్రాహ్మణి**

**-బ్రాహ్మణి మోతమోగిద్దాం పిలుపు..జగన్ ప్రభుత్వం బద్దలుకు మలుపు..**

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):**

ఆలస్యం అయినా అంతిమంగా న్యాయమే గెలుస్తుందని నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి అన్నారు. ప్రజల ప్రేమాభిమానాలు, దేవుడి ఆశీస్సులతో చంద్రబాబు బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాజమహేంద్రవరంలోని విద్యానగర్ లో పెద్ద ఎత్తున మహిళలతో కలిసి టీడీపీ పిలుపునిచ్చిన మోత మోగిద్దాం కార్యక్రమంలో నారా బ్రాహ్మణి పాల్గొన్నారు. చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ ఢమరుకంతో శబ్ధం వినిపించిన అనంతరం విజిల్ ఊది, డప్పుకొట్టి బ్రాహ్మణి తన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బ్రాహ్మణి మాట్లాడుతూ.."మోతమోగిద్దాం" అనే పిలుపు కేవలం చంద్రబాబుకు మద్ధతు తెలపడం ఒక్కటే కాదని న్యాయం జరగాలని కోరుకునే కార్యక్రమం అని పేర్కొన్నారు. న్యాయం గెలవాలి..న్యాయమే తప్పకుండా గెలుస్తుం దన్నారు. టీడీపీ చేపట్టిన మోత మోగిద్దాం కార్యక్రమంలో పిలుపులో పాల్గొన్న రాష్ట్ర ప్రజలకు, మహిళలకు బ్రాహ్మణి ధన్యవాదాలు తెలిపారు. చంద్ర బాబు సతీమణి భువనేశ్వరి డప్పు మోగించారు.

పెద్దాపురం ఎమ్మెల్యే చిన్నరాజప్ప మాట్లాడుతూ.చంద్రబాబును ఎలాగైనా జైల్లో పెట్టాలన్న ఉద్దేశ్యంతోనే ఈ ప్రభుత్వం కేసులు పెట్టిందన్నారు. లోకేష్ పైనా అక్రమ కేసులు బనాయించారని దీన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు నిరసన తెలుపుతున్నారన్నారు. చంద్రబాబును జైల్లో పెట్టారన్న బాధ ప్రతి ఒక్కరిలో ఉందని, జగన్ ను ఓడించాలని ప్రజలు నిర్ణయించుకున్నారని తెలిపారు. ప్రపంచ, దేశ వ్యాప్తంగా ఉన్న తెలుగు రాష్ట్రాలకు చెందిన ఐటీ ఉద్యోగులు చంద్రబాబుకు మద్ధతుగా కదం తొక్కుతున్నారని అన్నారు. రాష్ట్రంలో 30 యాక్ట్ ద్వారా ప్రజలు రోడ్లపైకి రాకూడదని, వస్తే కేసులు పెడతామని ఈ ప్రభుత్వం బెదిరిస్తోందన్నారు. చంద్రబాబు కోసం అవసరమైతే త్వరలో జైల్ భరో కార్యక్రమం కూడా చేపడతామన్నారు. లోకేష్ పై పెట్టిన కేసులపైనా న్యాయపరంగా పోరాడతామన్నారు. జగన్ ను ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తామని, వచ్చే ఎన్నికల్లో ఓట్ల ద్వారా జగన్ కు మోతమోగిస్తామని చిన్నరాజప్ప అన్నారు.బ్రాహ్మణి మోతమోగిద్దాం పిలుపు జగన్ ప్రభుత్వం బద్దలుకు మలుపు అని టీడీపీ నేతలు పేర్కొన్నారు.తెలుగు రాష్ట్రాలతో





పాటు ఇతర దేశాలలోను ఉద్యోగాలు చేస్తున్న వారు మోతమోగిద్దాంలో పాల్గొన్నారంటే చంద్రబాబు కు ప్రపంచ వ్యాప్తంగా సంఘీభావం తెలుపుతున్న ప్రతీ ఒక్కరికీ భువనేశ్వరి, బ్రాహ్మణి ధన్యవాదములు తెలిపారు.

సత్యమేవ జయతే...చెడు నుంచి రాష్ట్రం బయట పడుతుంది:- నారా భువనేశ్వరి

నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ నిర్వహించిన మోత మోగిద్దాం! అనే కార్యక్రమంలో భాగంగా నారా భువనేశ్వరి తన నివాసం లో డ్రమ్స్ మోగించారు. అనంతరం మాట్లాడుతూ ఈ రోజు తాము చేస్తున్న ఈ శబ్దం ప్రజలు అందరికీ చేరుతుంది అన్నారు. చంద్రబాబు నాయుడు నీతి నిజాయితీ కలిగిన నేత అన్నారు. ఈ పోరాటంతో చేడు నుంచి రాష్ట్రం బయట పడుతుంది అని అన్నారు. సత్యమేవ జయతే అని నినదించారు.

# పండూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం

### : ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎంపీ గీత, ఎమ్మెల్యే కన్నబాబు

**కాకినాడ రూరల్,సెప్టెంబర్ 30(ప్రభాతవార్త):**

రూరల్ మండలం పి. వెంకటాపురం గ్రామపంచాయతీ పరిధిలోపండూరు-2 సచివాలయం వద్ద శనివారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా, ఎంపీ గీత, ఎమ్మెల్యే కన్నబాబు పాల్గొన్నారు. ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు కాకినాడ ఎంపీ వంగా గీత పేర్కొన్నారు. రూ. 40 లక్షలతో నిర్మించిన పండూరు-2 గ్రామ సచివాలయ భవనాన్ని ఎంపీ వంగా గీత, కలెక్టర్ డా. కృతికా శుక్లా, కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వైద్య శిబిరంలోని జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, గైనిక్, పీడియాట్రిక్ వైద్య సేవల విభాగాలతో పాటు రిజిస్ట్రేషన్, డేటా ఎంట్రీ, ఆరోగ్యశ్రీ రిఫరల్, బ్లడ్ టెస్ట్, బీపీ, షుగర్ పరీక్షలు, ఫార్మసీ, న్యూట్రిషన్ కౌన్సిలింగ్ తదితర కౌంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వంగా గీత మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోవడం ప్రభుత్వాల బాధ్యత అని.. అయితే అంతకుముందు ఎప్పుడూలేని విధంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ, 108 వంటివాటితో పేదలకు ఆరోగ్య భద్రత కల్పించారని.. ఇప్పుడు ఆయన తనయుడు, మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరో నాలుగడుగులు ముందుకేసి ప్రజల ఆరోగ్య సంరక్షణకు కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. విద్య, వైద్యం ఫీజుల కోసం పేదలు కుదేలయ్యే పరిస్థితి ఉంటుందని.. అలాంటి కష్టం పేదలకు రాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి పేదల ఆరోగ్య సంరక్షణకు జగనన్న ఆరోగ్య సురక్ష వంటి వివిధ కార్యక్రమాలు అమలుచేస్తున్నారని వివరించారు.

**ఆరోగ్య సంరక్షణకు విప్లవాత్మక కార్యక్రమం కలెక్టర్ కృతికా శుక్లా**

జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా గ్రామ సచివాలయాలు, అర్బన్ పీహెచ్‌సీల పరిధిలో నవంబర్ 20 వరకు దాదాపు 433 శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అయిదు దశల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుందని.. వాలంటీర్లు, ఏఎన్ఎం, ఆశాలు చేసిన ఇంటింటి సర్వే ఆధారంగా ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో వైద్య సేవలను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఏడు రకాల వైద్య పరీక్షలతో పాటు 105 రకాల మందులు అందించడం జరుగుతుందన్నారు. స్పెషలిస్టు వైద్యులు పెద్ద ఆసుపత్రుల్లో ఉంటారని.. అలాంటిది ఇప్పుడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం క్యాంప్‌ల ద్వారా జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, గైనిక్ తదితర స్పెషలిస్టు వైద్యుల సేవలు కూడా గ్రామస్థాయిలోనే అందుబాటులో ఉంటాయన్నారు. కంటి పరీక్షలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. వైద్య సేవలు అవసరమైన ప్రతి ఒక్కరినీ చేయిపట్టి నడిపించి అత్యంత సంతృప్తికర స్థాయిలో పైసా ఖర్చు లేకుండా వైద్య సేవలందించడం ఈ



విప్లవాత్మక కార్యక్రమం లక్ష్యమని వివరించారు. ఆరోగ్యశ్రీపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి.. అవసరమైన వారికి ఈ పథకం ద్వార సేవలందించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, ఏహెచ్ తదితర ఆసుపత్రుల్లో పూర్తిస్థాయిలో పోస్టులను భర్తీచేయడం జరిగిందని.. దీనివల్లే ఈస్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహించు కోగలుగు తున్నామని వివరించారు.

**దేశంలో ఎక్కడాలేని విధంగా కార్యక్రమాల అమలు: శాసనసభ్యులు కురసాల కన్నబాబు**

ప్రజల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న యజ్ఞంలో భాగంగా జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో మరో కార్యక్రమం అమలవుతోందని కాకినాడ గ్రామీణం శాసనసభ్యులు కురసాల కన్నబాబు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి జల్లెడ పట్టి అందరికీ ఉచిత ఆరోగ్య పరీక్షలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కన్నబాబు కోరారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ఎ.రమణారెడ్డి, జెడ్పీటీసీ నురుకుర్తి రామకృష్ణ, ఏఎంసీ ఛైర్మన్ గీసాల శ్రీనివాసు, రాష్ట్ర పౌరసరఫరాల డైరెక్టర్ జమ్మలమడక నాగమణి, డీఎంహెచ్‌వో డా. జె.నరసింహ నాయక్, ఆరోగ్యశ్రీ సమన్వయకర్త డాక్టర్ పి. రాధాకృష్ణ, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, డీఎల్‌డీవో పి.నారాయణమూర్తి, కాకినాడ రూరల్ ఎంపీడీవో కె.స్వప్న, స్థానిక ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపిలో ఉత్తమ మహిళా ఇంజనీరింగ్ కళాశాలగా "ఐఎస్.టిఎస్'

### -తెలుగు రాష్ట్రాల్లో మహిళా ఇంజనీరింగ్ విద్యలో అగ్రగామిగా ఐఎస్.టిఎస్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 30(ప్రభాతవార్త):**








ఆంధ్రప్రదేశ్ లో ఉత్తమ మహిళా ఇంజనీరింగ్ కళాశాలగా తూర్పు గోదావరి జిల్లా రాజానగరం లోని ఐఎస్.టిస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎంపికై ప్రతిష్టాత్మకమైన ఏసియా టుడే ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డు-2023 ను అందుకున్నట్లు కళాశాల ఛైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి తెలిపారు.శనివారం హైదరాబాద్ లో జరిగిన సథరన్ ఇండియా అవార్డ్స్ ప్రధానోత్సవంలో భాగంగా ఐఎస్.టిఎస్ ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజ్ కి "బెస్ట్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్" అనే బిరుదుతో తెలంగాణ గవర్నర్,పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ తమిళ సై సౌందరరాజన్ చేతుల మీదుగా ఛైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ వి.అనూష లకు అవార్డు అందించి ఘనంగా సత్కరించారు.ఈ అవార్డు మహిళా ఇంజనీరింగ్ విద్యా రంగంలో అకడమిక్ ఎక్సలెన్స్, ఇన్నోవేషన్ కు నిదర్శనమన్నారు.ఈ విజయం ఐఎస్.టిఎస్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు,సిబ్బంది విద్యార్థుల అంకితభావంతో కృషిని ప్రతిబింబిస్తుందని, తెలుగు రాష్ట్రాలలోని విద్యార్థినిల తల్లిదండ్రులు తమ కళాశాల పై నమ్మకం ఉంచి ప్రోత్సాహం ఇస్తున్నందుకు కళాశాల ఛైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ వి.అనూష లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇంజనీరింగ్ విద్యలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పి సాంకేతికత ఇంజనీరింగ్ రంగంలో మహిళలకు సాధికారత కల్పించడంలో ముఖ్యమైన పాత్ర పోషించడంలో యాజమాన్యం, అధ్యాపక బృందం చేస్తున్న కృషి కి ఈ అవార్డు నిదర్శనమని పలువురు విద్యార్థినిల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ గవర్నర్,పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ తమిళసై సౌందరరాజన్ కళాశాల విద్యకు విశిష్టమైన సహకారాన్ని అందించినందుకు మహిళలు ఇంజనీరింగ్ రంగంలో రాణించేలా వాతావరణాన్ని పెంపొందించడంలో నిబద్ధతతోఆంధ్రప్రదేశ్ లో మహిళా ఇంజనీర్ల భవిష్యత్తును రూపొందించడంలో సంస్థ పాత్రను ప్రశంసిస్తూ ఛైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ వి.అనూష లను అభినందించారు.ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ వి.అనూష లు మాట్లాడుతూ సదరన్ ఇండియా ఆధ్వర్యంలో ఏసియా టుడే ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డు వివిధ రంగాలలో నైపుణ్యం సాధించిన వారికి అందజేస్తారని తెలిపారు.ఐఎస్.టిఎస్ ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజ్ మహిళల విద్య ఇంజినీరింగ్ ఎక్సలెన్స్ పై అచంచలమైన నిబద్ధతతో ఈ విశిష్ట గుర్తింపు గ్రహీతగా ఎంపికైందని,కళాశాల తన లెర్నింగ్ నాలెడ్జ్ మేనేజ్మెంట్ ని ఉపయోగించుకోవడానికి ఫ్రెంచ్ భాషా శిక్షణను అందించడానికి బిటెక్ మొదటి సంవత్సరం నుండి విద్యార్థులకు శిక్షణనిచ్చేందుకు ప్రపంచ దిగ్గజం ఎమ్.ఎన్.సి ఎక్సెన్ ట్యూర్ కంపెనీ తో ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుందని తెలిపారు.బహుళ జాతి కంపెనీ లతో ఎంఓయు లను కాలేజీ కుదుర్చుకుందని కళాశాలలో అంకితభావంతో కూడిన ఫ్యాకల్టీ, బోధన-అభ్యాస ప్రక్రియ ఉత్తేజకరమైన ఆకర్షణీయంగా ఉండేలా చక్కటి సన్నద్ధమైన తరగతి గదులు, కంప్యూటర్ లేబొరేటరీలు, కాన్ఫరెన్స్ హాల్లతో మంచి మౌలిక సదుపాయాలు ఉన్నాయన్నారు. పరిశ్రమల యూనిట్లు ఇతర ఆసక్తికర ప్రదేశాలకు క్షేత్ర పర్యటనలు సందర్శనలు విభాగాలు నిర్వహించే సాధారణ కార్యకలాపాలలో భాగంగా ఉంటాయన్నారు.

## పలు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న చందన.

**కడియం, సెప్టెంబర్ 30 ( ప్రభాతవార్త):-**

కడియం మండలం, దామిరెడ్డిపల్లి గ్రామంలో పలు శంకుస్థాపన కార్యక్రమాల్లో రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చందన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పలు సమస్యలను గుర్తించడం జరిగిందని, సుమారు 15 లక్షలు రూపాయలతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చెయ్యడం చాలా ఆనందంగా వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి ముఖ్య నాయకులు గోపాల కృష్ణ, కన్వీనర్లు, గృహసారదులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జగనన్న ఆరోగ్య సురక్ష

**చాగల్లు,సెప్టెంబర్30,ప్రభాత వార్త**

తూర్పు గోదావరి జిల్లా, చాగల్లు మండలం చాగల్లు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సచివాలయం -2 లో శనివారం నాడు గ్రామ సర్పంచ్ మనశ్శాంతి చేతుల మీదుగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలందరికి అవసరమైనటువంటి వివిధ అనారోగ్యాలకు సంబంధించినటువంటి స్పెషలిస్ట్ డాక్టర్లు వచ్చి ప్రతి ఒక్కరికి అనారోగ్యానికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సర్పంచ్ మనశ్శాంతి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి అనారోగ్యంతో బాధపడుతున్నటువంటి ప్రజలందరూ వచ్చి మెడికల్ క్యాంపు ను ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ మెడికల్ క్యాంపులో ఆర్థోపెడిక్ ,, డెంటిస్ట్ జనరల్ అండ్ గైనిక్, ఆప్తమాలజిస్ట్, స్పెషలిస్ట్ వైద్యులు పాల్గొన్నారు.. ఈసీజీ సేవలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ ప్రియా ,తనుజ, నిషత, నికిత, శ్రీనివాసరావు, వైద్య ఆరోగ్య సిబ్బంది మండల అభివృద్ధి అధికారి రాంప్రసాద్, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వై యస్ ఆర్ క్రాంతి పదం సెర్ప్ కార్యక్రమాల పై అవగాహన సదస్సు

**కడియం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:-**

తూర్పుగోదావరి జిల్లా కడియం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో నాలుగు మండలాలు(కడియం,బిక్కవోలు, అనపర్తి,రాజమండ్రి రూరల్) వై యస్ ఆర్ క్రాంతి పదం సెర్ప్ కార్యక్రమాలపై రివ్యూ , అవగాహన కార్యక్రమము జరిగినది.ఈ కార్యక్రమములో డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుభాషిణి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సక్రమముగా అందజేయాలని అదే విధముగా అర్హులైన సభ్యులకు జీవనోపాధి కార్యక్రమాలు అందజేయాలని ప్రతీ గ్రూపు ఏ గ్రేడ్ లో ఉండాలి సభ్యుల సొంత నిధులు అంతర్గత అప్పులు ఇప్పించాలని చెప్పడం జరిగినది..అదే విధముగా జిల్లా కార్యాలయం నుండి డీపీఎం ఫైనాన్స్ ఎం. సంపత్ కుమార్,జనార్దన్, హేమంత్, రాజబాబు,గణేష్ స్త్రీనిది ఎజియం ధర్మేంద్ర,ఉన్నతి ఎపియం త్రిమూర్తులు , నాలుగు మండలాల సెర్ప్ సిబ్బంది వివోఎలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## వెంకన్న సన్నిధిలో తులాభారం..

**అమలాపురం రూరల్, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త):**



అమలాపురం రూరల్ మండలం పాత బండారులంక బిళ్ళ వారి వీధిలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ సన్నిధిలో శనివారం తులాభారంతో మొక్కు తీర్చుకున్నారు. బెంగళూరుకు చెందిన కొమ్మన మోహన సాయి గణేష్, భాగ్యశ్రీ దంపతుల కవలలు జెసిక ఆర్ణ రుద్ర, జై వాషిక్ రుద్ర లకు కలకండ ( పటిక బెల్లం) తో తులా భారం వేసి స్వామి, అమ్మ వార్లకు మొక్కులు తీర్చుకున్నారు. తొలుత స్వామి, అమ్మ వార్లకు విశేష అలంకారములు, అభిషేకములు, పూజలు నిర్వహించారు. అనంతరం 800 మందికి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమములలో ఎంపీటీసీ అంకం హిమ భారతి, శ్రీ శ్రీనివాస బాలమిత్ర సంఘం ప్రతినిధులు చింతపట్ల బాబు, బిళ్ళ విశ్వేశ్వర రావు, అంకం నాగ సత్యనారాయణ, నల్లా శేషయ్య, ఆలయ అర్చకులు బీరక భద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## నా మట్టి... నా దేశం..

**అంబాజీపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త..**

అజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా నా మట్టి... నా దేశంకార్యక్రమాన్ని అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో హెచ్ఎం కడలి సాయిరామ్ అధ్వర్యంలో శనివారం నిర్వహించారు. విద్యార్థులు తాము సేకరించిన మట్టినిచేతులతో పట్టుకుని 'మేరీ మిట్టి, మేరా దేశ్' అంటూ నినాదాలు చేస్తూ దేశ భక్తినిచాటారు. అనంతరం నా మట్టి..నా దేశం..అంటూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.వెకంటేశ్వరరావు, వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ర్యాగింగ్ కు పాల్పడితే భవిష్యత్ అంధకారం...

**అమలాపురం రూరల్, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త):**



తోటి విద్యార్థుల పట్ల స్నేహ పూర్వకంగా మెలగాలే తప్ప ఎటువంటి ర్యాగింగ్ కు పాల్పడిన భవిష్యత్ అంధకారంలోకి వెళ్ళిపోతుందని అడిషనల్ జిల్లా జడ్జి వి నరేష్ హెచ్చరించారు. అమలాపురం కిమ్స్ మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ పై శనివారం జరిగిన అవగాహన సదస్సుకు మెడికల్ కళాశాల డీన్ డాక్టర్ ఆనందాచార్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అడిషనల్ జడ్జి నరేష్ మాట్లాడుతూ తోటి విద్యార్థులను గౌరవిస్తూ చదువులో భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. అలా కాకుండా తోటి విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ర్యాగింగ్ కు పాల్పడితే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవడమే కాకుండా జైలు పాలవుతారన్నారు. అదేవిధంగా విద్యార్థులంతా చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాలు వినియోగించడం వల్ల భవిష్యత్ నాశనం అవుతుందని వివరించారు. అందువల్ల విద్యార్థులంతా క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉద్బోధించారు. అనంతరం జడ్జి నరేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ అధినేత చైతన్యరాజు, ఎండి రవికిరణ్ వర్మ, డిఎస్పి అంబికా ప్రసాద్, రూరల్ సీఐ వీరబాబు, డాక్టర్లు గొలకోటి రంగారావు, కటారి శివప్రసాద్, రేఖ కుమారి, మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ అందించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష.

**ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి ఆత్రేయపురం, సెప్టెంబర్ 30( ప్రభాత వార్త )**



ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ అందించేందుకే సీఎం జగన్మోహన్ రెడ్డి వినూత్న తరహాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, పియుసి చైర్మన్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి తెలిపారు. ఆయన శనివారం మండల కేంద్రమైన ఆత్రేయపురం ప్రధాన పాఠశాలలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ ఆత్రేయపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో సుమారు 50 లక్షలు రూపాయలకు పైగా నిధులతో ఆధునిక సాంకేతికతతో కూడిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన ఆత్రేయపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో హెల్త్ యూనిట్ కు, రూ.25 లక్షలు నిధులతో నేర్పించే ఆయుష్ భవనానికి శంకుస్థాపనలు చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ప్రజలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమాలలో కొత్తపేట ఆర్డిఓ ఎం ముక్కంటి, తాసిల్దార్ డివిఎన్ అనిల్ కుమార్, ఆత్రేయపురం మండల పరిషత్ అధ్యక్షు రాలు కుండ అన్నపూర్ణ, జడ్పిటిసి సభ్యులు బోనం సాయిబాబు, వైఎస్ఆర్సిపి నాయకులు కే నాగిరెడ్డి, కనుమూరి శ్రీను రాజు, చిలువూ రి రామకృష్ణంరాజు, కప్పల శ్రీధర్, పి బంగార్రాజు, గాదిరాజు రామకృష్ణ రాజు, ఎం. బండ కృష్ణంరాజు, వైద్యాధికారులు డాక్టర్ వై సుస్మిత, డాక్టర్ పి సౌమ్య, డాక్టర్ డి చైతన్య, డాక్టర్ స్వప్న, ఏఈలు శ్రీనివాస్, ఆదినారాయణ, ఈవో ఆర్డి శ్రీనివాస్, ఏవో సురేందర్ రెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## నూతన తపాలా కార్యాలయానికి శంకుస్థాపన.

**రాజోలు/మామిడికుదురు. సెప్టెంబర్30 ప్రభాతవార్త.**

మండల కేంద్రమైన రాజోలులో స్థానిక ఎం.డి.ఆసుపత్రి ఎదురుగా నూతన తపాలా కార్యాలయ భవన నిర్మాణానికి అమలాపురం పార్లమెంట్ సభ్యురాలు చింతా అనూరాధ, రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు లు శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికులు ఎం.పి,ఎమ్మెల్యే లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ మట్టా శైలజ, కూనపరెడ్డి రాంబాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ వైసీపీ ముఖ్య నాయకులు,తపాలా కార్యాలయ సిబ్బంది,అధికారులు పాల్గొన్నారు.



## జగనన్న ఆరోగ్య సురక్ష పధకాన్ని సద్వినియోగం చేసుకోండి.

**మామిడికుదురు. సెప్టెంబర్30 ప్రభాతవార్త.**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటీసీ కశిరెడ్డి అంజిబాబు, ఎంపీపీ కుసుమ వనజకుమారి పేర్కొన్నారు.మామిడికుదురు మండలం లోని కొమరాడలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని జడ్పిటీసీ,ఎంపీపీ శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ వలవల సత్యవేణి అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈసమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు.డాక్టర్ కె.జె.ప్రశాంత్ ఆధ్వర్యంలో వివిధ విభాగాలకు చెందిన వైద్యులు సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వలవల పెదబాబు, ఎంపిడిఓ కె.వెంకటేశ్వరరావు, డిఎం అండ్ హెచ్.ఓ.దుర్గారావు దొర,మండల శాఖ అధ్యక్షుడు బొలిశెట్టి భగవాన్,జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యుడు ఎండివై షరీఫ్,కుసుమ శ్రీధర్,యాంద్ర వీరబాబు,మద్దాల ప్రభాకర్,గుబ్బల బాల నాగరాజు,నేల కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం..

**అంబాజీపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త..**


జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచివాసంశెట్టి రేవతి సూచించారు. మండలంలోని వక్కలంక గ్రామంలో ఇంటికి వెళ్ళి ప్రజలఆరోగ్య స్థితిగతులను తెలుసుకునేకార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి రేవతి మాట్లాడుతూఈనెల 18న నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్షవైద్య శిబిరంలో దీర్ఘకాలిక రోగులకుమెరుగైన వైద్యం నిమిత్తం ఆరోగ్యశ్రీనెట్వర్క్ ఆసుపత్రి ద్వారా ఉచితవైద్యసేవలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలుపిల్లి సత్యవేణి,పంచాయతీకార్యదర్శి తాతాజీ,వైద్య ఆరోగ్యసిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు,సచివాలయం కన్వీనర్లు వాసంశెట్టివెంకటశెట్టి, జనుపల్లి ఏడుకొండలు, వైసిపి గ్రామ శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి పెదబాబు, నాయకుడు పిల్లి రమేష్, మట్టపర్తివెంకటేశ్వరరావు, వాసంశెట్టి భాస్కరరావు,వాసంశెట్టి చంటి, పప్పు గౌరీశంకర్ శర్మ,శ్రీకాకుళపు సత్తిబాబు, అయ్యగారిసాయిరాం, కొప్పిశెట్టి సుబ్రహ్మణ్యం,వాసంశెట్టి రమణ, కొప్పిశెట్టి చిన్నయ్య,మటపర్తి బుజ్జి,బొంతు శీను,కొప్పిశెట్టి భైరవస్వామి, కొప్పిశెట్టి శ్రీను, వాసంశెట్టి వెంకటరమణ, బొక్కా సత్తియ్య, వాసంశెట్టి వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు. అలాగే తొండవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇంటింటా తిరిగి ప్రజల ఆరోగ్య స్థితిగతులను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో వెన్నపు రాంబాబు, మద్దింశెట్టి మల్లి బాబు తదితరులు ఉన్నారు.



## జగనన్న సురక్ష సేవలు ప్రారంభం.

**సీతానగరం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త.**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజా ఆరోగ్య పరిరక్షణలో భాగంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం చినకొండేపూడి పంచాయతీ వద్ద ప్రారంభించారు. పంచాయతీ ఆవరణలో ఎంపీపీ గుర్రాల జ్యోస్న, సర్పంచ్ పాల్ శ్రీనివాస్, ఎంపిడిఓ రమేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు చైతన్య, ఉపసర్పంచ్ సత్తిపండు రాజు లు వైద్య సేవలు ప్రారంభించారు. పంచాయతీ పరిధిలో మొత్తం 560మంది వివిధ వైద్య సేవలు అందుకోగా కంటివెలుగు పడక ద్వారా 113మందికి కళ్ళజోళ్ళు అందించగా, 31 మందికి ఈసీజీ పరీక్షలు, 100మందికి రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించామని ఈ కార్యక్రమంలో 30మంది వైద్య సిబ్బంది, 20మంది సచివాలయ సిబ్బంది, 12మంది అంగన్వాడీ సిబ్బంది పాల్గొనగా మంగ ఆసుపత్రి నుంచీ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ వినయ్, కిమ్స్ నుంచీ గుండె వైద్యనిపుణులు డాక్టర్ నరేష్, దంతవైద్య నిపుణులు జిఎస్ఎల్ నుంచీ డాక్టర్ అశోక్ లు జగనన్న సురక్ష ఆరోగ్య పథకంలో పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రాలు సంపూర్ణ పోషకాహారం గురించిన వివరాలు ఆహార నియమాలు ప్రదర్శన అవగాహన కల్పించారు.



## సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది

## - ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి

## - రావులపాలెంలో ఘనంగా గురుపూజోత్సవం.

**రావులపాలెం, సెప్టెంబరు 30 (ప్రభాతవార్త) :**

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రావులపాలెంలోని మల్లిడి వెంకటరెడ్డి కన్వెన్షన్ హాలులో శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 51 మంది ఉత్తమ ఉపాధ్యాయులను దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేసారు. ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం ఉండడం వల్ల ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం నిర్వహించడానికి వీలు కాలేదని, దీంతో ఈరోజు కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. ప్రపంచ మేధావులను, దేశ నాయకులను, దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తలను, క్రీడాకారులను, డాక్టర్లను, ఇంజినీర్లను, లాయర్లను ఇలా సమాజానికి విలువైన సేవలు అందించే ప్రతి ఒక్కరినీ తయారుచేసే సత్తా ఉపాధ్యాయులకు మాత్రమే ఉందన్నారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి మొదలై ఉప రాష్ట్రపతి స్థాయి వరకు చేరిన సర్వేపల్లి రాధాకృష్ణ గారిలాంటి మేధావులు మన దేశ గర్వకారణం అని అన్నారు. ఉపాధ్యాయులు ఎవరికి ఎప్పుడు ఏ సమస్య ఎదురైనా అండగా ఉంటామని, ఉపాధ్యాయులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చేసుకుంటామని భరోసా ఇచ్చారు. జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలోని వైసీపీ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ సాకా మణికుమారి, ఎంపీపీలు కర్రి లక్ష్మీ వెంకట నాగదేవి, మార్గన గంగాధరరావు, కుండా అన్నపూర్ణ, తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీలు కుడుపూడి శ్రీనివాసరావు, గూడపాటి రమాదేవి, బోనం సాయిబాబు, అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు, ఆలమూరు ఏఎంసీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, ఆప్కాస్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, మాజీ జెడ్పీటీసీలు సాకా ప్రసన్న కుమార్, బొక్కా వెంకటలక్ష్మి, వైసీపీ నాయకులు కర్రి వీర్రెడ్డి, తమ్మన శ్రీనివాస్, ముత్యాల వీరభద్రరావు, రెడ్డి చంటి, చల్లా ప్రభాకరరావు, నియోజకవర్గంలోని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## స్వచ్ఛ భారత్ నవ వసంతాల వేడుకలు

**అమలాపురం టౌన్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త.**



స్వచ్ఛ భారత్ కార్యక్రమం ప్రారంభించి తొమ్మిది వసంతాలు పూర్తి అయిన సందర్భంగా స్వచ్ఛత హి సేవా కార్యక్రమం రావ్ బహుదూరు రఘు పతి వెంకటరత్నం నాయుడు మహిళా డిగ్రీ కళాశాల, శ్రీ కృష్ణ దేవరాయ మహిళా జూనియర్ కళాశాల ముమ్మిడివరం, ముమ్మిడివరం నగర పంచాయతీ శానిటేషన్ విభాగం సంయుక్తంగా స్వచ్ఛభారత పై అవగాహనా ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించి పరిసరాలను శుభ్రపరిచే పనులు చేపట్టారు.ఈ కార్యక్రమం కు శానిటరీ సెక్రటరీ సి. హెచ్. ప్రదీప్ అధ్యక్షత వహించగా. కళాశాల సెక్రటరీ గణేశుల బ్రహ్మానందం, ప్రిన్సిపాల్ గంధం శ్రీ రామమూర్తి, ఎ. ఈ, కె. సత్యనారాయణ, సెనటరీ ఇన్స్పెక్టర్ జె. సత్యనారాయణ, ఎ. ధనుమజయ, జి. రాజీవ్ గాంధీ, ఎం. భార్గవనసీన్, ఎం. విజయ్ భాస్కర్, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా

**గండేపల్లి సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో తమ దత్తత గ్రామం కాట్రావుల పల్లి గ్రామంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆదిరెడ్డి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అందరూ పచ్చదనం - పరిశుభ్రత ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మొక్కలు పెంచి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం పట్ల ప్రజలకు అవగాహన కలిగించారు. విద్యార్థులు పాఠశాల,మరియు ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో గల పిచ్చి మొక్కలు చెత్తను తొలగించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ సిబ్బంది ఎన్.ఎస్.ఎస్. ఆఫీసర్ రఘునందన్ విద్యార్థులు పాల్గొన్నారు.




# వైసిపి ప్రభుత్వం చెవులు చిల్లులు పడేలా శబ్దాలు...

**అంబాజీపేట సెప్టెంబర్ 30, ప్రభాతవార్త..**

బ్రహ్మాచెముడు ఆవరించిన వైసిపి ప్రభుత్వం చెవులు చిల్లులు పడేలా శబ్దాలు మ్రోగించాలని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి దాసరి వీర వెంకట సత్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు గణపతి వీర రాఘవులు టిడిపి శ్రేణులకు సూచించారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, రిమాండ్ ను నిరసిస్తూ శనివారం రాత్రి మండల టిడిపి శ్రేణులు అంబాజీపేట, పుల్లేటికుర్రు, ఇరుసుమండ, ముక్కామల ముఖ్య కూడలిలలో వినూత్న నిరసన చేపట్టారు. బూరలు, ఈలలు, ద్విచక్ర వాహనాల హారన్ మోతలు, కంచాల శబ్దాలతో పరిసరాలు మార్మోగాయి. జనసేన పార్టీ నాయకులు మద్దతు తెలపడంతో ఇరు పార్టీల శ్రేణులతో పరిసరాల సందడిగా మారాయి.ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, నేరాలు చేసిన వారు నిర్భీతిగా బయట తిరుగుతుంటే, అభివృద్ధి చేసిన వారు జైల్లో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమాలలో టిడిపి మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు దంతులూరి శ్రీనురాజు, గూడాల ఫణి,సర్పంచిలు నాగాబత్తుల శాంతకుమారి, జల్లి బాలరాజు,ఎంపీటీసీ పబ్బినీడి రాంబాబు, నాయకులు రవణం రాము, దువ్వూరి సురేష్, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, మట్టపర్తి శ్రీనివాసరావు, అక్కడ సత్తిబాబు,కమిడి అబ్బులు, ఎర్రంశెట్టి వీరభద్రరావు, యనమదల రాజబాబు, వక్క లంక బుల్లియ్య, ఆకుల సూరిబాబు, సుంకర గణపతి రావు, మేడిది అయ్యవార్లు, అధికారపు బాబ్జి, కేతా అర్జునుడు, దొమ్మేటి సురేష్, నందయ్య తదితరులు పాల్గొన్నారు.



# తాండవపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష..

**అమలాపురం రూరల్, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు శనివారం అమలాపురం రూరల్ మండలం తాండవపల్లి ఎంపీయూపీ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గంగుమళ్ళ ఏసుబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరాన్ని తాండవపల్లి, ఇమ్మిడివరప్పాడు గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. పేరూరు, బండారులంక వైద్యలతో పాటు ప్రత్యేక వైద్య నిపుణుల పర్యవేక్షణలో వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు అందించారు. అంతేకాకుండా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి ఆయా ఆస్పత్రులకు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎఎస్ కె ఖాదర్, ఏఎంసీ ఛైర్మన్ దంగేటి డోలమణి రుద్ర, జడ్పీటీసీ పందిరి శ్రీహరి రామ్ గోపాల్, ఎంపీపీ కుడిపూడి భాగ్యలక్ష్మి, సర్పంచ్ రేలంగి దుర్గారావు, ఎంపీటీసీ రేవు శ్రీనుబాబు, ఎంపీడీవో జె వెంకటేశ్వరరావు, డాక్టర్ శాంతిలక్ష్మి, ఉప సర్పంచ్ గుత్తాల సత్యనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు పరమట శ్రీనివాసరావు, కన్వీనర్లు రేవు ప్రసాద్, పితాని చంద్రశేఖర్, సచివాలయ కార్యదర్శి ఆదిశంకరం, సిబ్బంది కె రాము,పి శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉంటే ఒకవైపు పాఠశాల జరుగుతుంటే మరోవైపు అదే పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. దాంతో విద్యనభ్యసించే విద్యార్థులు ఆ గందరగోళంతో ఇబ్బందులు పడ్డారు. ఒకవైపు పాఠశాల నడుస్తుంటే మరోవైపున అక్కడే వైద్య శిబిరం నిర్వహించడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఉపాధ్యాయులు మాత్రం తమకెందుకులే అన్నట్లుగా మిన్నకున్నారు. అంతేకాకుండా డాక్టర్ల వైద్య సేవలు ఎలా ఉన్నా ప్రజాప్రతినిధుల హడావుడి మాత్రం మరీ ఎక్కువగా కనిపించింది.



# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా బూరలు ఊదుతూ, కార్,బైక్ హార్న్ మ్రోగిస్తూ నిరసన

**కాకినాడ రూరల్,సెప్టెంబర్30(ప్రభాతవార్త):**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా వలసపాక సెంటర్లో రిలే నిరాహారదీక్ష శిబిరం వద్ద మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతుల ఆధ్వర్యంలో బూరలు, కార్ల హార్న్ ల తో శనివారం రాత్రి వినూత్న నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి మీడియాతో మాట్లాడుతూ ఆర్థిక నేరాలు చేసి సీఎం జగన్ మోహన్ రెడ్డి జైలుకి వెళ్తే ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించి ఓ వీరుడిలా చంద్రబాబు జైలుకు వెళ్లారని ,చంద్రబాబు వెళ్ళేటప్పుడు 175 నియోజక వర్గాల లోని ప్రజల కన్నీటి మధ్య, జేజే ల మధ్య వెళ్ళడం జరిగిందని అన్నారు. వలసపాకల సెంటర్ లో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మీ సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో టీడీపి పార్టీ శ్రేణులతో కలిసి "మోత మోగిద్దాం" కార్యక్రమం నిర్వహించారు. బైక్ హార్న్ లు కొడుతూ, బూరలు ఉదుతూ, కార్ హార్న్ మ్రోగిస్తూ ఐదు నిమిషాల పాటు కార్యక్రమం నిర్వహించగా రోడ్ మీదుగా వెళ్ళే వాహనదారులు సైతం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా "పిల్లి" దంపతులు మాట్లాడుతూ... తాడేపల్లి ప్యాలెస్ లో ఉండే జగన్ రెడ్డి చంద్రబాబు అరెస్ట్ తో ఎంతో కీర్తి సంపాదించారని,జగన్ రెడ్డి ఆంధ్ర ప్రజలకు మాత్రమే తెలుసునని దేశ విదేశాల్లో సైతం తన పాలనతో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న చంద్రబాబు అరెస్ట్ ద్వారా ఇతర రాష్ట్రాల దృష్టిలో పడ్డారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మోత మోగిద్దాం కార్యక్రమం ద్వారా ప్రజా శబ్దం జగన్ కి వినిపించేందుకు అలాగే చంద్రబాబు కు తెలుగు ప్రజల మద్దతు తెలిపేందుకు కార్యక్రమ చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# 22న పవర్ లిఫ్టింగ్ పోటీలు.

**అమలాపురం,సెప్టెంబరు30,ప్రభాతవార్త.**

అమలాపురంలో అక్టోబర్ 22 వ తేదీన దివంగత తోరం రమేష్ మెమోరియల్ యునైటెడ్ తూర్పుగోదావరి జిల్లా పవర్ లిఫ్టింగ్,బెంచ్ ప్రెస్ పోటీలను హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ అమలాపురం. ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎనుముల కృష్ణ పద్మరాజు,సెక్రెటరీ ఒంటెద్దు వెంకన్నాయుడు సంయుక్తంగా తెలిపారు.రమేష్ వద్ద వ్యాయామ శిక్షణ పొంది అత్యున్నత స్థానంలో ఉన్న శిష్యులకు సన్మానించి సత్కరించడం కూడా జరుగు తుందని తెలిపారు.దివంగత రమేష్ వ్యాయామ శిక్షణలో తనదైన ముద్రను వేసుకున్న చిరస్మర ణీయుడని అన్నారు. ఈపోటీల వివరాలను జిమ్ కోచ్ కంకిపాటి వెంకటేశ్వర రావు వివరిస్తూ 11క్యాటగిరీల్లో మహిళలు,మాస్టర్స్, మెన్ విభాగాల్లో పోటీలు నిర్వహించి ప్రధమ,ద్వితీయ తృతీయ స్థానాల్లో విజేతలను ఎంపిక చేస్తామన్నారు.గెలుపొందిన వారికి మెరిట్ సర్టిఫికెట్,ట్రోఫీ,మెడల్ నగదు పుష్కారములను అదేవిధంగా స్ట్రాంగ్ మెన్, స్ట్రాంగ్ ఉమెన్లో విన్నర్,రన్నర్ లకు ఛాంపియన్ ట్రోఫీ,నగదు పుష్కరాలను అందజేస్తా మన్నారు.అదేవిధంగా జిల్లా టీం ఛాంపియన్షిప్ విన్నర్, రన్నరప్పుకు ఛాంపియన్ ట్రోఫీలను అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశెట్టి ఆదిబాబు, నగబేరి కృష్ణమూర్తి,దొమ్మేటి వెంకట రమణ,గారపాటి చంద్ర శేఖర్,పప్పులు శ్రీరామ చంద్ర మూర్తి, మలిశెట్టి మూర్తి,నార్ని శీను,చిక్కం రాజబాబు పాల్గొన్నారు.

# గున్నేపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం..

**అమలాపురం రూరల్, సెప్టెంబర్ 30, (ప్రభాతవాం**



అమలాపురం రూరల్ మండలం గున్నేపల్లి అగ్రహారంలో శనివారం కిమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆ గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి రామచంద్రరావు ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు వందమందికి కంటి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి ఆపరేషన్ కు 35 మందిని రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కావ్యలహరి, కుడిపూడి నాగరాజు, ఆకుల సత్తిబాబు, పెద్దిరెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రో క్విజ్ మండల విజేతలు వీరే.

**కడియం, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త)**

ప్రపంచ అంతరిక్ష వారం -2023, కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల నుండి 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఒక్కొక్కరు చొప్పున 27 మంది విద్యార్థులు మండల స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలకు కడియం ప్రధానోపాధ్యాయులు టి సత్యనారాయణ ప్రశ్నాపత్రాలు అందజేసి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మండల విద్యాధికారి వి లజపతిరాయ్ ఒక్కొక్క తరగతి నుండి ముగ్గురు చొప్పున 9 మంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని, పదవ తరగతి నుండి కడియం, దుళ్ళ, మురమండ పాఠశాలలు, తొమ్మిదవ తరగతి నుండి కడియం, వీరవరం, వేమగిరితోట విద్యార్థులు, ఎనిమిదో తరగతి నుండి వీరవరం, వేమగిరితోట, కడియం విద్యార్థులు ఎంపికయ్యారని 8 వ తేదీన రాజమండ్రి ఆనం కళా కేంద్రంలో జరిగే ముగింపు కార్యక్రమంలో వీరికి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేయబడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సంధాన కర్తలుగా జి సత్యనారాయణ, జి సతీష్, భరద్వాజ వ్యవహరించగా అన్ని పాఠశాలల సైన్సు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రతీకారం తీర్చుకుంటాం -మద్దిపాటి

**గోపాలపురం సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త):**

రాష్ట్రంలో అరాచక పాలన అంతమొందించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని, వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని అప్పుడు అంతకంతకు ప్రతీకారం తీర్చుకుంటామని గోపాలపురం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మద్దిపాటి వెంకటరాజు అన్నారు. చంద్రబాబు అరెస్ట్ ను నిరసిస్తూ దొండపూడి గ్రామంలో చెస్తున్న రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని వెంకటరాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉద్వేగబరితంగా మాట్లాడుతూ.. చంద్రబాబు హయంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకోచ్చి అనేలమంది యువతకు ఉపాధి కల్పించారన్నారు. జగన్ ప్రభుత్వంలో జరుగుతున్న అరాచకాలను, తప్పులను చిట్టా రాసుకుంటున్నామని ప్రతికారం తప్పక తీర్చుకుంటామని హెచ్చరించారు. మోత మొగిద్దాం అనే పేరుతో ర్యాలీ నిర్వహించడానికి సిదవుతున్న నేపథ్యంలో వారిని పోలీసులు అడ్డుకున్నారు. దింతో వారి మధ్య వాగ్వాధం చెలరేగింది. అయినప్పటికీ పోలీసులను లెక్కచేయకుండా పోలీసులను గెంటుకుంటూ ర్యాలీగా ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముత్యాల రాయుడు, నందమూరి సత్యనారాయణ, గెడా భాస్కరరావు, మాజీ జడ్పీటీసీ ఈలి పద్మజారాణి, పంది సోమరాజు, కాకర్ల జగదీస్, వెల్లంకి శివ, జనసేన నాయకులు పోల్నాటి రాజేంద్ర, వీరాస్వామీ, బద్రి తదితరులు పాల్గొన్నారు.



# డిఎస్పి టిఎస్ఆర్కె ప్రసాద్ కి మోడరన్ ఫౌండేషన్ ప్రజా రక్షక పురస్కారం..

**రామచంద్రపురం సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త )**

లయన్ జి.వి.రావు మోడరన్ డిగ్రీ కాలేజీ ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం పసలపూడి జిబిఎమ్ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి రామచంద్రపురం డిఎస్పి టిఎస్ఆర్ కె ప్రసాద్ ముఖ్య అతిధిగా విచ్చేసారు.ఈ సందర్బంగా డిఎస్పి మాట్లాడుతూ యువత స్పష్టమైన లక్ష్యంతో చదువుతూ భవిష్యత్ లో గొప్ప విజయాలు సాధించి తల్లిదండ్రులకు, విద్యాసంస్థకు మంచి పేరు తీసుకుని రావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం డిఎస్పిని మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ జి.వి. రావు ఆధ్వర్యంలో మోడరన్ ఫౌండేషన్ తరపున ప్రజా రక్షక..ది ప్రొటెక్టర్ పురస్కారంతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్బంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు,డిగ్రీ అకడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి,డిగ్రీ స్టాప్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# వాడ వాడలా మోత మోగిద్దాం

**రౌతులపూడి, సెప్టెంబర్ 30( ప్రభాతవార్త ):**



తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు మండలంలో వాడవాడలా మోత మోగిద్దాం కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు, యువకులు భారీ స్థాయిలో చేరుకొని కంచాలు వాయిస్తూ, విజిల్స్ వేస్తూ నిరసన తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం చేపట్టాలని నారా బ్రాహ్మణి పిలుపునిచ్చారు. ఈ మేరకు గ్రామ గ్రామాన మోత మోగిద్దాం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు తమరాల సత్యనారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పైల సాంబశివరావు, పసగడుగుల వెంకటరమణ, తంటపు రెడ్డి అప్పారావు, సూరిబాబు, తిరుమల దొర, రాము, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఆంధ్రానే సీఎం జగన్ లక్ష్యం

**గోపాలపురం సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త):**



సస్యశామలమైన ఈ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రాగా తీర్చిదిద్దేడమే సీఎం జగన్ లక్ష్యమని ఎమ్మెల్యే తలారి వెంకటరావు అన్నారు. శనివారం మండలంలోని చిట్యాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జడ్పీ స్కూల్ నందు ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే తలారి వెంకటరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కోట్ల రూపాయలు వెచ్చించి ఏ ఒక్కరు కూడా అనారోగ్యవంతులుగా ఉండకూడదనే ఆలోచనతో గ్రామీణ వైద్య కేంద్రాలు నెలకొల్పి జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ ఫిజిషయన్ వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నారన్నారు. సెప్టెంబర్ 15వ తేదీ నుండి అక్టోబర్ నెలవరకు ఇంటింటికి తిరిగి వైద్యం అందిస్తున్నారని, అన్ని రకాల పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించడం జరుగుతుందని అన్నారు. కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు అందించినట్లు తెలిపారు. రూ.2 కోట్ల 28 లక్షల మందికి రక్త పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. 55 లక్షల 66 వేల కుటుంబాలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. 45 రోజులు పాటు ఉచితంగా పరీక్షలు ఉచిత మందులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులను ఎమ్మెల్యే సందర్శించారు. అంతకుముందు ఐసిడిఎస్ సిబ్బంది ఏర్పాటు చేసిన పోష్టికాహార స్టాల్సును కూడా తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జడ్పిటిసి లలిత, సర్పంచ్ నూతంగి సరోజినీ, ఎంపీటీసీ బేబీశ్వరి, ఎంపీడీవో ఆర్.శ్రీదేవి, తహసిల్దార్ రవీంద్రనాథ్, సిడిపిఓ వైబిటి సుందరి, వైకాపా నాయకులు ఎస్కే ఖాదర్ వల్లి, పోతిరెడ్డి నాగరాజు, ముచకర్ల రవి, పెనుగొండ బాలాజీ, కొత్త సత్యనారాయణ, డాక్టర్లు వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ కమిటీ సమావేశం

**కడియం సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):-**

కడియంలోని తహసిల్దార్ కార్యాలయంలో శనివారం సాయంత్రం మండల స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం తహసిల్దార్ ఎం సుజాత అధ్యక్షతన మండల్ లెవెల్ విజిలన్స్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. సదరు సమావేశానికి జీవో ఎంఎస్ నెంబర్ 16 వినియోగదారుల వ్యవహారములు , ఆహార %ఆ% పౌర సరఫరాల శాఖ ఉత్తర్వులు ప్రకారం సంబంధిత శాఖ అధికారులు, నాన్ -ఆఫీసియల్స్, కమిటీ మెంబర్లు పాల్గొనటం జరిగింది. సదరు సమావేశంలో వినియోగదారులకు అందించవల్సిన సేవలు వినియోగదారులకు ఏవిధంగా అందజేస్తున్నాము. అందలి ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే అంశాలుపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, ఎంఈఓ వి లజపతిరాయ్, ఎమ్మెస్ ఓ రాజేందర్ సభ్యులు దుర్గా ప్రకాష్ సూరి చందర్రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష

**రావులపాలెం, సెప్టెంబరు 30 (ప్రభాతవార్త) :**

పేద, మధ్య తరగతి ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి వారికి ఆర్థిక లబ్ది అందించడంతో పాటు అందరు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో జగనన్నఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జగన్ ప్రభుత్వం ప్రారంభించిందని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రావులపాలెంలోని వేమన రెడ్డి సంక్షేమ సంఘం కళ్యాణ మండపంలో శనివారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జగ్గిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని వారికి కావలసిన వైద్య సహాయం, ఉన్నత వైద్యం అవసరం అయిన వారికి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం ప్రారంభించిందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ప్రజలకు వివిధ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్రి లక్ష్మి వెంకట నాగదేవి, జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ బొక్కా ప్రసాద్. రావులపాలెం గ్రామ సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, కొత్తపేట ఆర్డీవో ఎం.ముక్కంటి, ఎంపీడీఓ జి.రాజేంద్రప్రసాద్, తహశీల్దార్ బి.మృత్యుంజయరావు, వైద్యాధికారులు షేక్ హసీనా, కె.శ్రీకాంత్, బి.స్వాతి. ప్రత్యేక వైద్యులు అన్నపూర్ణ, దుర్గా ప్రసాద్, అజీమ, పంచాయతీ కార్యదర్శి ఎల్.దుర్గాప్రసాద్, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం వైఎస్సార్ ఆసరా పథకం క్రింద గతంలో 3 సంవత్సరాలు రుణాలు మంజూరు కాని 15 డ్వాక్రా గ్రూపుల్లోని 153 మంది సభ్యులకు రూ.24,29,000 మేర రుణ మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందజేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ క్రాంతి పథం ఎ.పి.ఎం .పి.సువార్త, సి.సి.రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



# గోకవరం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "మోత మోగిద్దాం కార్యక్రమం"

**గోకవరం సెప్టెంబర్ 30 ప్రభాత వార్త**



గోకవరం జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నారా బ్రాహ్మణి పిలుపుమేరకు జ్యోతుల నెహ్రూ ఆదేశాలు మేరకు ఈరోజు రాత్రి 7గంటలకు గోకవరం దేవి చౌక్ వద్దగల నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మోత మోగిద్దం కార్యక్రమం జరిగింద. ఈ కార్యక్రమంలో గోకవరం మాజీ జెడ్పిటిసి పాలూరి బోసు బాబు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భరత్ ఆధ్వర్యంలో వినూత్నమైన రీతిలో గంటల తోనూ, బూరలతోను ,విజిల్స్ తోను రకరకాల వాయిద్యాలతోవినూత్నమైన పద్ధతిలో పెద్ద పెద్ద శబ్దాలతో ఈ కార్యక్రమం జరిపించడం జరిగినది. ఈ వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నాయకులు కార్యకర్తలు నినాదాలు చేశారు. చంద్రబాబు ఎప్పటికైనా బయటికి వస్తాడు అని . తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రగాఢ విశ్వాసంతో కార్యకర్తలు ఉన్నారని భవిష్యత్తులో ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని నాయకులు మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాలాటి శ్రీనివాసరావు . గుని పే.భీమరాజు. జెక్కల చిన్ని. నోక్కు పవన్ .కొల్లపు చంటి. ఆచంట రాజు. గన్ రెడ్డి సన్యాసిరావు. చోడిశెట్టి గోపీనాథ్ గుప్తా .పినిపే అభి. వడ్లపాటి పవన్. గునుపే బాల. గునుపే మధు. గునిపె కిరణ్. పోస్ట్మాన్ బుజ్జి .గాతాడ రాజు. చిక్కాల సురేష్. మొదలగు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps




## శంకుస్థాపన

### NH-163G, నాగ్‌పూర్-విజయవాడలో భాగంగా వరంగల్ నుండి ఖమ్మం వరకు నాలుగు వరుసల యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణం

(పొడవు : 108 కి.మీ. I అంచనా వ్యయం : ₹3397 కోట్లు)

- గిరిజన, ఆకాంక్షాత్మక మరియు ఎల్ డబ్ల్యుఇ ప్రభావిత జిల్లాల సామాజిక ఆర్థిక అభివృద్ధిని మెరుగుపరుస్తుంది.
- పుణ్యక్షేత్రాలకు మెరుగయిన కనెక్టివిటీన ద్వారా పర్యాటక మరియు ఉపాధి అవకాశాలు పెరుగుతాయా

### NH-163G, నాగ్‌పూర్-విజయవాడలో భాగంగా ఖమ్మం నుండి విజయవాడ వరకు నాలుగు వరుసల యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణం

(పొడవు : 90 కి.మీ. I అంచనా వ్యయం : ₹3007 కోట్లు)

- ప్రధాన రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు మరియు ఓడరేవులతో అంతర్రాష్ట్ర మరియు బహుళ-నమూనా కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది.
- నాగ్‌పూర్ – విజయవాడ మధ్య ప్రయాణ సమయం, ఖర్చు మరియు దూరం 178 కి.మీ తగ్గుతుంది

### కృష్ణపట్నం నుండి హైదరాబాద్ వరకు బహుళ ఉత్పత్తుల పైప్‌లైన్

(పొడవు : 425 కి.మీ. I అంచనా వ్యయం : ₹1932 కోట్లు)

- నిర్మాణం మరియు O&M సమయంలో 13 లక్షల పనిదినాల ఉపాధి అవకాశాలు కలుగుతాయి
- తెలంగాణలో విశ్వసనీయమైన మరియు అంతరాయం లేని పెట్రోలియం ఉత్పత్తుల సరఫరా

## ప్రారంభోత్సవం & జాతికి అంకితం

### NH-365BB, సూర్యాపేట - ఖమ్మం సెక్షన్ నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణం

(పొడవు : 59 కి.మీ. I అంచనా వ్యయం : ₹2457 కోట్లు)

- తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య వేగవంతమైన, ఇబ్బంది లేని ప్రయాణం మరియు సరుకు రవాణా సదుపాయం
- ఈ ప్రాంతంలో బొగ్గు మరియు గ్రానైట్ పరిశ్రమల అభివృద్ధి

### జక్లైర్ నుండి కృష్ణా కొత్త రైల్వే లైన్ ప్రాజెక్ట్ నిర్మాణం

(పొడవు : 37 కి.మీ. I అంచనా వ్యయం : ₹505 కోట్లు)

- నారాయణపేట జిల్లాలో కొత్త ప్రాంతాలకు మొదటి సారి రైలు మార్గం
- కొత్త రైలు వలన ఈ ప్రాంత ప్రజలకు సామాజిక-ఆర్థిక అభివృద్ధిని పెంపొందిస్తుంది.

### యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో కొత్త భవనాలు

(స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, మేనేజ్మెంట్ స్టడీస్, లెక్చర్ హాల్ కాంప్లెక్స్-3, ఎస్.ఎన్.స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కమ్యూనికేషన్, అనుబంధం)

(అంచనా వ్యయం : ₹81 కోట్లు)

- విద్యార్థులకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పన

### HPCL - హసన్ - చెర్లపల్లి LPG పైప్‌లైన్

(పొడవు : 650 కి.మీ. I అంచనా వ్యయం : ₹2166 కోట్లు)

- వినియోగదారుడికి అదే రోజు ఎల్ పిజి సిలిండర్ డెలివరీని అందించడం
- కార్బన్ పాదముద్రను సంవత్సరానికి 12,600 మెట్రిక్ టన్నుల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను తగ్గిస్తుంది.

### హైదరాబాద్ (కాచిగూడ) - రాయచూర్-హైదరాబాద్ (కాచిగూడ) రైలు సర్వీస్ ఫ్లాగ్-ఆఫ్

- ప్రయాణీకుల కొరకు వేగవంతమైన, సురక్షితమైన మరియు ఆర్థిక రవాణా సదుపాయం
- నారాయణపేట జిల్లాలో చేనేత పరిశ్రమకు ప్రోత్సాహం

## నరేంద్ర మోదీ

**భారత ప్రధాన మంత్రి**

వారి అమృత హస్తాల మీదుగా

**ఆదివారం, 01 అక్టోబర్, 2023 | మ. గం॥ 02:00 | మహబూబ్‌నగర్**

వీరి ఘనమైన సమక్షంలో

**కె.చంద్రశేఖర్ రావు**
ముఖ్యమంత్రి, తెలంగాణ

**జి. కిషన్ రెడ్డి**
కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంతం అభివృద్ధి శాఖ మంత్రివర్యులు

**వేముల ప్రశాంత్ రెడ్డి**
రోడ్లు & భవనాల, శాసన వ్యవహారాలు & గృహ శాఖ మంత్రి వర్యులు,తెలంగాణ ప్రభుత్వం

**మన్నె శ్రీనివాస్ రెడ్డి**
పార్లమెంట్ సభ్యులు (లోక్‌సభ)

**శ్రీ సంజయ్ కుమార్ బండి**
పార్లమెంట్ సభ్యులు

((•)) DD న్యూస్ లో ప్రత్యక్ష ప్రసారం వీక్షించండి

CBC 37107/15/0031/2324

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 11-37, Morampudi Centre, Rajahmundry-533103. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. RNI No. 64863